శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919

గిరిజాకల్యాణ నాటకము

బళ్ళారి, 1924

Record no. 583

Śrīnivāsarāvu, Kōlācalaṃ, 1854-1919

Girijākalyāṇa nāṭakamu

Baḷḷāri, 1924

Record no. 583

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919.

గిరిజాకల్యాణ నాటకము : నాలుగఁకముల తెలుఁగు నాటకము / ఇది కోలాచలం శ్రీనివాసరావుచే రచియింపఁబడినది.- 1. కూర్పు.- బళ్ళారి : కె. శత్రుఘ్నరావు, 1924.

8, 88 p. ;21 cm.

Record no. 583

Śrīnivāsarāvu, Kōlācalaṃ, 1854-1919.

Girijākalyāṇa nāṭakamu : nālugaṁkamula teluṁgu nāṭakamu / idi Kōlācalaṃ Śrīnivāsarāvucē raciyimpaṁbaḍinadi.- 1. kūrpu.- Baḷḷāri : Ke. Śatrughnarāvu, 1924.

8, 88 p. ;21 cm.

Record no. 583

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

1591

సారస్వత నికేతనము, వేటపాలెం.

గ్రంథసంఖ్య. 1541

ఈ గ్రంథమును యిందు క్రింద కడపటిదిగా యుండు తేదీలోపల వాపసు యివ్వవలెను.

21 1939	24.4.61	
30 1940	9.6.65	
29 1940		
15 1941		
10 1941		
1941		
1941		
2.42		
3.42		
6.42		
9.42		
[illegible]		
4.44		
7.45		
3.46		
0.7.47		
2.47		
31-3-49		

వెల రు. 1—0—0

రహస్యార్థము. (*Secret meaning.*)

1. YEESWARA:—Personification of all knowledge, Bliss anb Love i. e., Universal Soul pervading the universe and knowing itself.

1. ఈశ్వర:—విజ్ఞానానందమయామూర్తి మూడులోకములు వ్యాపించి సకలమును తా నని గ్రహించుచు సంతసించుచున్నాడు.

2. NANDI:—Symbal of greatness or mahima of Siva as personification of Bliss.

2. నంది:— ఆనందమూర్తి. ఈశ్వరమహిమ.

3. YEESWARA NANDI. } Known as Purushottama.

3. ఈశ్వర - నంది:—పురుషోత్తమరూపము. దైవము - దైవమహిమ.

4. YEESWARA AS BHUTAPPATI:-- } Ruler of disembodied spirits.

4. ఈశ్వర. భూతపతి:—ముక్తులలో శ్రేష్ఠుడు.

5. YEESWARA AS DIGAMBARA OR NAKED } Personified divinity of truth or satiam.

5. ఈశ్వర. దిగంబర:—సత్యాకారము. ఏవిధమైన కళంకము లేని దైవము.

6. YEESWARA AS LINGAM OR PHALLUS:— } Personification of "Vigor" of Yeeswara. This is neither masculine nor femanine nor nauter or no prefixes to the grader.

6. ఈశ్వర:—లింగమూర్తి. దైవబలము. (Sign of Vigor. Supreme self)
పురుష (పుల్లింగ స్త్రీలింగ నపుంసకలింగములకు [illegible]

7. YEESWARA:—He is personification of "Patience and mercy".

7. ఈశ్వరః—దయాగుణమున శాంతమూర్తి. కటాక్షమున [illegible].

8. YEESWARA:—He is terrible in doing "Penance or Tapus".

8. ఈశ్వరః—అహంకారమూర్తి. తపమునిచ్ఛయించి ప్రారంభమున నహంకారము దించెను.

9. YEESWARA:—Destroyer of "Desires or Kama" which disturb ascetics.

9. ఈశ్వర:—తపమును సేయునపుడు కామునదహించెను.

10. YEESWARA:—Destroyer of "Pride or Ahankara" which is represented by "Duksha"

10. ఈశ్వర:—ఈశ్వరుని అహంకారమూర్తి దక్షుఁడు. హంకారము దించెను.

11. DAKSHAYANI:—"Illusion or Maya" which separated itself when Yeeswara intended penance. This Maya was a sacrifice in Daksha's sacrificial fire and becomes "Knowledge or Sutvidia" in the form of Parwati.

దాక్షాయణి. మాయ:—ఈశ్వరుఁడు తపముసేయనిచ్ఛయించి మాయాసంయోగము వదలెను. దాక్షాయణి సవనాగ్నిలో ప్రవేశించి జ్ఞానవిద్యాకారముగొని పార్వతియయి విజ్ఞానంద [illegible]మూర్తిని చేరెను.

12. PARVATI OR UMA:—Personification "Vak or Knowledge or Vidia. A spiritual being weaving words. This power was obtained by becoming a sacrifice in sacrificial fire.

12. పార్వతి. ఉమా:—జ్ఞానమూర్తిని. ఈశ్వరునితో వాక్సృష్టి [illegible] శక్తి. ఈ శక్తి సవనమందు దహింపబడుట చే గలిగెను.

13. MANMATHA:—(Cupid) By mercy of Yeeswara he disentangled himself from his material body and assumed spiritual form and was known as Ananga and enjoyed divine Bliss.

13. మన్మథుఁడు:—ఈశ్వరానుగ్రహమున పాంచభౌతికమైన యంగమునువదలి యనంగుఁడయి ముక్తులలోఁ జేరి రతినిఁగూడి దైవిక సుఖానుభవమునందెను.

14. RATI:—(Venus) Enjoyment. By mercy of Yeeswara she became a personified object of spiritual enjoyment.

14. { రతి:—సుఖానుభవము.
{ Spiritual Enjoyment.

15. TARAKASURA:—Personification of evil. He was destroyed by Yeeswara's from as Kumara.

15. తారకాసురుఁడు:—ప్రాపంచిక నిష్ఠురుల డొలఁగించడము.

16. DAKSHA AND DAKSHA'S SACRIFICE:— } This sacrifice is known as "Aniswara" i. e., a sacrifice without any divine object and created by pride.

16. దక్షునియజ్ఞము:—అనీశ్వరమని పేరు. దైవమును భావింపనియజ్ఞము. అహంకృతి ఫలము.

17. DAKSHA:—Daksha becoming goatfaced or Aja Mukha is that by his repentance Yeeswara made him univarsal or "Aja".

17. [illegible]:—[illegible] యజ్ఞ[illegible]. అహంకారము [illegible] ప్రసన్నవదనము లేని (అజ్ఞానుడు) శరీరమునందెను.

18. GIRIJA'S MARRIAGE:-Vidia or knowledge unifying it or if with spiritual soul.

18. గిరిజాకల్యాణము:— పరమాత్మయందు నాత్మ యైక్యమొంది జ్ఞానానందభావమునుట.

REMARKS:—All the above meanings are supported by authorities. Besides this mysterious astronomical meaning is attached to this mythology. This I think is not the place for its narration.

ఇందుకు జ్యోతిష సంబంధమైన యర్థమున్నది. అనవసరమని యిందు వ్రాయబడలేదు. పైన వ్రాయబడిన యర్థము మహోపనిషత్తుల వాక్యములచే బలపడి యున్నది.

కె. శ్రీనివాసరావు.

పురుష పాత్రలు.

1	కశ్యపుడు	12	[illegible]
2	తారకాసురుడు	13	బ్రహ్మ
3	ఈశ్వరుడు	14	హరి
4	ఇంద్రుడు	15	బృహస్పతి
5	అగ్ని	16	దధీచి
6	యముడు	17	నంది
7	నైరృతి	18	నారదుడు
8	వరుణ	19	వీరభద్రుడు
9	వాయువ్య	20	పుష్పదంతుడు
10	కుబేర	21	పరమేశ్వరుడు
11	ఈశాన	22	వృద్ధబ్రాహ్మణుడు

స్త్రీ పాత్రలు.

1	మాయాదేవి	5	పార్వతి
2	దాక్షాయణి	6	జయ
3	రతి	7	విజయ
4	మేనక	8	చెలికత్తెలు

శ్రీనివాససుకవి జీవిత చరిత్ర.

ఏవ్యాసివదన రాజీవరంగస్థలంబున నటువరాణి నిచ్చలును నట్టువలుసలుపుచుండునో! ఏవ్వాఁడు కువ్యాఖ్యావిషమూర్ఛితయగు కాళిదాస కవితాసుకన్యకను ధనదు సంజీవినిచేఁ దెప్పిఱ్ఱిల్లఁజేసి, వెజ్జలమిన్నయని వన్నెకెక్కెనో! ఏమహామహు దివ్యసామాన్యప్రతిభను వీనులారఁగ్రోలని యఱరాస్యుఁడొక్కఁడైన నీభువిని గానంబడఁడో! ఏమహితచారిత్రుని యశఃకుసుమంబుల ధరియించి దివాకర నిశాకరులు పుష్పవంతులను సార్థకనామమును బడసిరో!

ఏవిద్వద్వతంసుఁడు అనన్య జనసామాన్యమగు మహామహోపాధ్యాయ బిరుదమునకు మార్గదర్శియయ్యెనో! అట్టిచులుకీకృత సకలశాస్త్రజలధియగు కోలచల శ్రీమల్లినాథసూరి వంశమున మనశ్రీనివాస కవిముక్తామణి విరూపాక్షక్షేత్రమునకు సమీపముననుండు కాసులాపురమను గ్రామమునఁ గ్రీస్తుశకం 1854-3-13 తేదీలకు సరియగు ప్రమాదీచ సంవత్సర ఫాల్గుణాసిత చతుర్దశినాఁడుద్భవించె. బాల్యమునసే సంస్కృతభాషను జక్కఁగ నభ్యసించి, పిదప నితఁడు నాంగ్లేయ భాషయందసమానవైదుష్యమును గడించి, కొంతకాలము రాజకీయోద్యోగిఁగనుండి, తర్వాత న్యాయవాదిపరీక్షలయందుత్తీర్ణుఁడై, బళ్లారి పురవరమున న్యాయవాదిగ వఱలుచుండె. ఇతనికి నొకకూఁతురును నలుగురు కుమారులును గలరు. మఱియు నితఁడు 1917 సం॥ ఏప్రెల్ 7-వ తేది దేవాళీపురమున జరిగిన విద్వత్సభయని ప్రసిద్ధిఁగాంచి యాంధ్రసాహిత్యపరిషత్సభకగ్రాసనాధిపుఁడుగ నియమింపఁబడియుండె. ఇట్లుండ నేతత్కవిచంద్రుఁడు రాజవ్రణపీడితుఁడై యాంధ్రకుముదయంబు పసివాడఁగు కవిచక్రంబు ఉల్లసిల్ల 1919 సం॥రం జూన్ 23-వ తేది యస్తమించె.

ఇట్లువిన్నవించు సుధీజనవిధేయుఁడు,
రావాడి వెంకటరామశాస్త్రి,

శ్రీ

గిరిజాకల్యాణ నాటకము.

నాంది.

సూత్రధారుఁడు.

శా॥ శ్రీరాజద్గిరిరాజ ప్రాకృత తపశ్శ్రీరాజిలోఁ బుట్టి, ని
త్యామాధస్థిరయోగ మార్గమున సర్వారాధ్యుఁ జేపట్టి, కూ
రారిప్రాతనిహంతయౌ సుతుని సౌభాగ్యంబునిం గాంచె నే
నారీ భూషణమట్టిగౌరి యిడు నా[illegible]

అనుబంధము

ప్రథమాంకము - ప్రథమరంగము

కశ్యపుఁడు. మాయాదేవి

(కశ్యపుఁడు తపంబొనరించుచు సమాధినిష్ఠఁ గూర్చుండియుండును.)

మాయ:--సీ॥ నియతిని శుక్రుసన్నిధిని నానేర్చిన
మాయలన్నియు మటుమాయలయ్యె
నిశ్చలతపమున నిర్జిద్రుఁడగుముని
చలచిత్తుఁ జేటులయి చెలిమిఁ జెంచు
గారాబునాతండ్రి గఱపినవిద్యలు
బూడిదెహోమమై పాలుపు చెడెను
భాసిలు రూపలావణ్యములెల్లను
రోగికి నౌషధరూపుఁబూనె

గీ॥ అకట! వ్యర్థమన్నోరథ నగుచు నేను
మరలిపోయిన నసురులు మానమునను
నెటుల మనఁగల రయ్యయో! యెటుల నేను
మొగము సూపుదు వారికిఁ దెగువఁ బూని.

అయ్యో! తపసపతి కొమారుల పొగుడఁగ నింపఁగఁ జంగి యనేక వత్సరంబులు ఘోరతపంబొనర్చితిని, మృష్ట్యాభులగు పదియూఁబుకోటుల నిశాటులఁగనెను. ఆ నిశాట కోటి, సురకోటినిఁ గీటడంచి మునికోటికి మూఁడుదారులఁ జూపి మించుమండ దైత్యారి మీనావతారమెత్తి కొండఁజేని, కూర్మావతారమెత్తి కొండఁజేని వరాహ నారసింహావ [illegible] ంచి, సురల విభవంబు హెచ్చింపఁజేసెను. అసురేంద్రుఁ [illegible] యను నా తల్లియు దానికై మిఖించి ఘోరతపంబొనర్చి [illegible] రంబులు శుక్రాచార్యులకు శుశ్రూషసలిపి సకలమాయా [illegible] చ్చినపోడన నా తలిదండ్రులు ననుఁ జేరఁదీసి గార [illegible] దుఃఖంబుగ్గడించి యెడ్చె, తనయా! యెటులనైన [illegible] ప్రపంచంబు నేలు తనయుండ్వదయూమనియును కౌశ్వ [illegible] స్థాపింపుటకుఁ గారణమగునని యును బలికిరి. రాక్షసులం దఱు గుమిఁగూడి నన్ను వేఁడికొనిరి. వయోగర్వమునను మాయాబల విశ్వాసమునను వారికి నేనభయమిచ్చి వచ్చితిని. ఇచ్చటికి వచ్చి యీ బుషివరునిఁ జూచినప్పటినుండియు నా బలమంతయు నీరసచున్నది. ఈ మహానుభావుని నిశ్చలత్వంబున శ్రుతులో దృష్టము నున్నది. నే నెటుల్ తపోధనుని మానసంబుఁ జలింపఁజేయుదును? చలింపఁ జేయకున్న నే మొగమిడుకొని మరలిపోయి నా తలిదండ్రులకు మోము సూపుదును. అటుచేతఁ బాణమిడుకొని స్థానుండి నేమ తమ మాసప్రాణధనంబులు దక్కునని పేరాసమండెప సురకోటికి నే నీముని మందలింతును. అయ్యో!

సీ॥ అసదృశ సౌందర్య లసితాంగ విభవనై
వసుధఁ బుట్టితి నేల యసురఁగాను?
పుట్టితింబో, నా దుఁబూజ్యం దౌశక్రుఁడు
నసుకట్టు విద్యలు కఱపె నేల?

కఱపెఁబో, నన్నొక కార్యకర్త్రిఁగఁ జేసి
యమితపమార్పఁ బొమ్మనిరదేల?
పొమ్మన్నమాత్రానఁ బోగరానిమతి మాని
యిందని నే సమ్మతింపనేల?

గీ॥ సమ్మతించితిఁబో- యిటులిక్షునీంద్రుఁ
డతుల నిశ్చలతనుఁ గాంచి ధృతినిఁ బూని
కనుఁగవను నన్నుఁ గాంచక, కలఁచెనేల!
యేమి సేయుదు దైవమా! యేమిదిక్కు?

ముందు దారి నాకేమియుఁ దోఁపకయున్నది. రిత్తఁగ నేఁబోఁజాలను. ఎటులయినను నీ మునివరుని వరులిఁగఁగొని నా జననీజనకుల యాశ్రితార్థంబు తీర్పవలెను. కాదేని ప్రాణంబు మానవలెను. ఈ ముని యెన్నియుగంబు లీరీతి సమాధినిష్ఠలో నుండునో చూచెద. తత్సమాధిః స్థ సంపూర్ణంబగునంతవఱకు గానంబు సేయుచు నిచటనే యుండెద.

అ ను బ ం ధ ము 2.

అ ను బ ం ధ ము 3.

కళ్యభ్రంశు:—(కన్నులు తెఱచి యెదుటనున్న మాయాదేవిఁ జూచి దానిరూపరేఖావిలాసముల కచ్చెరువందుచు లేచును. మాయాదేవి యదృశ్యయగును.)

అ ను బ ం ధ ము 4.

హా. హా: ఆకాంతను గాంచినతటినుండి కంతుసంతాపంబు బలమైనా స్వాంతంబున్నారు నేలకో చలించెను. ఇంద్రియ నిగ్రహత నే నిన్ని దినంబులుండినది నేఁడేలకో వ్యర్థమయ్యెను. ఇందెద్దియో మహాత్కారణంబున్నది. ఏమయినఁగాని మున్ను ఆ బోటిని మాటలాడించి చూచెద. తొలకరి తళుకుమించులమించెను నీ చంచలాక్షి యా యంచయానరూప తెయ్యుయియుండును? ఈ బాలకు, బాలేందుఫాలకు, హరినీల నిభాలకజాలకుండలఁ దూఁగెడియందంబీ యిలలో నరయేల, ఈ రేసులోకంబులలో

నెరటనేనియుఁగలదా? ఈ జవ్వని యిర్వనయుదివ్యనై జలజయింవహో? ఈ యరవి
దళ నారనవదన నాచేరువనుండి చంపకతరు మూలంబునందాఁగెనేల?

కం॥ మలయానిలచలనంబుల
వలకలుపలియింపఁ బట్టి యలికులములు, బ
ల్వాలవునమువియుచు దాఁగెను
చెవిఁ బగ్గిలి చంపకంబుఁ జేరెనయారే.

ఈ కలికి కన్యగా నగపడెను? పల్కరించిన నేమగునో? ఏకాంతంబున మఱుఁ
గువడియున్న మానినీమణిని బల్కరింపఁ జెల్లునే? పల్కరింపకున్నఁ మనోరథం బీడేరు
టెట్లు? ఆ సుందరికన్యకానిచో నాకిట్టి మనంబేల గలిగెను? పల్కరించి చూచెదం
గాక (ప్రకాశముగా) ఓ చంచరీకాలకదాలకీ! ఓ చంద్రార్ధనిటల! ఓ చారుచకోర
లోచన! ఓ చంపక సుమసమనాస! ఓ చంద్రికానమహాస! నీవెవ్వరిదానవు? ఈ చంపక
తరుమూలమునం జేల దాఁగితివి?

మాయ:—(అగపడి నిలుచును.)

కళ్య:—సీ॥ అయ్యారె! యొయ్యారి! యెయ్యదినీ నామ,
మెయ్యదినీ పురి యెద్దికులము

మాయ:— యతివరా! యసురేంద్రసుతను నేసురసను,
మాయ యందురునన్ను మహినిజనులు

కళ్య:— జవ్వని, యివ్వని, నెవ్వనికై నీవు,
నిలిచితివది నాకు నిజము చెపుమ

మాయ:— వనిసంచరింపనువచ్చి యిచ్చోటను,
ఘనులగు మిముఁ గాంచి కంటిమునత

కళ్య:—గీ॥ కలికిరో నీవు కన్యకగానుతోఁచె,

మాయ:— సంయమీంద్రమ లేదందు సందియంబు

కళ్య:— ఖంతినాకెంతఁ జేరుమాఁ సంతసమున

మాయ:— నెంత సాహాస మిదిబలు వింత యయ్యె.

సంయమిచంద్రమా! నీవు కృతయుగంబువాఁడవె మునలివాఁడవె సౌందర్య
లావణ్య తారుణ్య ధన్యయగు కన్యనుఁ జూచిన క్షణముననే నీకును వయస్సువచ్చున
గాఁబోలు. మూడుకాళ్ల మునలివై తపఃక్లేశంబునఁ గృశించి చెన్నుఁ దఱిగిన నీకుఁ
గన్నెపై మనసుపుట్టెఁగా. ఇంతకును బనియాయుకోట్ల నిరాయువు బుట్టించి వారు పుత్ర
పౌత్ర పరంపరముగ వర్ధివృద్ధిఁ జెందుటఁ గనులారఁ జూచి తదుపాయ భార్యలఁ గట్టికొని
వారితో నేగలేక కానసంబుఁ జేరి కఠినతపంబాచరించు నీకు మరల వయోవంతురాలగు
వింతిసిఁ గట్టుకొని సంసారంబు సేయ బుద్ధిపుట్టినది వింతగనున్నది. నన్నుఁ గట్టుకొని యేసు
ఖంబనుభవింపఁ దలంచితివి?

అ ను బం ధ ము ౧.

కళ్య:—భామినీ! నేను బ్రహ్మమానసపుత్రుఁడను. మునిని [illegible]
కృతయుగంబుననేఁ బుట్టినను నిలుబడి యుండ్ల [illegible] నేను [illegible]
ధరింపఁగలను.

మాయ:—సంయమిచంద్రమా! నీకుఁ గామరూపంబులు ధరింపశక్తి కలదా? నేను శుక్రా
చార్యుల శుశ్రూషచే ప్రపంచంబునఁగల మాయాకళలన్నియును నేర్చినాను.

కళ్య:— కావుననే మనమిరువురముఁ గలసినచో మనయిరువురి మాయావిద్యలన్నియును
రూపములను గొనినరీతిని నీయుందు మనుతులుద్భవింతురు.

మాయ:—యతివరా! మీరు పెద్దలు – మీమాట నతిక్రమించునంతటి శక్తి నాకుఁ జాలదు.
అయిన నాకొక కోరికయున్నది.

కళ్య:— సుందరీ! అదియేమి?

మాయ:—యమీంద్రా! తమతో నేఁ గూడునప్పుడు నేనే యేకాలమున నేయేరూప
మును ధరింతునో మీరు నా కనుకూలముగ నదేరూపమును ధరించి వనుఁగలసి
శక్తియుతులగు పుత్రుల నొసంగవలెను? బుట్టినక్షణమునకే వారు పెద్దవారయి
యుండవలెను.

కశ్య:—వానా! దానికేమి సందేహము. రమ్ము. పోవుదము.

అనుబంధము 6.

అనుచుఁ గేలుబట్టుకొని పిలుచుకొనిపోవును.)

(నిష్క్రమణము.)

ద్వితీయాంకము.

అరణ్యము.

కశ్యపుఁడు - మాయాదేవి - తారకాసురుఁడు.

తారకాసురుఁడు:—(తలిదండ్రులకు వందనమాచరించి.)

మ॥ జనకా! నేజగతిన్ జనించితిని, నాశక్తిన్ గనన్ జూచితిన్
[illegible] పట్టి యెత్తునో? మహావారాశి, నింకింతునో?
[illegible] లోచనున్ గలంచి నిర్వాణిన్ బడన్ వైతునో?
[illegible] తునో! తెలుపుమా కల్యాణ తేజోనిధీ.

[illegible] నేనుండఁజాలను. నాశక్తికిఁదగిన పనిసేయ సెలవిమ్ము.

కశ్య:—పుత్రా! నీయగ్రజులగు శూర పద్మ సింహవక్త్రులు భువినిఁబడి ఘోరారణ్యంబునఁ దపంబు నేయుచున్నవారు. నీవును వారిబలెఁ దపంబాచరించి సమానులలో నుత్తముఁడని ఖ్యాతిఁబడయుము.

తారక:—నాయనా! అటు ఖ్యాతిఁబడయుటకు నాకిప్పుడుగల భుజశక్తి చాలదా! తపంబేల?

కశ్య:—తనయా! నీకుఁగల భుజశక్తి నిన జేయత్వంబు సిద్ధింపదు. తపంబున దేవత్వంబును సాయుజ్యపదవియును గలుగును.

తార:—తండ్రీ! నేనే దైవంబును గూర్చి తపంబాచరింతును?

కశ్య:—తారకా! భవవార్ధితారకుఁడు శివుఁడు కావున నీవాశివునుఁ గూర్చి తపంబాచరింపుము.

సీ॥ కేవలసాత్త్వికభావంబునను మించి
తనరుచునుండు శాంతుండు బ్రహ్మ
అసురుల యసురులకా జన్మమృత్యువై
మాయలుపచరించు మాధవుండు
త్రిభువనంబుల నొక్కతీరునై పోషించు
కర్త జగద్భర్త కాఁడె హరుఁడు
కావునఁ బుత్రకా! కాలకంఠునిఁ గూర్చి
తపమాచరింపుమా, విపినమునను

గీ॥ సర్వశక్తియుఁ గలిగించు శంకరుండు
ఎడతెగని వైభవంబులు మృడుఁడొసంగు
భూరికల్యాణములనిచ్చు భూతనేత
అఖిలజనులకు నారాధ్యుఁడభవుఁడెపుడు.

కావున కుమారా! నీవు తపంబాచరించి హరునిమెప్పించి, యశోకాముఁడవు గమ్ము. నేనును దపంబాచరింపఁ జనియెద. (మాయాదేవింజూచి) ప్రేయసీ! నీయభీష్టంబు నెరవేరెనుగదా! ఇఁక సెలవిచ్చిన నేఁబోయివచ్చెద.

మాయ:—ప్రాణనాథా:—తమదాసి నేను. తనుమఱువక యెల్లకాలము రక్షింపుఁడొర మునీయది.

కశ్య:— అనుబంధము 7.

[కశ్యపుఁడు నిష్క్రమించెను.]

మాయ:—[తారకునిఁజూచి] పుత్రా! నీనుండి మనకులంబునకుఁ గలిగిన కళంకము మాసిపోవలసినదిగ నున్నది. ఏటులెప్పని నొనర్తువో నినుఁగలనినభారము

తారక:—అమ్మా? అది యేమి.

మాయ:—తండ్రీ! దానినోటుపదువ హేయముగనున్నది.

చం॥ హరిహాయుఁడదె సురాధిపతి, యమానురవమౌటు గాంభుండునై
నిరతము సేవ సేయుచును నీవులమాడ్కి నినుమ్ముఁజూచు, నా
పరిభవమోర్వఁజాలక తపంబొనరించుచు నిన్నుఁగంటి, నీ
పరభుజశక్తిఁ జూటి దితివంశము నిల్పుము ఖ్యాతిఁ గాంచుచున్.

కుమారా! ఆ యింద్రుండు సుఖభోగములందు యుక్తదిక్పాలకవరులతో ముఖ్యుండయి యెల్లకాలంబు దితివంశజాలపై దాయాదిమత్సరంబు సాధించుచుండును. వారినిఁ దలయెత్తనివ్వఁడు.

తారక:—తల్లీ! వానికి యింతటిబల మెచ్చటినుండి వచ్చెను?

మాయ:—పుత్రా! మనవంశమున కాజన్మద్వేషియై మతియొకఁడు హరినామంబున మరినాడు. సకలమాయలకు నాలవాలమైయున్నవాఁడు. ప్రళయాదిని మన మూలపురుషుఁడగు సోమకుని, మత్స్యావతారమెత్తి చంపెను. పిదప మనవా రమృతము బడయుటకొరకు క్షీరసాగరము మథించినతఱి మోహినీవేషమూని మన వారిని మోసగించెను. పిదపఁ బందియై హిరణ్యాక్షునిఁ జంపెను. మరల నర మృగమై హిరణ్యకశిపునిఁ జంపెను. వామనుఁడై ఇంతమెత్తి బలిని బంధించెను. ఆ దేవేంద్రుని రక్షించుటకై వారియున్న కుటిలము లొనరించుచున్నవాఁడు. ఇకోరయొక మాయవన్నెయెట్టివానినిఁ జంపును. కావున తనయా నీవు నీ తండ్రి యాజ్ఞచొప్పున హరునిఁగూర్చి తపంబొనర్చి యమరత్వంబు వరంబుగఁ గొనుము.

తారక:—జననీ! చెప్పఁదగినదెల్లను నీవుజెప్పితివి.

మ॥ జననీ! చింతిలకమ్మ; నీతనయుఁడీ కానుఁగ గిరీశుఁగ హరుఁగ
మనమందుంచుచు ఘోరనాతపమును మాన్యుండునై సర్వియా
ఘనునిఁ జూచి, యవధ్యదేవమునుఁ గాంచుచుఁ, సూర్యాదితుఁ గా
తనువుఁ బాయఁగఁజెల్చుఁగూల్చుహరినిఁ, వర్పోద్ధతిఁ జూపుచుఁ,

తల్లీ! నాకానెలవిమ్ము. పోయివచ్చెద.

మాయ:—తనయా! పోయిరమ్ము. నేనునుఁబోయి యీవార్త నీతండ్రికిఁ జెప్పెద.

(నిష్క్రమణము.)

తృతీయాంకము.

అరణ్యము.

ఈశ్వరుఁడు — తారకాసురుఁడు.

[తారకాసురుఁడేకాగ్రదృష్టిని నిలిచియుండును.]

ఈశ్వరుఁడు —(ప్రత్యక్షుఁడై)

క॥ తెమ్మా తారక తెమ్మా
యిమ్మాడ్కినిఁ దపము సేయ నిటదుల వశమే!
కొమ్మా కామితములను వ
రమ్ముగ నొసఁగెదను నీకు, రమ్మా వేడ్కన్.

ఓహో! తారకా! లోకభయంకరంబగు నీ దారుణతపంబుఁ జాలింపుము. నీ ఘోరతర తపోవహ్నిజ్వాలలు రోదసీకుహరంబునిండి ప్రాణికోటినిఁ బంతప్తంబుఁ గావిం చుచున్నవి. నీ తపంబుఁ జాలింపుము తెమ్ము. నీకామితార్థంబు లొసంగ వేసవ్వడ నీకుఁ బ్రత్యక్షుఁడనైతిని.

తార:—[సమాధియోగంబువదలి యీశ్వరునిఁజూచి నమస్కరించి]

సీ॥ త్రిలోకసంయుత తత్వాంతరస్థుఁడై
ప్రపంచకమునిండు బ్రహ్మమీవ
ప్రథమవర్గాక్షర ప్రథముఁడై విలసిల్లి
జగతిని సృష్టించు స్రష్టవీవ
ప్రణవాధిమందిర ప్రాసాదకేలన
వరుఁడవై ఖ్యాసిల్లు గురుఁడవీవ
సత్వరజస్తమస్సంగతిఁ జేకమై
మొక్షపరిభిన్నమై మొక్షవీవ

గీ॥ దైవములలోన బ్రహ్మవిష్ణ్వాదులైన
నిగమనిర్ణయానుసక్తులై నెగడు దేవ
ముఖ్యులారాధన రూపుడవగుదువీవ
మహాస్థిరాత్మ ప్రదాతవౌ ఘోరచండ.

మహామహిమా! నీమహిమవర్ణించుటకు మాబోటివారికి శక్యంబెట్టులగును? దేవా! సమస్తచరాచరకోటి నిన్ననవరతంబు ప్రస్తుతించుచుండునుగదా! భక్తలోక కామధేనువు నీవనితెలిసి సర్వకాలములందు సర్వులు నిన్నే భజించుచుందురు. సకలప్రపంచంబునకు శాంతిఁగలిగించు సాత్త్వికపాలితాంశంబు నీవనికాదా నిఖిలజనులు నిన్నెల్లప్పుడు దలంచుచుందురు. ప్రణతచింతామణివి నీవేకావే సమస్తప్రాణికోటి రక్షణార్థము నిన్నారాధించుచుందురు. దాక్షిణ్యసాగరుండవైన నీ దాసానుదాసులమైన మేము నీవనికాదా భక్తసులభుండవు నిన్ను హృదయాంబుజమ్మునిలిపి ధ్యానించుచుందుము. త్రయీనిధివి ప్రాణనాథుఁడవైన నీ చరణారవిందముల సాష్టాంగముగ మ్రొక్కెదను. దేవా! నిన్ను పొగడ నేనెంతవాఁడను? వేయినోళ్ళ నైనను శక్యము కాదని నమ్మి నిన్నాశ్రయించితిని. ధ్యానించితిని. భజించితిని. సేవించితిని. మ్రొక్కితిని. [నమస్కరించును.]

ఈశ్వరుఁడు:— తారకా! నీ భక్తికి మెచ్చితిని. నీ వాంఛితంబులు నెర వేర్చెదను.

తారకుఁడు:— పరమేశ్వరా! నన్ననుగ్రహింతువేని నావేఁడు వరమ్ములిమ్ము.

సీ॥ నరసురాసురయక్ష గరుడగంధర్వ కి
న్నరసిద్ధసాధ్య పన్నగపిశాచ
భూతగణాదిత్య ప్రేతవిద్యాధర
చారణ నైరృతి జాతవేద
యమవరుణేశాన యమిధనదానిల
గజగండభేరుండ గవయఖడ్గ
సారంగశార్దూల శల్యకంఠీరవ
మార్జాలమర్కట మహిషకీటులు.

గీ॥ అవరవరములు భూరి శస్త్రాస్త్రములను
శక్రవక్రంబు పరమేష్ఠి శాపశరము
నన్ను బాధింపనేరక యున్నఁజాలు
నభవ యిదె గొను సాధుసాష్టాంగనతులు.

ఈశ్వరుఁడు:— వత్సా! నీ కోరినవరంబులన్నియు నొసంగితి. నా తేజశ్శక్తి యొకటి తప్ప నీవు నన్నిట నవధ్యుండవగుదువు. హరిప్రముఖ నిఖిలసమూహంబులు నిన్ను దుసుమఁజాలరు. సర్వసౌభాగ్యము ననుభవించుచు నజేయుండవై సుఖించుముగనుండుము. పోయిరమ్ము.

తార:— శా॥ వంతల్బాసెను మానసంబునను శర్వాణీమనోనాయకా
సంతోషించితి, మీపదాబ్జముల సాష్టాంగప్రణామంబుల
ర్పింతుఁ జిత్తమునన్దలంతు, నిను భావింతుఁగాన వాక్యమ్ములన్
శాంతాకార నిరంతరాగమ సుసంచార, హే శంకరా!

అనుచు నమస్కరించ నీశ్వరుండదృశ్యుండగును.

(స్వగతం) నేనిప్పుడేమి సేయవలెను. నాకోరికలు నెరవేరినవి. నా తల్లికి నమస్కరించి కులమువారికెల్ల సంతోషంబుఁగలిగించి పిదప స్వర్గముఁబ్రవేశించి యచట నే జేయఁదగిన కార్యంబెల్ల నెరవేర్చెద.

(నిష్క్రమించును.)

చతుర్థాంకము.

ఇంద్రలోకము.

ఇంద్ర, అగ్ని, యమ, నైరృతి, వరుణ, వాయువు, కుబేర, ఈశాన, బృహస్పతి, తారకాసుర, క్రౌంచుఁడు, భానుకోపుఁడు, రంభోర్వశులు.

ఇంద్ర:— (బృహస్పతిఁజూచి) గురువుగారూ! నాకగు దుశ్శకునములను దెలిపితి గదా? ఇంకను ఫలమేమి?

బృహ:—శచీంద్రా! కొన్నివిధంబుల నాలోచించి చూచినను నీకిది యతిశ్రమాతకములుగ నగపడుచున్నవి. నీకిది కష్టకాలంబు. నీ ధైర్యకోన్న తెలియఁజేసి, యాపోవుటకే, కశ్యపుండు మాయావతినిఁగూడి కూరవస్యౌ - సింహిక స్త్రీ) - తారకాసురులను రాక్షసులను జనింపఁజేసినాడు. వారు ఘోర తపంబాచరించి సర్వేశ్వరుని మెప్పించి యవధ్యత్వంబు వరంబుగఁగొనినారు. వారు నీ సుఖకంటకులై యుందురు. దీనికి నదుపాయంబు నెదకువరకు నీ వాయసురులకు శరణని ప్రాణభయపడుటకంటెను వేఱుమార్గంబు లేదు. తనకుఁగాని కాలంబున గాడిదకాళ్లైనఁ బట్టవలెనను నీతి నీవుచక్కఁగఁగమనింపుము. ఇదియొక గండము. ఈ గండము కొంతకాలంబు నిన్ను బాధించును. ఎట్టివారికిని సుఖదుఃఖ దేవతలిద్దరుఁబోరుగు వారుకదా? దుఃఖించినఁ బ్రయోజనంబు లేదు.

(తారకాదుల ప్రవేశము.)

తారకుఁడు:—(ధానుకోపునింజూచి) ఓరీ! ధానుకోపా! ఆ నీచుని ఇంద్రునిఁబట్టి సింహాసనమునుండి దిగనీడ్చి బంధింపుము (క్రౌంచునిఁజూచి) ఓరీ క్రౌంచా! ఈ యధమాధము లెవ్వరో నన్నుఁజూచి లేవక నిక్కి కూర్చున్న వారు. చెవులు బట్టి లాగుము. (బృహస్పతినిఁజూచి) వీఁడెవఁడో గుడ్డుమ్రింగిన పిల్లివలె గుటకలుమ్రింగుచుఁ గూర్చున్న వాఁడు. వీనిజుట్టుఁబట్టి నేనె యీడ్చెద.

బృహ:—అసురవరా! నేను పంచాంగము చెప్పు బ్రాహ్మణుఁడను. నన్నేల హింసించెదవు? వలదనిన నిటుల పంచాంగము చెప్పనదిమాని లెమన్నిధినిఁ జెప్పెద.

తార:—అటులొనర్చుము. [ఇంద్రునిఁజూచి] ఓరీ నీచా! నీనిక్కు తగ్గెనా?

ఇంద్రుఁడు:—అసురేశా! నీవు నాయనుజుఁడవు. వీనరిసనా నాపేరుపము.

తార:—ఓరీ! ఇంద్రా! నీకీపదవియేల?

ఇంద్ర:—తమ్ముఁడా! నీవేయనుభవింపుము. నేనమర్థుండని చేసికొంటిని.

తార:—కాని! నేను మరలవచ్చినప్పుడు నాకీపదవి నప్పగింతువఁట. నీ వింతటినుండి నాల్గవ దాసుఁడని పేరుపొందుము.

ఇంద్ర:—తమ్ముడా! అటునామముంచుకొనుటకు నాకేమంతయు లేదు. ఒకకంటకామము బాధించుచున్నది.

తార:—అదియేమి?

ఇంద్రు:—నేను పెద్దవాఁడను. నీవు చిన్నవాఁడవు. నీదాసుఁడు నేనగున నీ యాయువు క్షీణించునని బాధపడుచున్నాను.

తార:—ఓరీ! మూఢా! నా సామర్థ్యంబు నీవు తెలియఁజాలక యున్నావు. సమస్త జీవకోటి లలాట లిఖిత విధిలిఖిత దుర్లిపి సవరించుశక్తి నాయందున్నది. ఇపుడేపోయి బ్రహ్మనుబట్టికొట్టెద.

ఇంద్రు:—తమ్ముఁడా! ఇవుడుగదా నేనంతసించితి.

తార:—ఓరీ! మూర్ఖా! తమ్ముఁడాయని నన్నుఁ బిలువకు. స్వామీ! దేవా! అని పిలువుము.

ఇంద్ర:—స్వామీ! అటులొనరించెద.

తారక:—ఓరీనీచా! నీవీబంధములతో నాతల్లిఁజేరి యామె పాదములకు వందనంబులర్పించి రమ్ము. పొమ్ము. [సింహాసనమెక్కి] ఓరీక్రౌంచా! ఈపీఠులెవరు?

క్రౌంచ:—దేవా! తెలిపెదవినుఁడి (చేతఁజూపుచు.)

వం॥ అతఁడు సమస్తపాకముల నాయిలపెట్టు నితండుజీవముల్
వెతగహరించుదాంగ, మనవీడునఁబుట్టిన ద్రోహియీతఁడా
యతఁడుజలంబుమోయు, నతఁడంతటగాలినివీచు, నీతఁడో
యతిశయభాగ్యగర్వి, మఱినాతఁడుశర్వునియంశుఁడైమనున్.

తారకు:—(లేచివచ్చి యీశానునిఁజూచి) దేవా! నీవీల యీ నీచులలోఁ గూడితివి. వెళ్లి నీస్థానంబున నీవుండుము. (క్రౌంచునిఁజూచి) క్రౌంచా! వీరిద్దరికిని పెద్దలయొడఁ జూపఁదగిన గౌరవమును నీవు శిక్షించి తెలుపుము.

క్రౌంచ:—చిత్తము. [అగ్ని, యము, నైరృతి, వరుణ, వాయవ్య, కుబేరులను తెచ్చి యాడించి తారకునకు వందనంబొనర్పఁజేయును.]

తార—క్రౌంచా! వీరుసేయఁదగినపనులు వీరికిఁదెలుపుము.

క్రౌంచ:—చిత్తము! (అగ్నినిఁజూచి) అగ్నీ! మావారగారియింటిలో వంటలవాఁడుగ నుండుము. (యమునిఁజూచి) ఓరీదండధరా! మారాజలిక యాస్థానమున వెత్రధారుఁడుగ నుండుము. (నైరృతిఁజూచి) ఓరీకలద్రోహీ! మారాజుగారిట

నీప కార్యము లొనర్చుచుందుము. (వరుణునిఁ జూచి) ఓరీ వరుణా! నీవు నిరంతరము నీరు మోయుచుండుము. (వాయువుంజూచి) నీవెగాలి విసరుచుండుము. [ధనదునిం జూచి] కుబేరా! నీవు సిరిగల మన్నతెచ్చి విచారించు కార్యము వహించుము.

తా:—[భానుకోపుని జూచి] భానుకోపా! అచట నిలిచినవారెవరు?

భానుకోప:— దేవా! వీరిచట నుండు భోగములవారు.

తారక:— వీరిచట నేమి సేయుదురు?

భాను:— పాడుదురు.. నాట్యమాడుదురు.

తార:— ఏది యెటుల పాడుదురో, ఎటుల నాట్యమాడుదురో చూతము.

భాను:— రంభోర్వశులారా! మా దొరగారి యెదుట పాటలుపాడి నాట్యమాడుఁడీ.

రంభోర్వశులు:—(స్వగ) ఈ వ్యసనమున నుండువారికిఁ బాటయుఁట నాట్యముఁట.

(ప్రకాశ):— మంచిదండీ. అటులో సర్తుము.

(పాటపాడుదురు - నాట్యమాడుదురు.)

అనుబంధ ౮.

అనుబంధ ౯.

తారకా:— భానుకోపా! వీరిరువురిని, వారలు నిక్షిప్తులై చట నెందయుండినను వారిని మన పురికిఁ జేర్పుము.

భానుకోప:— మంచిదండీ! ఇట్టివారిం కనేకులున్నారు. వారినిఁగూడఁబట్టి తమపురమునఁ జేర్చెద.

తారక:— ఇప్పటికిఁ వచ్చినపని ముగిసినది. ఇఁక నేను బ్రహ్మలోకంబుఁ జేరి యాధాత సర్వము నందించ్చిన, యిప్పటి సంతసంబుఁ జేర్చి, యాహ్వానింబట్టి చెలియుండుం గాక. ప్రాంతా! భానుకోపుని నిలువుమని నీవు నావెంటరమ్ము.

(నిష్క్రమణము.)

సప్తమరంగము.

దక్షభవనము

దక్షుడు.

ఉ|| [illegible]
మతి దలఁచెనో! యుమారమొ, యుమారమొ, ... మొ, మన్ననమొ, కృతిఁ
తిప్పితమతి నన్నుఁ గాంచి యొకతీరున మానమునంబూని యుండెఁగా
మఱికినసహ్యాను హ్యాన? మాంద్యునిఁ జేసిన మానమున్నె సే?

అకటకటా! ఈ యవమానమును నేనెటు సైతు. ఈ యవమతి నేనెట్లు భరింతు. ఇంద్రాది దేవతాగణంబులును విధాత మొదలగువారును ధ్యానంబుఁ గాఁజూచియుండ, నేను మామయైన మచ్చికచే కొనారిఁ జేనల్లుఁడు కన్నులు మూసికొనె లోఁగొనెను. ఆ యల్లుఁడు నా మోముఁ జూచియుఁ జూడనివానిపలె నటించుచు, నను మన్నింపక, యాసనాఘ్యములిచ్చి గౌరవింపక, తుదకొక స్వాగతవచనంబునైనఁ బలుకక, నిక్కిన సొగసులతో సరససల్లాపము లాడుచునుండెను. అందులకు ననుఁగని నవ్వెను. అయ్యో! దేవతాశ్రేష్ఠుండనైన నాకింతటి యగౌరవము కలుగవలెనా? మిగతవారందరును నన్నింతవారలకనఁ జూచిరే! మహాసీయుండైన బ్రహ్మ నన్నుఁ జనకుఁడనునన్నె యీదు రోజని యన్న్యపాద్యాదులొసంగి పూజింపకపోయెనుగదా! పన్నగరాజంతటికింకను మెచ్చఁగ గౌరవించెనుగదా! మనమునఁనెంత మనస్తాపముండునో దానినడంచుకొని మాపుత్రుని చంద్రుండనైతము నన్నెంతగఁబూజించి గౌరవించెను. ఆ జడాత్ముఁడీశ్వరుఁడీ త్రిపురాసురులతోఁ దానుపెద్దయని యహమించి ననుఁబోలు పెద్దనుఁగూడ నిర్లక్ష్యముగఁ జూచుచున్నవాఁడు. మేమెల్లరము నాసిని చెద్దనుఁజేసిన కారణంబునఁగదా వాఁడు పెద్దాయెను. కాకున్న నిత్యభిక్షుకుండు పెద్దయగుటెటుల? అల్లుఁడయి గౌరవింపకపోయిననుఁబో, వనిమ్ము; నాచేయువానికెల్ల విరోధమగు పనులొనరించుచున్నవాఁడు? చంద్రుఁడు కృత్తికాకప్రియుఁడయి మిగతనాఁడ్రలను మన్నింపని కారణంబున వానికళలన్నియు నుడుగునటులనే శపించితి. దానికి విరుద్ధముగఁ జంద్రునకుఁ గళలన్నియు నిచ్చి తలమీఁదనెక్కించుకొని చంద్రశేఖరుఁడని బిరుదందినన్ను ధిక్కరించెను. మరల నేవలదె

న్నను హరిబ్రహ్మలు నన్ను నేకరథముల వేడికొని నాసుతను దాక్షాయణిని వానికి ప్పించి యల్లునిగఁ జేసికొంటిని. ముచ్చటగ నేను వివాహమహోత్సవము సలుపునప్పుడు కూడిన బంధువులయెదుట నాగౌరవమునకు లోపముగ నహంకారమున నదృశ్యుండాయెను. నాసుత తానివర్ష్యులకు దుఃఖించుచు నాయింటనుండ, ముదియయినయెద్దునెక్కి నెవ్వడో వచ్చి నాబిడ్డనెత్తికొని పోయినాడు. బ్రహ్మనేయు యాగంబున వానికిఁ దగుదు శిలా దుఁడు నన్ను దిరిగి యాగవిఘ్నంబొనర్చి నవనవ మహోత్సవవిధ్వంసము చేసి నే నొందిన పెద్దలకవమతిఁ గలిగించెను. ఇట్టిధూర్తుని దైవముగనెంచి పూజించువారికి మతిమాంద్య ముగాని వేఱొకటికాదు. వానిగర్వభంగముగ నేనిపుడు నిరీశ్వరయాగంబొనర్ప నెను కట్టెద.

ఉ॥ మిలిఁగనలేనిగర్వమున మించినశర్వునియుక్కుఁదక్కఁగా
నితగనిఁ గానలిన్వదలి సేయుదు నేను నిరీశ్వరాధ్వ స
మ్మతమని హార్యజాల్ సురలు మానివరుల్ నను మెచ్చఁగా, మహో
ద్ధతిని మదించువానికినిఁ దప్పని శిక్షయు పేఁడ యేగదా!

ఇప్పుడేపోయి దేవతాశిల్పిని పిలిపించి యజ్ఞవాటిక నిర్మించెద. పోయెదను.

(నిష్క్రమణము.)

శ్రీ

గిరిజాకల్యాణ నాటకము.

ద్వితీయాంకము - ప్రథమరంగము.

కైలాసము.

దాక్షాయణి - ఈశ్వరుఁడు.

దాక్షాయణి:—ప్రాణనాథా! మీసన్నిధిని నిలిచి మాటకుమాట యుత్తరంబిచ్చుచు నుండునంతటి ధార్ష్ట్యము నేఁగాను. మీరయి దయచేసి సెలవిచ్చిన కొంతదినములు పుట్టినింటికిఁ బోయివచ్చెద.

సీ॥ కనువేడుకయ్యెను కన్నతల్లినిఁ గాంచఁ
గనికరముంచి నన్ను నంపు నాథ
అక్కలుఁ గలిగిన యక్కచెల్లెండ్రను
గాంచివత్తును ప్రాణకాంత వినుము
చిన్నతనమునుండి మన్ననలందిన
చెలులతో భాషింపఁ జెలఁగుచున్నను
కడుకాలమయ్యెఁగా నెడబ్రాలు నిడుకొని
పుట్టినింటికిని నేను బోయివత్తు

గీ॥ పెద్దకాలమునకు వచ్చెఁ బెద్దకూఁతు
రనుచు నాతండ్రి నన్నుఁ గనియాదరించు
రెండుదినములు సెలవిమ్ము యుండివత్తు
నడిగికొని యెద నడుగులఁ బడుచు నాథ.

ప్రాణకాంతా! తామై సెలవిచ్చిన నేఁబోయి కొంతదినములుండి మరలివత్తును? కాదనిన నా ప్రాప్తియింతయ, యనుకొని పడియుండెద.

ఈశ్వరుఁడు:—మోహనాంగీ! వలదని పనులలో పిడుకట్టుకొని నే నెంత బోధించినను నీవువినవు. దీనినుండి యనేకానర్థంబులు కలుగును నిక్కమిది.

మ॥ వలదా! దుర్బలవంత మేలనిదుష్టా; నామాటవిరో! యప్పటిన్
గలుగున్, నీకునగౌరవంబు, వినుమిక్కొంచిద్దు, నీతండ్రి - కే
వల్యవైరంబుననాపయిన్ నన్ను ఆడి, క్రోధాగ్రమంగనీయజ్ఞమున్
బలుమార్ జూడను, సన్నద్ధమింద్దు గలుగున్, నానామదిన్ గాంచుమా.

ప్రాణేశ్వరీ! ఆహ్వానములేక పోయితివేని నచటనీకు అవమానములగును. నిక్కముజెప్పితి. దానివలననే దురవస్థలుగలుగును. నీవాదుడాత్మను కావున వెనుకముందాలోచింపక మాటలాడెదవు. ఇప్పుడే స్త్రీస్వభావమనెడి నా కవఖ్యాతివచ్చినది. నీమాటలు చేవినజాలు.

దాక్షాయణి:— హా! హా! (ఏడ్చును.)

గీ॥ మోహమువాడెదల్లి మోహముంజూడఁగనాకు
బంగమెల్లనందుఁ గలసియుండు
వారినెల్లఁజూడు భాగ్యంబులేదాయె
నాపుట్టుబడుగుట వ్యర్థమవని.

అయ్యో! ఆడుపుట్టువయి జగతినిఁ బుట్టుటకంటెను దౌర్భాగ్య జన్మము, వేఱొకటియుండునా? (ఏడ్చును.)

ఈశ్వరుడు:— (స్వగ) ఈబోటి నామాట యించుకయైనను సరకుగొనక యుక్తాయుక్తము లాలోచింపక, మీఁదవచ్చు నవమానము గణింపక, దక్షునితో సన్నద్ధనవలసినదిగ చేసికొనుచున్నది. ఇట్టి మాయామహిమగల వారాడువారు కావుననే యెట్టిబలశాలి పురుషునినైన తమకువశపఱచుకొని కీలుబొమ్మలవలె నాడించుచుందురు. కొందఱు మాటలచేతను కొందఱు క్రేగంటి చూపులతోను కొందఱు చిఱునగవులతోను కొందఱేడ్పులతోను పురుషుల గెలుచుచుందురు. స్త్రీమాయ ముంగిట పురుషులబుద్ధి దిగదుడిచి, త్రేయవలసినదేను.

ఉ॥ కొందఱువాక్చమత్కృతినిఁ గొందఱు వింతగువాలుచూపులన్
గొందఱు ముద్దునవ్వులను, గొందఱుగుల్కులఁ గొందఱొల్కులన్

గొందఱు హావభావములఁ గొందఱుబుద్ధిక్కృతిఁ గొందఱుత్రోలిన్
బందలఁజేయువారు మగవారిని స్త్రీలబలంబు చిత్రమా

ఈ దాక్షాయణి తనయేడ్పుల నన్నువశపఱచుకొని నాదార్ఢ్యమును బోగొట్టెను. ముందెటులైనఁగానిమ్ము. ఇప్పుడు పోయిరమ్మని సెలవిచ్చెద. (ప్రకాశ) మోహనాంగీ! నామంత్రము నీవైనాగదు. నీవిధియూర్థ పట్టుపట్టినది మన చిరవియోగంబునకుఁ గారణంబగునని నేఁ జింతించెద. ఏమయినను గానిమ్ము. నీవుపోయిరమ్ము.

దాక్షాయణి:— నాథా! ముదమందితి. వియోగము చిరకాలమని తలపకుఁడి. కొంత దినములలో మరలివచ్చెద. (నమస్కరించును.)

ఈశ్వరుడు:— మంచిది.

(నిష్క్రమింతురు.)

ద్వితీయ రంగము.

దక్ష యజ్ఞ వాటిక.

సభ్యులు - బ్రహ్మ - హరి - ఇంద్రుడు - బృహస్పతి - మొదలగు,
దిక్పాలురు - దాక్షాయణి.

(సభ్యులందరు నుచితాసనంబులఁ గూర్చుండియుందురు...)

సీ॥ వారిజలోచన వారిజాసనులార
ధన్యతఁగంటి మీదర్శనమున
అమరేంద్రముఖ సురాగమమున నామనం
బతిశయ మోదంబునందెఁగాదె
యతివరులార మీయతిశయోదయఁగనఁ
బలికించితి నిదిమ్ము ప్రీతిగాను
గురువరా! కృపనునీగురుచ భాగమునుంచు
మూపుపై మోపితి ముఖ్యులగువ

గీ॥ సవనవిధి కష్టతమమైన, సలుపలేము
యజ్ఞములు లేక బహుకాలమయ్యెఁ గనుడి
నాఁటి విధికృత యధ్వర మేటఁ గలిసె
వానిఁ బాపుని ముక్తి తిమతిఁ దెలియుంప.

సభాసదులారా! త్రిలోకంబులకు క్షేమకరంబగు సవనంబులు బహుకాలంబు నుండి నిలిచిపోయినవి. అటులగుటకుఁ గారణంబా శిలాదనందన నంది శాపమ్మే మీరాఁదు వానికి వెఱచిరి. కావున యజ్ఞంబులిటు నిలుచుటకుఁ గారణంబయ్యెను. ఇటులనే నిలిచిపోయినయెడల బ్రాహ్మణకర్మలయే నిలిచిపోయి జగతిని వర్ణాశ్రమములకే కము లుప్తమిల్లును. ఇవియన్నియును జక్కఁగ నాలోచించి ప్రాజ్ఞులను విచారించి యీ సవనంబు సలుప సాహసించితి. ఇక్కార్యంబు సమకూర్ప మీరెల్లరు సమర్థులని నమ్మి నాడను.

దధీచి:-(లేచి) దక్షబ్రహ్మా! నవబ్రహ్మలలో నగ్రగణ్యుఁడవు. మహాతపస్సంపన్నుండవు. ఈశ్వరవరప్రసాద మహదైశ్వర్యసంపూర్ణుండవు. నినుఁబోలు మహనీయుఁడు సవనప్రయోగంబునకుఁ గర్తయైవరయునది తెలియంగోరితి.

దక్షుండు:—దధీచీ! దానిననుగనేల? సర్వవిదుండను సరోజాక్షుఁడే సవనంబునకుఁ గర్తగనుండును.

దధీచి:—ఏమీ! ఏమీ! హిరణ్యగర్భాది త్రిదశపశువులం సృజించి ప్రళయకాలమున నశింపఁజేసి నిఖిలాధ్వరంబుల హవ్యభక్షకుఁడును హవిస్స్వరూపుఁడును, నిర్జరనాయకుండును, ప్రతురక్షకుండును, సర్వదేవోత్తముండును, విశ్వాత్మకుండును, విశ్వరక్షకుండును, విశ్వేశ్వరుండును, విశ్వమూర్తి వేత్తయునగు నీశ్వరుని సవనకర్తను జేయక యితరులను బూజ్యులఁ జేయుట తన్ను పుట్టించిన తండ్రిని దండ్రియనక సహ్యుఁడగు తండ్రిదాసుని తండ్రియని జెప్పుటయగును. ఈశ్వరరహితమైన యాగంబొకయాగంబగునే. చక్కఁగ విచారింపుము.

ఉ॥ త్రిభువనకర్తయై మెలఁగు దేవుని త్ర్యంబకు నిధిఃకరించినశా
... నీకుఁ గల్గును? త్రిశూలి విరాముననందిపీవు దు

ర్లభమగు సంపదల్ మునినిరంతరమద్ది తలంచుచుండుమా
యభవుఁడు లేని యాగ మొకయాగమే! జోగియునైన మెచ్చునే?

దక్షా! నాహితంబు విని సర్వమంగళుఁడగు నీశ్వరుని రావించి యజ్ఞకర్తగ నొనర్పుము. నీకు శుభమగును.

దక్షుండు:—(కోపముగ) ఏమీ! దధీచీ! త్ర్యంబకుని పక్షమూని వాదించుచున్నావు నేనింక గంగోనియాడెదవు? పుత్రిక నా వరించి సమయమున బంధువులందఱుఁ జూడ గూడియుండ నా కవమానముగఁ బెండ్లి యుత్సవకాలమున మటుమాయమైపోయిన సంగతి నీకుఁ దెలియదని వాక్రుయా? యేదవ నాకుఁ దెలుపకనే నా బిడ్డను దొంగబలె నెత్తికొనిపోయినది నీకెఱుంగవా? కృత్తికాధోగాసక్తుఁడయి మిగతబిడ్డల ననాదరతఁ జూచిన చంద్రునకు క్షయరోగమున క్షీణాంగుఁడగుమని నే శాపంబిచ్చినది తెలిసియు వానిని చేరందీసి సంపూర్ణాంగునిఁ జేసి తలపై నెక్కించుకొని ననుధిఃకరించినది నీకుఁ దెలియదా? నేనయి తమ్ముఁ జూచి లేవ నన్నుఁ జూడియుఁ జూడనివానిం బలె నటించుచు మాటలాడింపక తిరస్కరించి నన్నవమానపఱచినది నీకు నేను దెలుపవలెనా? ఇవి యన్నియును నీవెఱింగియు మరల వాని న్నామంబుచ్చరించి శత్రువుం బలె వానిఁ గొనియాడుచుంటివే నిన్నేమందును?

దధీచి:—దక్షా! సర్వమెఱింగిననీవు పామరునింబలె పల్కుచుంటివి ... ఎంచుచున్నావు.

సీ॥ కర్తయు భర్తయు హర్తయు శంకరుం
డనుచును నుడువ వేదాగమములు
కనఁగ సర్వవ్యాపకత్వము సర్వాత్మ
కత్వము హరునందుఁ గానఁబడదె
విశ్వాత్మకుండును విశ్వరక్షకుఁడును
విశ్వేశ్వరుండును మహేశ్వరుండును
హవ్యభోక్త వాసుదేవాది సురముఖ్యులు
పశువులైన తరిఁ బశుపతియు హరుండు

గీ॥ కనవె భర్తాస్యము ప్రమథగాలకంఠు
నీశ్వరుని చిత్రచరితంబు లెల్లనీవు
కనియు వినియును నజ్ఞానికరణి దూగ
మంచితంబని సేయ పలించు టెట్టులే?

దక్షా! నా హితంబు వినుము. నిరీశ్వరయాగంబు నిర్వహింపకుము.

దక్షుఁడు:— ఏమీ! భిక్షకమైత్రి యుదరము నింపికొనుచు, ఇల్లువాకిలి కానక కొండల యందు నివసించి కొండలు గుట్టలు దిరుగుచుఁ భుజగముల నే భూషణములుగఁ గొని దుముకులు జలగనుంచుకొని, యొకపాత్రయైన లేక కపాలకపర్దము చేతఁ బూని యింపుబూతికు గతిలేక స్మశానములోని బూడిదె మైపూతఁగఁ బూసికొని యెల్లకాలము సిగపోయుచు పిశాచగణములం గూడి సాయంసమయము నందు మూఁడు పతివ్రతా స్త్రీలను వెఱచుచు, మాయలు బచరించుచు, నిత్యభిక్షుఁడై, తిరుగుచు కృశించుగము నాటి, ముసలియెద్దునెక్కొని సంచ రించుచు నమంగళుఁడై విషము నన్నోటఁ బుంచుకొని జీవయాత్రజరుపు చున్న యతిక్రమచర్మవాసుని నస హ్యమూర్తికి దేవోత్తముఁడని లజ్జమాని భయములేక మహామహితాత్ముఁడండ ఆభట గుమ్మిగూడియుండు వానికి నాదరిం నీవు పలికితివి గదా? నీ కౌర్యము చెప్పుము.

చం॥ కడుపునకూడలేదు; నడికొండది దారము; దంతిచర్మమే
కొమదుపు; నివాసమో రొమలికియుష్ణమొయుగ్రము; మేనిపూత దూ
వడఁగొను బూడిదె; పెరజడలో వంకరటొంకర పేగులక్కఁటా
జనుఁడు; పిశాచ సేత యనిశంబు ససవ్యకసుండు; వానినే
నొడమునిగా నెన్న నెట్టెను? లోపనుమానునిఁ బెట్టఁజేయఁగఁ౯.

దధీచీ! వానికిచ్చేసేనమునఁ జెప్పకేసియుండెను, కుండొంబు నాకోపలదు. మిమూ దొంబాని పెంతంపులివరకే నే విసి బిడ్డనిచ్చి మోసపోతిని. ఇపుడు దానిద్రక్షోగ్రసక్ష ప్రయోజనంబు లేదు.

దధీచి:— ఏమీ! దక్షా! భక్తజనజ్ఞానికైకిచ్చే కూడునిచ్చు దాతినెంచవా? దక్షా

కొండవ దూషణలోని పరితారార్థము రూపించ నోర్కు బెట్టియైనను సకలార్థం గవియాని శబ్దజాలత్వమున దూషణగ చాష్యమునసగు దేవను సర్వజ్ఞుడే యనసమున్నాడు నిత్యుండుగఁ రాదా? తనపితమును తల్లిదండ్రి నెయింగక దానితనయుండత్యుగ్ర దుష్టత్వముచే జెప్పకోపి పరితిని నీవాచించుచుసినా? భూమి సర్వుని బూడింతనవాఁడు సంపత్కుహీనుఁడు కాఁడా?

అ ను బం ధ ము 10.

దక్షుఁడు:— దధీచీ! ఈ యాగానాదిగ నేకాదశరుద్రులున్నారుగదా? వారిపైనె యూచించెదనుగాని యీ కృత్తివాసునిఁ బూజింపను.

దధీచి:— దక్షా! ఏకాదశరుద్రులకు సవాహ్నము దేవ సమానత్వంబెట్లు గలుగు. శివునిఁ గూర్చి యనేకశతవత్సరంబులు తపంబొనరించి సారూప్యరూపంబు నొరుగనినారు. అంశమాత్రముతోనే వీరు పసుపతికి బ్రతిగా బ్రతుపులఁ బూజలఁగొన నెట్లు తెలియగుదురు?

దక్షుఁడు:— దధీచి! నీమాటలు చాలింపుము.

గీ॥ కాడువీడుగఁ గల్గు నాకారహీనుఁ
గృత్తివాసుని భిక్షంబు నెత్తువాని
బూదిమైపూతఁ గల బూడిదేసి నేను
పిచ్చివాఁడనె పూజింపఁ! బెప్పుతేల?

చాలు చాలు. నీమాటలు వినఁజాల.

దధీచి:— దక్షా! నీ దూషణశబ్దములలోఁగల సంతరార్థంబు నీవు తెలిసివాడవి నే సెంది యుంటిని. నీవు నాకుఁ జిరకాలమిత్రుఁడవు కాన నీవు పలకడినను హితముప దేశించి నిన్నుఁ జక్కఁబెట్టుటకై నాయది. నామాటలు చెప్పలఁబోఁజనదు. ఈశ్వరుని జగద్జనకుని దూషించి వెడకుము. నీకుఁగల మహదైశ్వర్యంబునకుఁ గారణంబాతఁడు. అతని నెల్లిదంబుగఁ బలుకకుము.

దక్షుఁడు:— దధీచి! నీవు నాకుఁ జిరకాలమిత్రుఁడవు కాన నేకాదశరుద్రులతో నీవలికి వానినొక తీరిదవ్వు నింగితవారిని బూజింతాద.

దధీచి:—దక్షా! ఏమేమి « భర్గోనారురుద్రాదయ్యతీతిరుద్రం » అను వ్యర్థోక్తిచేఁ గానవ్యాపారుఁడగు నట్టిరుద్రునిఁ బూజింపవలెనుగాని రుద్రనామమునగలయర్థముఁబూజింపఁ బ్రయోజనంబేమి? « ఏకఏవరుద్ర » యను శ్రుతి వినలేదుకదా? దానికి తెఁగల్పింపుము.

దక్షుఁడు:—దధీచీ! ఆ పశుపతియు పరబ్రహ్మమగునేని దిగంబరుఁడై తలపైఁ బుఱ్ఱెయుఁ జేతఁబట్టియుఁ గపాలంబును శూలంబునుఁ బూననేల? భిక్షమెత్తనేల? తోడఁబులుగుఁబాములేల? అపస్మారకునింబరిధక్కాపాయించుచు పిశాచములం గూడి, తాండవమాడనేల? కరిచర్మంబుధరింపనేల? పందికొమ్మెందుకు? కమఠకర్పరంబేల? విషమేలగ్రోలె? ముదిరెద్దునెక్కనేల? బూదిపూతయేల? త్రిశూలాగ్రంబునఁ బీనుఁగులఁబట్టనేల? వామాంగంబున నొకవామలోచనను, నెత్తిపైనొకవింతరిని నుంచికొననేల? ఈ సభాసదులు మెచ్చునటుల పీరికిన దుత్తరమిమ్ము.

దధీచి:—దక్షా! తెలిసియుఁ దెలియనివానిని ఒక్కఁజెప్పుట దుస్సాధ్యము. అయినను నాకుఁదెలిసినంతమట్టు కాహరుని లీలాగాథలు నీకుఁదెలిపి నన్మార్గంబునకుఁ దేఁబ్రయత్నించెద.

మున్ను దారుకవనంబునమునులు, కుతర్కశీలురై కర్మబ్రహ్మవాదంబునన్ శివభక్తిమానియున్నతఱి హరి మోహినియై మునులభ్రమింపఁజేసె. శివుఁడు సుందరాకారుఁడై దిగంబరత్వమున భిక్షుకుఁడై మునిభార్యలం జేరినసమయమున వారతని సౌందర్యంబుఁగని మోహించి యతఁడనంటి భిక్షమివ్వ వారెల్లరు గర్భములుధరించిరి. మునులాక్రోశమున దిగంబరుఁడనియును భిక్షుకుఁడనియును దూషించి మరల స్వస్థచిత్తులై నిజమెఱింగి శివభక్తులైరి. ప్రారంభమున నామునులు శివునిపై నతిశయక్రోధమూని యభిచారిక హోమంబాచరింప, మహోగ్రంబగు వ్యాఘ్రంబును బరశువును, పన్నగంబులను, భూతంబులు, మృగంబునుం బుట్టి శివునాక్రమింపఁ బురారి వానినెల్లఁబట్టి తనకు సుపయుక్తవస్తువులుగ మార్చికొనెను. అపుడు నంతటినుండి కర్మబ్రహ్మవాదంబు వదలి శివభక్తులై సదాకాలంబు సదాశివుని భజించుచుందురు.

దక్షుఁడు:—దధీచీ! ఇఁకఁజాలింపుము, చెప్పవానికి నీకుఁబిచ్చియైన వినువానికి నాకుఁ బిచ్చియా! నేనమ్మను.

కం॥ అతిహితమతినుండెను, యతి
సతులకుఁ జెలిమౌకులుగలసి సంధించిన, దు
ష్కృతికిని హరునకుమును లెటు
నతులిడిరో! దీని నెటులనమ్మఁగవచ్చున్.

దధీచి:—దక్షా! ఇదినీవు నమ్మవేని నక్కాలమున మోహినీవేషధారియై మునుల మోహించి చెండాడిన హరియున్నవాఁడు. ఆ సరోజాక్షుని విచారించి నిక్కంబెఱుంగుము.

దక్షుఁడు:—నేనునమ్మని విషయములో వారిని వీరిని నడుగనేల? ఒకవేళ నదినిజమైనను హరునికృత్యంబు నింద్యంబుగదా? అట్టినింద్యుని వంద్యునిఁ జేయనేల? వలదు. ఆ గజచర్మవసనుని మాటలేల?

దధీచి:—దక్షా! గజచర్మవసనుఁడని దూషణగాఁబలుకకుము. భక్తియుక్తిని నారాధనంబు సేయువారికి నఘవిమోచనంబగు.

కం॥ త్రిజగమును నేచుచుండిన
గజదైత్యునిఁబట్టిచీల్చి కల్యాణదుఁడౌ
వృజినపరిహారుహరునిన్
గజచర్మాంబరుఁడటన్నఁ గలుషము డంగున్.

ఓరీ! దక్షా! చిరాయుర్బలపరాక్రమంబులు వరంబుగఁగొని త్రిజగత్కంటకుఁడగు గజదైత్యునిఁజీల్చి, జగంబునకు వానిచర్మంబేయుపకృతియొనరించునోయను సందియంబున నా పాపితోలు తనవస్త్రముగ ధరించెను. జగత్పాలనకై యొనరించిన జగదీశ్వరుని కృత్యంబెటు నింద్యంబగును?

దక్షుఁడు:—దధీచీ! జగత్పాలనకై గజాసురునిఁజంపెననిన నెటులైననమ్మెదను. రక్తసిక్తమై దుర్గంధయుక్తమైనవాని చర్మమును రోతయనక ధరించిన హేయత్వం బెంతదూషించినను దక్కువయని నేఁదలంచెద. కావున నాకతఁడు ఘోరుఁడని, నా విమతపక్షుని నామంబు నాయెదుటనుడువకుము.

దధీచి:—దక్షా! సర్వేశ్వరుని కెదురు కర్వమునందేయుదువు విపత్తుకురుడే యగును దూషింపవ నేల? పరమేశ్వరుండు వానినధరింపకున్న నేనును నీవును నీజగతియు నెంటి యనంపియమగుదుమా దేవ. శ్రీ సాగరమథన కాలమున బుట్టి జగత్రయమును దహింపు విషమును హర్యాదిసురాసురులచే ప్రార్థింపబడి విశ్వేశ్వరుండు జూచి భక్షించి జగములను రక్షించెను. వాడింగల గర్వమడంచుకొనుటై కాల్చుచున్న విశ్వరంబు [illegible] గలదా?

దక్షుండు:—దధీచి! నీవాడుమాటలు నీకుసమ్మతములుగ నున్నగాని సభాసదులకవి సమ్మతములుగావు. జగములు గాల్చుచున్న విషమును దీసి పారవేయక మ్రింగెనంట. ఇదియత్యాశ్చర్యకరమని దృశ్యము. పాములు జట్టుగా విషమును దిని మాయింపుకొనను. అట్టి విషమును దినినవానికి విషమును భక్షించు దుష్టమువలె నెటు? ఆ దక్ష కపాలినిమగని నామమును వహెను.

దధీచి:—దక్షా! ఈశ్వరుని నిందించుట నీవారు బ్రహ్మదులుల నేవుండాల.

గీ॥ పంచవిధములు దినకునుపరికెదవిక్తె
పంచవదనుని సౌవ్నేనియయంబు ధాత
గర్వప్రాణితోడ్కొనెనవి కినుచుహరుడు
పంచమశిరంబుద్రుంచి కపాలియయ్యె.

దక్షుండు:—హా! హా! దధీచీ! ఎంతటి యనుమాయావుదవా? తపమున వొకరు నుండగూడనను కడుపుగన్నకాంబోలు. వదనానకు నీ హితమును? హీనునిం జెద్దంజేసి నేంబూజింపవలెను.

దధీచి:—ఓరీమూర్ఖా! పరాత్పరుని పరమాత్మను నిఖిలాంతర్యామిని, దేవదేవుని, సృష్టి స్థిత్యంతకారణుని, పరంజ్యోతిని, శ్రుతి లోకనిందము నీనకన నిలుచువారికి ప్రాయశ్చిత్తానవ్య పాపంబొదవును. "వినాశకాలే విపరీతబుద్ధి" యనినట్లు నీకు వినాశకాలంబు సంభవించినది. మూర్ఖునితో భాషించిన వానికిం గీడుమూడును. కావున నేనిచట నుండంగూడదు. ఆపదలు పైబడి బాధించునపుడు దధీచి హితమునిసత్తి నేయని నీవు పశ్చాత్తప్తుండ వయ్యెదవు. కానిమ్ము నేంబోయి వచ్చెద.

(నిష్క్రమణము.)

దక్షుండు:—(స్వగతము) తనిదవతెను. (ప్రకాశముగ) సభాసదులారా! ఈ దధీచి యీశ్వర పక్షపాతియై దుర్వాక్యజాలంబు లెన్నపచరించె ఎందఱినిదూషించె. ఇట్టివాని మాటలను వెఱచి నేంబెట్టినవట్టు వదలుదునా? ఎన్నటికిని వదలను. (బృహస్పతిం జూచి) మాటలలోం గాలమాయెను. ఇక సవనకార్యంబుం బ్రారంభింతము.

బృహస్పతి:—కానిమ్ము. సంకల్పమునకుం బ్రారంభింతము.

దక్షుండు:—ఆచార్యులవారు సంకల్పములోనైనను మంత్రములోనైనను శివనామంబు రానట్టుల జాగరూకతం గలిగియుండుండి.

బృహస్పతి:—మంచిదండీ! అట్లొనరించెదను.

(దాక్షాయణీ ప్రవేశము.)

దాక్షాయణి:—(స్వగతము) ఏమిది! నా ప్రాణపతి పరమేశ్వరుండవినవారెల్ల నన్నియు నిర్ధరించెను.

సీ॥ కన్నతల్లియు నన్నుం గన్నతండ్రియుజూడక
మున్నునసేయుచూచుతమపేడ
అక్క చెల్లెండ్రైన నొక్క మాటాడక
పల్లవనుండు, నతంబదేమొ
బలగమెల్లను జేరి కలయుమల్కులుపల్క
మాదరింపక దుమారమ్ములాగుట్టాయె
చిన్నతనమునుండి చెలిమింగనాడిన
చెలులేపనను జేరి పలుకరైరి.

గీ॥ కన్నబిడ్డనునన్నుం గాంచికనుంగన్ప
కొనకనాతండ్రి మౌనముంగనె నదేమొ
పుట్టినింటి విడచంద్రానం బుమషొంచనిన
వారలెల్లయునింటం జూచనెక్కమయ్యె.

అయినకానిమ్ము. దీనికిఁ గారణంబు తాతండ్రీ! ప్రశ్నించి నిలుచెదంగాక. (ప్రకాశముగ దక్షునిఁజూచి) తండ్రీ! నాయనుజలను వత్సతులను పిలిపించి సన్మానంబుల సంతుష్టులం జేసి తనూజనగు నన్ను పిలిపించని కారణంబేమి! నీవు పిలిపించకున్నను, ననాహూతనై నేనై వచ్చినపుడు నన్నీరీతి ననాదరింపనగునా? నన్నుగన్నతల్లి యైనను నన్నుఁగాంచి యొకమాటయాడదే? కాళ్లెండ్రంబులు నన్నుఁగాంచినతోడనె యుపహాస్యంపువస్తువునుఁ గనినవారింబలె దూరమరుగుచున్నవారే కారణంబేమి? బంధుజనగణములకు నేనొనరించిన నేరమేమి? వారేల నన్నుఁ బల్కరింపరు? చిన్ననాటినుండి యాటపాటలఁ జెలిమిఁజెందిన చెలువలేల నన్ను సమీపింపరు? ఇది నీయాజ్ఞయని నే దలంచితి.

దక్షుఁడు:—[దాక్షాయణిఁజూచి కోపమున]

ఉ॥ వచ్చితి వేలనీవిటు లవశ్యమురమ్మని నీకు నేరు వా
ర్తచ్చిరి? లేఖఁబంపిరి? యఘోరదరిద్రునిదారవైన నీ
విచ్చట రా, సమంజసమె? భిక్షుకుభామినులుండుచోటికిం
జెచ్చెర [illegible] మ్మ నిల్చినను జేటగు నీకు నిజమ్ము వెళ్లుమా.

భామా! నీవమంగళకరుఁడగు భర్గునిభార్యవు. అజ్ఞాతగోత్రసంభవుండును నసదాచారప్రవర్తనుండును నగు భూతపతినాతివి. నీవు ప్రేతభూమినినుండఁదగిన దానవు గాని మంగళోత్సవంబులఁ బాల్గొనఁదగిన దానవుగావు. చెచ్చెఱవెళ్లి రుద్రభూమినిఁ దాండవమాడు నా నీచునకుఁ జేరుము. వెళ్లుము.

దాక్షాయణి:—సర్వమంగళకరుండగు శంకరుని దూషింపనగునా? రుద్రభూమినిఁ దాండవమాడు వాఁడనినిందించితివే? దానిగూఢార్థంబు సకలాగమవేద్యమను నీకుఁ దెలియదా?

గీ॥ ప్రళయసమయంబునందునఁ బ్రాణికోటి
యెల్లలయమగు నత్తఱి, నల్లకాడె
యగును భువిసర్వ మప్పుడాయభవుఁడొకఁడె
స్థిరముగ నిల్చునచ్చోట నేమనుగను.

తండ్రీ! సకలభువనంబులుఁ బ్రేతభూములుగ మాఱినప్పుడు స్థిరస్థితియుక్తుఁడగు నీశ్వరుండొక్కఁడె దరట స్థిరముగ నిలుచుకారణంబునఁ బాపఁడలంతరార్థంబుఁ దెలియక స్మశానవాసుఁడని పిలిచినమాత్రాన నీవునట్టి యర్థాంబునఁబడి యీరీతి నీశ్వరుని దూషింపనగునా?

అనుబంధము. 11.

దక్షుఁడు:—[స్వగత] కారా యాతుడాఁ మాయాది పలుకులు; [ప్రకాశముగ] భ్రష్టా నిన్నుఁబుట్టి నేఁడు కన్నుఁ దెఱచితివే? ప్రళయమునాఁటి మాట నీకెటు తెలిసును? నీవెదుటనుంటివా? చాలు చాలు ఆ భస్మాంగుని కొనియాడకుము. నే వినఁజాల. సహింపఁజాల.

దాక్షాయణి:—జనకా! నన్ను నీవెంత దూషించినను దూషింపుము. ఆ మహామహుని లోకకర్తను నీశ్వరుని, నాప్రాణనాథుని, నొకవల్లెత్తుమాటయైన నాడకుము. నే విననోపను. సహింపనోపను. నాపతిని భస్మాంగుఁడని దూషించితివే? అటుదూషింపనగునా? నా మగఁడు భస్మాంగుఁడు కాకయుండెనేని, నీవును నేనును, నిచటఁగలిసిన సభాసదులును వేయేల భూతకోటిలో నుండిన యీ ప్రపంచంబును, నగపడుచుండెనా?

గీ॥ ప్రళయసమయమునందునఁ బ్రాణికోటి
నీటఁగలయుచుఁ బోనీకనీటు గాను
వానినెల్లను బూదిగ మేనఁబూసె
మరలిసృష్ట్యాది వదలుచుమనఁగఁ జేసె.

ఇట్టిమహాత్మునిఁ గురుపూజ్యుని, హవిర్భాగపాత్రునిఁ జేయక, నీవొనరించిన సవనంబు సఫలంబగునా? నీకు బుద్ధిఁజెప్పవారింపకుండినను నీభయమున నీకుమాఱుపలుకకయున్నవారు. తండ్రివినీవు కావున నీక్షేమముఁగోరి నేనింతగఁ బలుకుచున్నాను. చిన్నది బుద్ధిఁగఱపునదాయె నేయనెడి యభిమానంబువదలుము. నిజమెఱుంగుము.

దక్షుఁడు:—(కోపమున లేచి.]

మ॥ చెడుగా! చీఁపురుఁగట్ట ఛీ వెడలుమా నేమంబునఁ [illegible] మేనుతో
వెసఁగొంబల్కులుబల్కి తేని నిను నే వేదించి చంపింపఁగా

బడుగా జూచి దెప్పరాఁగాఁగలుగు నీభర్త న్వెసన్ జేరుమా
పడిపొమ్మా యెటనైన శివుఁడటని ల్వన్ బోలదిబ్బందిగన్.

ఓసీ! దుష్టా! సిగ్గుమాలి పిలువబడనిదే నాయొద్దకేల వచ్చితివి? పొమ్ము వెడలి పొమ్ము.

దాక్షాయణి:—దక్షా! మహాపాతకుండవై విధ్వంసుండవు. ఆత్మవధ నాశించువానికి నాశంబు సమీపంబుననుండును. నిరంజనుండును నిర్వికల్పుండును నిర్గుణుండును కళాతీతుండును, సర్వసాక్షియు సర్వవిద్యాధికుండును సర్వజ్ఞుండును బ్రహ్మాది దేవోత్తముండునగు మహామహుని మాహేశ్వరుని మోహితవై తామసుని శిరోజ్వలంది భవముక్తుండై ముక్తిఁగాంచు సభలఁ దూషించి దోషమేల కట్టికొనియుండవు? నీయట్టి పాపిసుతనై దాక్షాయణియను నామంబున నేనుండఁ జాల. కావున నీచేఁగల్పింపఁబడిన నాపాపిశరీరమును నేనిప్పుడే కాల్చివేసెద... ...భర్తవచనంబు తిరస్కరించిన భార్యకు నీగతి నవమానంబు తప్పదను [illegible]

సీ॥ విఘ్నహతిశయముల వక్ష్యాఁగెదువమ్ము,
పుత్రికనై ధరనీను బుట్టనేల!
పుట్టితిఁబోయేల పుట్టువ్రతమని,
సతిఁగాక లోకేశుసతిగనైతి!
సతినైతిఁబో ప్రాణపతిమాటజవదాటి,
తల్లిదండ్రులఁగాంచఁ దలఁపనేల!
తలఁచినదప్పేటీ తలిదండ్రులీరీతి,
తనుజను నవమతిఁ గనిరదేల!
గీ॥ నాథునాజ్ఞదాటి నడచినకతమున
నఘముఁజుట్టుకొని యె నవనినాకు
భువినిభర్తమాటఁ బూజింపనొల్లని

నాతిబ్రతుకుకష్టపడి యిఁక బడుకు.
కావున దాక్షాయణినైనే మరణింతు.

ఉ॥ భూరినిరామయాత్మకుని బూజ్యుని నిత్యుని నిర్గుణున్ దయా
పూరితచిత్తునిన్, భుజగభూషణునిన్, భవభంజనకర్తనున్
పావకనామదీక్షనలిపి, వహ్నినిఁ జొచ్చెద, భాసిజనస్థము
ధారయునీశ్వరుం డెపతిమైనను బ్రాణనటించునట్లుగన్.

(అందఱు హాహాకారములు చేయుచుండ దాక్షాయణి యగ్నిని జొచ్చును.)

బృహస్పతి:—దక్షా! సవనమునకు నాదినుండే యంతరాయంబు లనేకంబులాయెను. శుభకాలంబు మీఱెను. నేటికీకార్యంబు నిలిపి రేపుమరలఁ బ్రారంభింతము.

దక్షుండు:—ఆచార్యులవారూ! అటులనే కానిండు. ఎటులనైన నీ సవనంబు నిరంతరాయంబుగ సలుపవలెను. ఇప్పుడు నిలుపుదము.

[నిష్క్రమింతురు.]

తృతీయరంగము.

కైలాసము.

ఈశ్వరుఁడు - నంది - నారదుఁడు - వీరభద్రుఁడు.

(ఈశ్వరుఁడు ధ్యానమున దీక్షముద్రితుఁడైయుండును. నందికేలు ఫాలమునఁగీలించి భయభక్తుల నిలిచియుండును.)

(నారదుని ప్రవేశము.)

నారద—దితికులశిక్షా, శ్రితజనరక్షా, యతిబలదక్షా, శంకరా,
సురసురనేతా, నతజనదాతా, యతికులత్రాతా, శంకరా,
రతిపతిరూపా, కృతహరిరోపా, సతతకలాపా, శంకరా,
నతపరిపాలా, సుతగుణశీలా, హితపరిపాలా, శంకరా.

(సాష్టాంగవందనంబులు సలిపి.)

శంభో మహాదేవ, శంభో మహాదేవ, శంభో మహాదేవ, గంగాధర
మృత్యుంజయా పాహి, మృత్యుంజయా పాహి, మృత్యుంజయా పాహి,
మృత్యుంజయా
ఆకాశ కేశామరాదీశ పంచ్య త్రిలోకేశ్వరా పాహి, మృత్యుంజయా
ఊహాపథాతీత, మాహానంగయుక్త, మోహాంతకా పాహి, మృత్యుంజయా
గంధేభ చర్మాంగ, సత్తాంగ సంసార, సింధుష్ణవా పాహి మృత్యుంజయా.

(శంకరాచార్యుల వారిది.)

(పునః ప్రణామంబాచరించును.)

ఈశ్వరుఁడు:--కం॥ నారద, జ్ఞానవిశారద,
కారణమది యేమొ నీవు కైలాసంబుఁ
జేరితివి, నీదు రాకను
భూరికతంబుండునొకటి, పూర్తిగఁ జెప్పుమా.

నారదా! నీ రాక కెద్దియో యొక విశేషంబున్నది. అదియేమి?

నారద:— మృత్యుంజయా! జగత్పాలన దక్షుండవు. కాలకాలుండవు. మహాదేవుండవు. కృపాసముద్రుఁడవు. దీనవత్సలుండవు. విశ్వనేతవు విశ్వవ్యాపకుఁడవు. విశ్వాత్మకుఁడవు. ఇట్టి నీకెఱుంగని వార్త ప్రపంచంబునందుండు నా నటనకై మమ్మునడిగెదవు?

ఈశ్వరుఁడు:— నారదా! అటుకాదు. నేను దాక్షాయణీ వియోగంబున నాలోచనాధీనమానసుఁడనై యుంటిని. కావున నేదెద్దియు నెఱుంగనైతిని, నారదా! నీవిపుడెచటనుండి వచ్చితివి.

నారద:— దేవా! దక్షుని యాగశాలనుండి.

ఈశ్వర:--యాగము సాంగోపాంగముగ జరిగినదియా?

నారద:— అది నేఁ డంసపాసముపడినది.

ఈశ్వర:--కారణంబేమి?

నారద:— తమ మఖ క్షేత్రగు దధీచియాక్షేపణ.

ఈశ్వర:— ఆక్షేపించుటకుఁ గారణమేమి?

నారద:— దేవా! మీ మామ దక్షుఁడు నిరీశ్వరయాగంబు సేయ నుద్యుక్తుఁడయ్యెను. దధీచి యాక్షేపించెను. దక్షుఁడు మిమ్ము నేకపర్యాయముల దూషించెను. ఆ దూషణ వినఁజాలక దధీచి లేచిపోయెను.

ఈశ్వర:--పిదపనేమి జరిగెను?

నారద:— పిదప జరిగిన వార్త యఘోరకరమై యున్నది.

ఈశ్వర:--నారదా! ఎటులయినను దాచక యెద్దియు దాచక తెలుపుము.

నారద:— దేవా! దధీచి యాటుత్తమదూషణ వినలేక కినిసి వెళ్లిపోయిన పిదప దాక్షాయణీ మహాదేవి ప్రవేశించెను.

ఈశ్వర:--వచ్చిన పిదప.

నారద:— ఆలోకమాత నచటనెవరును గౌరవింపలేదు. కన్నతల్లి కన్నెత్తి చూడలేదు. అక్కచెల్లెండ్రొక్కరును మాటాడిన నాడక దూరమరిగిరి. పిదపఁ యజ్ఞనాటిక ప్రవేశించెను. కన్నతండ్రి దక్షుఁడు నిన్నకయుండెను. దాక్షాయణి పేసని ఒకసారి నాక్షేపించెను. దక్షుండు మరల మిమ్ము నేకవిధముల దూషింపసాగెను. ఆ దూషణలకు దాక్షాయణి సమాధానంబులు నుడివెను. దక్షుఁడు [illegible] యుచ్చావచ దూషణాలకుఁ బ్రారంభింప [illegible] జాలక ....

ఈశ్వర:— ఏమాయెను?

నారద:— మహేశ్వరా! ఆమాట నేను నోటను పలుకఁజాలను.

ఈశ్వర:— నారదా! అదియేమి తెలుపుము నైశ్యమ్మె తెలుపుము.

నారద:— భూతేశా! ఏమని తెలుపుదును.

ఈ॥ ఏమని తెల్పనో నీను జగదీశ్వర యచ్చటివార్త ఘోరమూ
తామసవృత్తి నాఖిలుఁడు దక్షుఁడు, హేయముగాను మిమ్ము - నే

భూమిలోనింద సేయనది యీశ్వరి స్త్రీపర దక్షపుత్రినై
భామినినుండఁజాలనని ఘోరునఁజొచ్చెను చిచ్చులోపలన్.

ఈశ్వరుఁడు:— ఏమీ! ఏమీ! దాక్షాయణి చిచ్చుఁజొచ్చెనా? అయ్యో! నేఁబోవలదని యెంతయొత్తిచెప్పినను వినదయ్యెను. అకటకటా! కొందువినములయీయోగ మునకే నేగ్రహించితిని. ఇఁక శాశ్వతవియోగంబు సైఁపఁగలనా? ఇఁక నే సన్యాసినయ్యై తపంబొనర్చెద. ఇంతటి విపత్తునకు కారణంబౌ ఖలుఁడు దక్షుఁడుగదా; వానిఁబంపుసంతవరకు నే వదలను. (నారదునిఁజూచి) నారదా! సిద్ధపడ్డను.

(నారదుఁడు నిష్క్రమించును.)

నంది:— దేవా! సెలవిప్పుడేపోయి యా దక్షునియజ్ఞంబు ధ్వంసంబుసేసి వానిఁబట్టి తెత్తునా?

ఈశ్వర:— భక్తాగ్రేసరా! నీకావనిలేదు. నే నిపుడే వీరభద్రుని రప్పించెద.

(నిప్పులురాల నేత్రంబులుండయుండు వీరభద్రుండు నిలుచును.)

వీరభ:— తండ్రీ! వందనంబులర్పించెద. పిలిపించిన కారణంబేమి?

ఈశ్వర:— … ఖండనాపరతభద్రా, వీరభద్రా! యిటన్ … దక్షుముఖమున్ ధ్వంసంబుఁగావించి, మీ … యున్న వానిశిరమున్ దర్పంబునన్ ద్రుంపుమా … సంతోషమ్మునున్ గాంచుమా.

… మద్వ్యతిరిక్తంబుగ దక్షుండు సమస్తామరులఁ దనసవనంబునఁ బూజించి నన్ను నిందించుచున్నవాఁడు. నీవచ్చటికేగి మదంశంబగు సైన్యంబుల గుము. ఇప్పుడే నీ సురసహితంబుగఁ గ్రతుభంగంబుసేసి దక్షశిరఃఖండనంబొనర్చి రమ్ము. వాఁడు శరణాగతుఁడని నేను వచ్చి రక్షించెద.

వీరభ:— తండ్రీ! అచ్చటనున్న సురమునివారములెల్లఁ బట్టితెత్తునా?

ఈశ్వర:— వలదు! అదక్షునిభయమున వారచటనిలిచినవారు. కావున వారి నేమియు

వీరభ:— తండ్రీ! యాజ్ఞయిచ్చినఁ బోయివచ్చెద.

ఈశ్వర:— పోయిరమ్ము. (వీరభద్రుని నిష్క్రమణము.)

దాక్షాయణీ వియోగమ్ము నేను చిరకాలంబు సైఁపఁజాలను. నేను హిమశైలంబునఁ దపం బాచరించెద.

(నిష్క్రమణము.)

చతుర్థరంగము.

దక్షుని యజ్ఞశాల.

పా:- బ్రహ్మ - నారద - బృహస్పతి - ఇంద్రాదులు - వీరభద్రుఁడు.

వీరభ:- ఉ॥ పరాత్పరున్ నిరంజనుని, భావమందు నీశ్వరున్
నిరాకరించెఁ బాపి యెవఁడు, నీతిహీనుఁడగుచు, నా
దురాశయుండు నాత్మునిపుడు, ద్రుంచివైతు వైరమే
నిరీశ యాగమహా నెసలుప, నీచవృత్తిఁ బూనుచున్.

(అనుచు గంభీరధ్వని సేయును.)

బృహ:— దక్షా! నేఁడును మనము సవనము ప్రారంభించినది త్ర్యక్ష కాలమనితోఁచెడు.

దక్షుఁడు:— ఆచార్యులవారూ! మీరు భయపడక కార్యంబు నలుపుఁడు. (వీరభద్రుఁజూచి)

వీరభ:— ఓరీ! పాపురుపోతా! శివనిందకుని నిర్లక్ష్యముగ నడిగెదవా?

కం॥ త్ర్యక్షుని సుతుఁడను ఘటకుఁడను
నక్షరుఁ బ్రేతవాధికారు నాజ్ఞను లోకో
శిక్షింపఁగవచ్చితిని ను
దక్షా తెలిసితివె నాయుదంతం బెల్లన్.

దక్షుఁడు:— (బృహస్పతిఁజూచి) ఆచార్యులవారూ! ఆ కాముఁడు మమ్ముఁ జెఱపఁగవచ్చినట్టి బృహద్ఘటములఁ బిశాచములఁ బంపుచున్నవాఁడు. ఇట్టివారిని లక్ష్యపెట్టక మీరు కార్యము నలుపుఁడి.

బృహస్పతి:— (స్వగ) ఈదిక్కు నీకాపమి. అదిక్కు కొండగొయ్యి. నాకుసంకటము వచ్చె. (దక్షునిఁజూచి) మంచిదంటి. ఆచమనము సేయుండి.

వీరభ:—[రథసముగంబోయి యా ధనుఃపాత్రను బాలతెచ్చి బృహస్పతినిఁ బట్టి యీడ్చును.]

బృహ:—దక్షా! ఈ భూతే మహేశమైన్నతోడనె సంకల్పములకు వికల్పములవచ్చి, నేను వెడలవలసివచ్చెను. నామెడ నొక్కివట్టెను నేనుండఁజాల. వెడలెద.

వీరభ:—ఓరీబృహస్పతీ! ఇది వ్యాకరణము కాదు! వ్యాకీర్ణము! నిలువుము చటు. (దక్షునిఁజూచి) ఓరీ! దక్షా! క్రతువునహవిర్భాగంబు వారునకునర్పించెదవా? యర్పించవా?

దక్షు:—ఓరీ! పిశాచమా!

ఉ॥ తామసవృత్తిఁబూని భువిఁదారుచు భూతగణాధిపత్యముఁ
నేమముగాను సల్పునవిసీతుఁ నీకు శ్మశానవాసునిక్
నేమముగా భజింతునెటు సిగ్గతి! శ్రీశవిరించులుండఁగ
యేమివిచారముష్టి, వడి నేగుము వచ్చినదారిఁబట్టుచుక్.

ఏమిటిమాటలివి? పిశాచాధీశుఁడై శ్మశానాధికారంబు సలుపుచు నిత్యదరిద్రుఁడగు శివునకునిమాట యిట్టిభక్తిమ్మయందెత్తరు. ఇచట నీవు నిలువకు. వచ్చినదారిఁబట్టుకొనిపొమ్ము. నీమాటలు నాసరకుఁజెల్లవు.

వీరభ:—ఓరీ! పొగరుపోతా! విచ్చలవిడి మాటలాడకు. హెచ్చరిక. (హరి విరించి సురేశులఁజూచి) హరి విరించి సురేశులారా! ఈ గర్వాంధుఁడు దక్షుఁడాడు ప్రల్లదంబులు మీరువినియును సహించి నిలిచినారుగదా! మీకవినమ్మతియు లేదా?

హరి:—(విరించి సురేశులఁజూచి) ధాతా! ఇంద్రా! మనకేల యీ న్యాయనిష్ఠురము. కూడి పోదము. ఎవరెటుపోదయి పోయిన మాకువచ్చునదేమి?

వీర:—(వారినెల్లరంబిగపట్టి) ఓరీ! దక్షా! ఈశ్వరాంశంబగు హరిశంభు నీయునకిచ్చెదవా? ఈశ్వరుని ధిక్కరించెదవా?

దక్ష:—ఓరీమదాంధా! నేనీయను. ఆ నీచునిపేరు నే నుచ్చరింపను.

వీర:—(రూక్షేక్షణముల గనుచు) ఓరీగర్వాంధా! ఈక్రతుధ్వంసంబొనర్చి నీమస్తకంబుఁ గత్తరించెద. (అనుచుఁ సవనవస్తువులెల్లఁ జెల్లాచెదురుగఁ బారవైచి దక్షుని మస్తకము ద్రుంప నేలఁగెడపును.)

(అవనికపతనము.)

(నిష్క్రమము.)

గిరిజాకల్యాణ నాటకము.

తృతీయాంకము - ప్రథమరంగము.

అరణ్యము.

ఇంద్ర - అగ్ని - యమ - నైరృతి - వరుణ - వాయవ్య - కుబేర - బృహస్పతి.

అనుబంధము 12.

ఇంద్రుఁడు:—దిక్పాలవరులారా! మనయాచార్యులవారు విధాతవద్దికిఁ బోయివచ్చినపనియేమయినది విచారించెద. ఆ క్రూర తారకాసురాదులెటఁ జూచిన నెచట నగపడుచుందురు. మనకార్యాలోచన వారువినిరేని మముఁ బట్టికొనిపోయి కారాగృహబద్ధులఁ జేయుదురు. వారిదౌష్ట్యము బలమాయెను. నాయభ్రపులన్నియు యిన్నిదినంబులీ యరణ్యవాసము సేయుచున్నారము. కావున మీరు నలుదిక్కులు గావలియుండి రాక్షసులెవరయినను వచ్చినచో నాకుఁదెలుపుడి.

(దిక్పాలకులెల్ల నెల్లదిక్కులఁ గావలియుందురు.)

ఆచార్యులవారూ! విధాతవద్దికిఁ బోయియుంటిరికదా? ఏమిజరిగెను.

బృహస్పతి:—అమరేశా! ఆ క్రూర రాత్రించరుల నాశనము, తనవలనఁ గాదనియును రమాధవునివల్లను గాఁజాలదనియును శివతేజంబొకటితప్ప మిగతవారిచేత నా రాత్రించరులు దుస్సాధ్యులనియును బలికెను.

ఇంద్రుడు:—అబులైన మనకీయరణ్యవాసంబే గతియాయెను.

బృహ:—అటుకానటుల నొకయుపాయంబు ధాతమనకు దారిగఁజూపినాడు.

ఇంద్రు:—ఆచార్యులవారూ! అదియేమి?

బృహ:—ఈశ్వరుని తేజంబుద్భవింపఁ జేయవలెను.

ఇంద్రు:—అదియెటుల సమకూడును. మునయవివేకములన దాక్షాయణి చిచ్చుఁబొచ్చెను. మహేశ్వరుఁడు మనపైఁగినిసికాఁబోలు ఘోరతపంబొనర్చుచు హిమశైలంబుఁజేరెను.

బృహ:— ఆ శాక్తేయతి పర్వతరాజసుతయై పార్వతీనామంబునం బెఱుఁగుచున్నదఁట. ఏటుఁ నైన వారిరువురికి నన్యోన్యానురాగంబుఁ గల్పించి వివాహంబొనర్చినచో నసురనాశకరుఁడగు కుమారుఁ డుద్భవించునఁట.

ఇంద్రుఁడు:— అటులయిన మకూరును. త్రినేత్రుఁడును వేఁచని యీశ్వరుఁడు మోహి తుఁడైనను మముఁ జూడఁడుగదా!

బృహస్పతి:— అటుకాదు. అది మనవలనగునపని కాదు. అతివినయగుణుఁడు యతులనైస్వ కవచంబుఁ గొంపి, యతివల పాపసేఁ కుఁజేయు నతనుఁడు భూతేశుని తపంబు చెఱిచినచో పార్వతినిచ్చి పరిణయం బొనర్పుమని మనము పర్వతరాజుని వేఁడికొననగును.

ఇంద్రుఁడు:— ఇదిమంచి దొత్తుగద. మదనునిప్పుడే పిలిపించి యీ దేవతాకార్యంబున నియోగించెద. మనమిపుడు వెళ్లి యచటనెట దాఁగియుందము. పోవుదము.

[నిష్క్రమింతురు.]

ద్వి తీ య రం గ ము.

అ ర ణ్య ము.

ఇంద్రుఁడు - మన్మథుఁడు.

అ ను బం ధ ము 13.

ఇంద్రుఁడు:— నెచ్చెలీ! తారకాసురాదులవలన మకుఁగలిగిన హింస, సవిస్తరంబుగ నీకు నెఱిఁగించితినిగదా? అయ్యో! తీరువునకు నారియల ననునది సార్థక మయ్యెను. హరివిరించి సురాదుల మనములెల్ల నపుంసకములయ్యెను. వానికి వెలచి

కం॥ హరియొల్లఁడు సిరిఁగూడఁగ
సరసిజగర్భుండు, వాణిసరసకుఁజనఁడా
తరుణిశచిఁగూడ నేనుఁగా
సరస, యోచె, నపుంసకములు మనములు జూడన్.

మన్మథా! అ, తారకాసురుఁడెప్పుడువచ్చి పైఁబడునోయని, మనస్సులు నపుంసకమైనవి సార్థకముగ, మా మనములెల్ల నపుంసకములయ్యెను. ఇన్నిదినములిటులుండ నగును. ప్రకృతి పురుషసంయోగంబు లేమి సృష్టి నిలిచిపోవునుగదా?

మన్మథుఁడు:— అమరేశా! సృష్టికార్యంబు నిలిచిపోవునని యీ నీభయము.

ఇంద్రుఁడు:— నెచ్చెలీ.

సీ॥ అతనుశాపమ్మున నతనుకేళిని ధాత
సుతఁజేరఁగాదె సమ్మతమటంచు!
యతిని యతిని నున్న యతులెల్లధృతివీడి
రతికిఁనై మోహించి సతినిఁగనరె?
పతిహితవ్రతబృంద సతిహిత జనచౌర్య
హితవృత్తి మాఁగి కూడె నతులఁగాదె
హంతవిహుఁడప్పతి నతులలో రతికేళి
మతినిఁ గోరుచుఁగాదె వ్రతము సలిపె?

గీ॥ అతిశయములేల సేనహల్యాను గతిని
సితకరుఁడు ద్రోహియై గురుసతిని రతిని
మతినిఁ బూసినవెల్ల నీమహితబాణ
హతులఁ గుచుఁగాదె నెచ్చెలీ! హితము గనుము.

మన్మథుఁడు:— ఇంద్రా! పిలిపించిన కార్యంబొకటి తెల్పక మిగతవార్తలెన్నరయ తెలిపెదవు? నాయెదుట నీకీ సంకోచము.

చం॥ పరమపతివ్రతామణుల బాధలఁ బెట్టుచుఁ బట్టితెమ్మనన్
త్వరితముగాను దెచ్చెదను తాపసులెవ్వరుఁగాని నీపదం
బరసితపంబు సల్ప వడినాతతపుష్పశరాలి వారినిన్
గుసుమశరాహవారిధినిఁ గ్రుంగఁగఁ జేసెదనమ్ము మామకీ.

నెచ్చెలీ! నీ కంతయు దెలుపుదును. ఉన్న వార్తం దెలుపుము.

ఇంద్రుడు:—మిత్రమా! నే జెప్పిన మిత్రులు నాకిరువురు గలరు. వారు సదా నన్ను గాపా డుచుందురు.

మన్మథుడు:—వారెవరు?

ఇంద్రుడు:—అతికఠినతపమొనర్చి, కఠినాశయులగు శత్రువులను ఖండించు శక్తి గలిగి యుండువారగు నాకర భూషణముగ నుండు వజ్రమొకటి అతికోమలములగు పుష్పాయుధములచే యువతీయువకుల మానసంబులు జీల్చి, నా పదవికి జ్యోతి గలుగ జేయుచుండు వాడవు నీ వొకడవు. మీ యిరువురు మిత్రులనుండి నేను సకల భోగముల ననుభవించుచున్నాను.

మన్మథుడు:—ఇంద్రా! ఈ చొప్పున పలుకు. కర్తవ్యకార్యంబుం దెలుపుమని నేనన్ని విధములు నిన్నడిగినను మరల నీ యుపచారపు మాటల నాకు సిగ్గుపుట్టించెద వేల?

ఇంద్రుడు:—మన్మథా! ఉన్న యథార్థంబు నీకుం దెలుపక మఱి యొరికిం దెలుపగలను? నెచ్చెలీ! సకలదిక్పాలురకు వనవాసంబు తప్పనిదాయెం గదా? సమాధి చేరినను శని వదలదనినట్లు, వనవాసము సేయుచున్నను దారకాసురుని బాధ విడువకున్నది. ఏకాలంబున వచ్చి యమదండన విధించునోయని నోట నువ్వుగింజలు వేసికొని సహించుచుంటిమి బడియున్నారము.

మన్మ:—మిత్రమా! ఈ యాపదం దొలగించు నుపాయంబెద్దియును లేదా?

ఇంద్రు:—మదనా! బృహస్పత్యాచార్యులవారు నిన్నటి దినంబున బ్రహ్మలోకమునకుం బోయి బ్రహ్మతో నాలోచింప, హరుని తేజంబుం గాల్చిన మూర్తి యా దానవుల ప్రాణంబుల నపహరింప నోపుననిపలికెనట.

మన్మ:—మిత్రమా! కైలాసంబునకుం జని హరునిం బ్రార్థించిన మేలగును గదా?

ఇంద్రు:—మన్మథా! మా, యుపకృతిచే దాక్షాయణి దక్షునవమానంబునను బడిసిన గాన, తద్వియోగంబున నీశ్వరుండు నిశ్చలచిత్తుడై హిమాద్రి శిఖరమున దపంబున్నవాడు. దాక్షాయణి పర్వతరాజపుత్రియై పార్వతీ నామంబున నీశ్వరుని వరునిగంగోరి యతనిని ధ్యానించుచు దపంబుం జేయుచున్నది. వారిరువురి సంయోగంబునం గదా హరుతేజంబుద్భవించును?

మన్మ:—ఇంతకు నే జేయందగిన పనియేమియున్నది?

ఇంద్ర:—మిత్రమా! దానిని నన్నడుగవలెనా?

కం॥ గురుతరసుమబాణంబుల

హరుధైర్యముగల్చి వేడ్క హైమవతి సేతికో

బరిణయమగునటు సేయుము

సురబాధలడంచి భూరిశుభములనిమ్మా.

మిత్రమా! నగరాజసై దాఘనితాంత తాపమార్ప మేఘానర్గళ ధారావళికిం గలశక్తి గండూషతోయంబునకుం గలుగునా? ధీరులమనస్తాపంబార్ప మహాసుమనసా ళికంబోపునుగాని తదితరులకు సాధ్యమా! ఆ హరునిం దపంబార్ప స్మరుండవగు నీవోపు దువు. ఇతరులవశముగాదు. విషమాంబకుండతడు. నీవును విషమాంబకుండవు. కావున నీవిది దేవతాకార్యంబని తలంచి, యెటులైన నాహరునిం జపలచిత్తునిం జేయుము.

మన్మథుడు:—మిత్రమా! ఆ జగజ్జనకుని, సంపూర్ణానుగ్రహమునం గదా, నేను సమస్త జగములు జయించుచున్నాను. నేనతనికి స్వామిద్రోహినగుదు నేని, నగ్గియందు గుగ్గిలము భంగి, నేత్రానలంబున నను భస్మంబు సేయండా? ఆ పంచవదనునిపై, నా సుమబాణపంచకంబు సాగునా? ఏల నాకుం గర్ణమంత్రము పదేశింపం జూచెదవు? తారకాసురుని బాధలకు వెఱచికదా నీవు హరునిం జెనకుమని నాకు బోధించెదవు? ఆ యసురుండే యెల్లకాలంబు మదితలవలలోం జిక్కి మోహ పరవశుండై పంచాయుధప్రపంచంబున్న మునిఁగి యితర ప్రపంచంబు మఱచుచుఁ గొనరించెద.

ఇంద్రుడు:—నెచ్చెలీ! దేవకార్యంబు సేయనోపననుట సమంజసముగాదు. లోకోప కారకవ్యాపారమునమున్న నేకులు తమశరీరంబైన సరకుసేయక త్యజిం పరే? వారు కీర్తిశరీరులై ప్రసిద్ధికెక్కరా?

సీ॥ కులిశముంగోల్పోయి కోరదధీచితా,

నిచ్చెనునాకువెన్నెముక, కాదె?

పిశితంబుఁ గోరిన పిచ్చుక మొరవిని,
ఇచ్చెనుశిబి మేని యెరను కాదె?
కవచకుండలములఁ గాంక్షింపనాకవి,
యిచ్చెనుకర్ణుఁడు, మెచ్చుఁగాదె?
వటువయికుటిలత వామనుఁడడిగిన,
యిచ్చెనుబలిరాజ్య మెల్లఁగాదె?

గీ॥ త్రిజగరక్షణమునకునై తెగువఁబూని
కాయమునునైననిచ్చిరి కాదెఘనులు
కాన నీవును దేవతాకార్యకర్త
వగుచు, సుమబాణ! రక్షింపుమయ్యమమ్ము.

మన్మథా! ఇదినీకు తప్పనిపని. నాకుఁగాను జేయవలెను. చేయకతప్పదు. నీ చేతులుబట్టికొని వేఁడికొనియెద.

మన్మథు:—[స్వగత] ఇంతటి దేవేంద్రుఁడు వేఁడికొనుచుండఁ దిరస్కరించుట ఘనతకాదు. నాకీపని యొనర్చుటచేఁ గలుగునష్టమెద్ది? ఆ పరమాత్ముఁడు నన్ను భస్మంబుసేయుననికదా? జగత్కర్తచేఁ జచ్చుటకంటెను పుణ్యగతి వేఱొకటికలదా? ఇప్పనినొనర్చెద. [ఇంద్రునిఁజూచి ప్రకాశముగ.]

ఉ॥ నెమ్మదినుండుమా యింకను నిర్జరవల్లభ! నీకుఁగాను నే
నిప్పుడె హైమనగంబుఁజేరి యాతతనిష్ఠనడంచి లోకముల్
సమ్మదమందఁజేయుదును, శర్వుఁడుమాసతిఁగూడంగా వివా
హమ్ము నొనర్తు, నేనిపుడె హైమనగంబునుఁ జేరఁబోయెదన్.

మిత్రమా! సెలవిచ్చిననేఁబోయి హైమనగంబుఁజేరి కార్యంబు సాధించుకొనివచ్చెద.

అనుబంధము 14.

ఇంద్రుఁ:—నెచ్చెలీ! ఇదికదా సువ్యాద్భావను. రమ్ము పోవుదము.

[నిష్క్రమము]

తృతీయరంగము.

రతి - మన్మథుఁడు.

రతి:-చం॥ అమరవరుండ దేల నొకో యంగజునిన్ బిలిపించె వేఁగ; నా
రమణుఁడుపోయెనంతట నె; రాదువియోగముసైఁపనాకయో
భ్రమరముపుష్పసారమతి భవ్యముగాఁగొనురీతిఁ, బ్రీతినిన్
సుమశరుఁడల్లనాకదరచుంబన సౌఖ్యము నెన్నఁడిచ్చునో.

అయ్యో! మోహనాంగుఁడు పోయి నాలుగుదినములాయెఁగదా? ఈ నాల్గుదినములు నాకు నాలుగు బ్రహ్మకల్పములాయెను. నారమణుని వియోగ మొకగడియ యైనను సైఁచనోపని నేనిన్ని దినములు మనియుంట, నతఁడపుడో యిప్పుడో వచ్చునని యాశతోనేకదా? ఆ, యాశాలతాంతము నైనను వాడఁజొచ్చెను. ఎపుడుపడిపో వునో? సౌఖ్యంబులరీతిఁ బుష్పామోదములగతిఁ బరస్పరాను రాగబద్ధులమై; వియోగవిచారంబెట్టిదియోయని తెలియకయుంటిమికదా? నాపాలిటి మందగ్రహముగ నా యమరేశుండేల యున్నవాఁడో?........నావతిరాక యాలసించె నేల.

అనుబంధము 15.

నిశ్చలమతులగు యతులతపోభంగమొనర్ప నిర్జరేంద్రుఁడు నారమణుని నియోగించియుండునా? ఉండును. రాత్రించరులచేఁ బీడితులగు వారల పాలి మృత్యువుగదా యింద్రుఁడు? తపమొనర్చువారినిఁజూచినఁ దనవిభవమెల్లఁ గొల్లఁగొట్టుకొని పోవువారిం బలెఁ జూచుచు......అటులయుండునా? కాదేని స్వర్గముననున్న సురస్త్రీలు నా మోహనాంగుని ముద్దుమోముఁజూచి, మోహించి మరులుఁగొని పైఁబడి, తమవలలలో వేసికొనిరో? ఇటులుండునా? ఏమియుఁ దెలియకయున్నది. ఏమియుఁ దోఁచకయున్నది. ఏమిసేయుదు? అడుదానను నేను. ఎప్పుడప్పు హెచ్చు నేనేమిసేయఁగలను? మగవాఁడు, కృపదప్పి నేని నానిఁబట్టికొని వెన్నంటికాచికొనియుండుట కాంతలకు సాధ్యమా?

కం॥ తెలిచవిమరగిన పురుషులఁ
గులకామినులాఁక పెట్టఁగోరఁగరారే?
తెలిస్రాఁతయొ తమదుష్కృత
ఫలమనుచునొ; మనముఁగట్టిపరచుకొనవలెన్.

నేనేమిసేయఁగలను? (ఆలోచించుచు దీనవదనయై కూర్చుండియుండును.)

(మన్మథుని ప్రవేశము.)

అనుబంధము 16.

మన్మథుఁడు:—(స్వగ) ఏమిది! నా మోహనాంగి, రతి, యాలోచనాధీనమానసయై, చింతించుచు, నేనువచ్చినను ననుఁజూడక కూర్చున్నది? నేను తన్నువదలి చాలాకాలము పోయితినని కోపమూనినదికాఁబోలు? మంచిది సమీపించి పలుకరించెద. (ప్రకాశముగ) ప్రాణప్రియా! మోహనాంగీ! ఏమిదియచ్చెదవు నేను సరసఁజేరినను బలుకరింపవు? (రతి మోముద్రిప్పుకొని కూర్చుండును) ప్రాణేశ్వరీ! ఏమి, మోముద్రిప్పితివి? నిన్నువదలి పెద్దకాలము తడసితినని కోపమా? నీవు మానమూనుట నాప్రాణము పోవుటయేకదా! ఇటు వాదిక్కు మరల్పుము. (అనుచు మోముఁబట్టుకొనిత్రిప్ప, రతి మరల ముఖము ప్రక్కకుఁద్రిప్పికొనును) జీవితేశ్వరీ! ఇంతకఁ గినియఁ గారణంబేమి? ఇఁక నీమానమునకు సెలవిమ్ము. ఒకమాటాడుముచాలు.

రతి:—పొమ్ము.

మన్మ:—ప్రాణమా! పొమ్మనుటయొకమాటయా! మఱియొక ముద్దుపల్కు పల్కుము. మానసా మోదముఁగల్పింపుము. నిన్నువేడికొనియెద.

రతి:—వెడలుము.

మన్మ:—మోహనాంగీ! "పొమ్ము. వెడలుము" అనునవి ముద్దుమాటలా? వలదికనుక! రెండుమాటలాడి నాకు ముదంబుఁగూర్పుము. బలిమాలెద.

రతి:—ఇచ్చట నిల్వకుము.

మన్మ:—ప్రాణప్రియా! నేఁగోరినరీతి రెండుమాటలాడితివికాని నామానసంబునకు

ముదంబొనఁగూర్పవైతివి. నావైననా నీకింతకోపము? నే, నీకేయపరాధంబు సేయను. ఒకవేళ నా యొనర్చినది తప్పని నీమదోధియుండెనేని యిదిగో, నీనునుపదములపై నాకఱోత్తమాంగంబుఁజేర్ప సిద్ధుఁడుగనున్నాను. (కాలు బట్టుకొనును.)

నాతీ! నీసుమనమ కోమలపదము నాకఠినదేహమంటి నొప్పిబట్టెనేమో.

—కం॥ సుమసమ మగునీపదములు
రమణీనాకఠినమేను రాచినకతనన్
శ్రమమందెనెమొ యోర్తైన
క్షమియింపుమునన్ను కాంతరో గసుమ.

రతి:—స్వర్గమున సురస్త్రీలున్నవాగు. వారి పాదములమీఁదబడుము. నీకు మూటకట్టి తలపైనెత్తుదురు! నాపదములపైఁబడ నేలయత్నించెదవు? నేను నిర్భాగ్యను. నీకేమివ్వఁగలను?

అనుబంధము 17.

మన్మ:—హా! హా! ఇదియా నీ కోపమునకుఁ గారణము? చెలీ! ఆ స్వర్గస్త్రీలు నీకాలుగోరైనను బోలఁగలరా! నీ సౌందర్య లావణ్య తారుణ్య హావ భావ విలాస విభ్రమములుఁజూచిన నాకన్న గవ యా యునిమిషాంగలఁజూడఁ గోరుదునా?

సీ॥ శశిరేఖయందమా, శశిరేఖనీరుచి
ఫాలతలంబైనఁ బోలలేదు
హరిణీసరోజాక్షియందమా హరిణి నీ
కనుఁగవకాంతియుఁగనఁగలేదు
రంభయఁటందమా, రంభ నీరంభోరు
స్సారకాంతికిని నీహపలోన

తారయుఁ జందమా, తార నీను గాలి
గోరైనఁబోలఁగఁ దారుమింట.

సీ॥ అలతిలోత్తమ నీనాసచెలువుఁబోల
గానుఁగనుఁజిక్కి రాపిడిఁగాంచుఁగనుమ
యచ్చరాంగనలంద మేమందమబల
సుధనువిడి, యెంతజడుఁడైన, సుద్దఁదినునె?

నారీ! నామాటలునమ్ముము. నేనట్టి తుచ్ఛసుఖములఁ గోరువాఁడనుకాను. ఇదిగో నీ కెంపుచెక్కుటద్దములపైఁ గేలిడి బాసఁజేసెద. అదిచాలదేని నీ యధరామృతము గ్రోలి బాసఁజేసెద. అదియుఁజాలదేని నీపయోధరములంటి బాసఁజేసెద. అదియుఁజాలదేని నీ పాదములంటి బాసఁజేసెద. (అనుచుఁ బాదములంటఁబోవును.)

రతి:—చాలు చాలు నాపాపములింతకుఁ. పూర్వజన్మమున నేనెన్ని పాపములొనరించితినో యిప్పుడు నేను నీ వియోగదుఃఖమనుభవించితిని. మరల నీచే బాదములంటించికొనిన పాపమునకుఁ బోఁగలనా? అంతటిధూర్తను గాను.

అనుబంధము 18.

"గతస్యశోచనానాస్తి" యనియున్నది. మదనా! అమరవరుఁడేల నిన్నుఁ బిలిపించెను?

మదన.—మోహనాంగీ! ఏమోయించుక కార్యముండి పిలిపించియుండెను.

రతి:—నాథా! ఇంచుక కార్యమునకు నీవిన్ని దినములు నిలువవలసివచ్చెనా? నే నమ్మను. అదియేమో మహత్కారణమయియుండును. మిగతవిషయములబలెనే, నీవీ విషయంబు సైతము నానుండి దాఁచుచున్నావు.

మన్మ:—మోహనాంగీ! అటుకాదు. రహస్యకార్యాలోచన లొకచోటఁబడినచో నది యేమిచిత్రమో లోకులెల్లఱెఱిందురు. కావున రహస్యంబు వెలివేయుట పురుషధర్మము కాదు.

రతి:—ప్రాణకాంతా! రహస్యమని పేరిడినతోడనే, దానినిఁ దెలియునంతవఱకు నూనుట స్త్రీస్వభావముకాదు.

మన్మ:—ప్రాణప్రియా! ఈ విరుద్ధధర్మంబుల నెటు సమన్వయింపవలెను?

రతి:—నాథా! సమన్వయించు మార్గమొకటేమి. ఎవరికిని దెలుపనటుల నాతో బాస చేయించి రహస్యంబు నాకుఁ దెలుపుట.

అనుబంధము 19.

మన్మ:—మోహనాంగీ! ఆడువారినోట మాటనిలువదుగదా! నీటిలో నూనెఁబోలెఁ పైకుబుకుచుండును.

రతి:—ప్రాణేశ్వరా! అటుచేయను. పాతరలోని గింజలఁబోలె లోగానే దాఁచికొనియుండెదను.

మన్మ:—మానినీ! మాటకుమాట కుదుర్పనీవు జాణవని నాకుఁ దెలుసును.

రతి:—నాథా! నేను జాణనుగావుననే నాకుఁ దెలిపిన రహస్యము వెలివడదు.

మన్మ:—నీవునన్ను వదలవని నాకుఁ దెలుసును. ఆ రహస్యమును దెలిపెదను విను. త్రిజగంబులకును దారకాసురునిబాధ యగ్గలంబైనదట.

రతి:—ఉండనగు! వానినుండి మనకేబాధయు లేదుకాదా?

మన్మ:—స్త్రీ విషయానుభవరక్తులగువారు మము బాధించినఁగనియేమి?
వాని బాధల నివారింప, వారుతేజమోపునట.

రతి:—నిజము. ఆ జగత్కర్తతేజము సామాన్యమా?

మన్మ:—శంకరుఁడు దాక్షాయణీవియోగంబు సైఁపనోపక కైలాసంబునఁ దపంబు సేయుచున్నవాఁడట.

రతి:—ప్రాణప్రియా! వియోగంబు సత్పురుషుఁడోపునా? సర్వేశ్వరునివదలి లోకజనని యెచటికిఁబోయెను?

మన్మ:—తనతండ్రి దక్షుఁడు, నిరీశయాగంబొనర్చుచు, శివదూషణసేయుచుండ దాక్షాయణి తనపతి నిందసైఁపఁజాలక సవనాగ్నిలోఁ బడిపోయెనట.

రతి:—అయ్యో! ఆ సర్వమంగళకు నెంతవిపత్తు సంభవిల్లెను.

మన్మథ:—దాక్షాయణి పర్వతరాజపుత్రియై పార్వతీనామమునఁ బ్రసిద్ధిఁగని పరమేశ్వరుఁడే తనపతి కావలెనని, తపంబు సేయుచున్నదట.

రతి:—ఉత్తమస్త్రీ లక్షణమదియకదా!

మన్మ:—నేఁబోయి జగదీశుని, నిశ్చలయోగంబుమాన్పి, పార్వతీ సంయోగంబునకు మార్గంబుసేయవలెనని యమరేశుఁడు వేఁడికొనెను.

రతి:—ఏమీ! నిటిలాక్షుని పటుతపంబున కంతరాయంబుఁ గల్పింపవలెనా! అదిసాధ్యమా! దానికిబదులేమిపలికితిరి.

మన్మ:—ప్రారంభమున నే నియ్యకొననైతిని. విబుధేశుని వేఁడికోలు బలమాయెను. దేవేంద్రుని చెలిమికి విరుద్ధమగునని యెట్టకేలకు నేనియ్యకొంటిని.

రతి:—ఏమీ! ఏమీ! ప్రాణేశా! ఏమిపలికితివి? సర్వేశ్వరు నెదిరింపఁదలఁచితివియా? అగ్గిలోదుముక యత్నించితివియా? సింహముఁ జేటఁ బూనితివియా? తండ్రిపై విరుద్ధమెంచితివియా?

మన్మ:—మోహనాంగీ! ఏమిసేయుదును? బలారిబలవంతపెట్టెను.

రతి:—ఆ, బళారి, మనములోనె, నీపైఁజలము సాధించుచున్నవాఁడు. నీవు స్వర్గమునకుఁ బోయినపుడచటి సుందరాంగులు తన్నుఁజూడక అనిమిషులై నిన్నె జూచుచుందురనెడి యసూయత నాయమరేశుని దేహమెల్ల నిండినది. ఎల్లకాలము నీ యంత్యమతఁడు గోరుచుండును. అతనిమాటలు సరకుసేయకుము —

మన్మథుఁ:—నాతీ! అటుకాదు. ఇది దేవతాకార్యము. సర్వలోకోపకారమగు కార్యము, కావుననే నేనాలోచించి సమ్మతించితిని.

రతి:—నాథా! నీవేమి యెంతగ నాలోచించినను సిద్ధాంతీకరించిన ఫలితార్థమేమో చెడుగు. పరమేశ్వరునిపై నీవుఱుకుట శిఖిశిఖలపై మిడుతయుఱుకుటకాదె? నాథావలదు. ఇకార్యంబువలదు.

మన్మ:—నాతీ! నేను మాటతప్పుటకురాదు.

రతి:—నాథా! సర్వజ్ఞుఁడును సర్వకర్తయు సర్వగురుండునునగు శర్వుని నీవుగర్వమున శరవ్యుఁజేయఁ బ్రమాదంబగును. నమ్ముము.

మన్మ:—సతీ! నేవలదనిన, దేవతలు నను శపింతురు.

రతి:—నాథా! సురశాపంబున కవధికలదు. శివశాపంబునవధి లేదు. అదియమోఘంబు.

మన్మ:—రతీ! శాపతప్తుఁడనై నే బ్రదుకఁజాలను. సతీపతుల సంయోగకారకుఁడగుటకుఁగదా నే జన్మమెత్తినది.

రతి:—నాథా! నీశక్తి లోకసామాన్యులందు ఫలించునుగాని జగజ్జనకునియెడ ఫలించునా? ప్రాణేశ్వరా! బలాబలంబుల తారతమ్యంబైనను నీవుచక్కఁగ నాలోచింపవేల? అతనికిని నీకును హస్తిమశకాంతరంబుఁగదా?

సీ॥ అతనిశరాసన మచలరాజంబకో
విఱిగెడు చెఱకునీ విల్లుగాదె
అతనిబాణము పాశుపతమయిరాజిల్లు
నంటినవాఁడు నీయాశుగంబు
అతఁడన్నఁ ద్రిపురాసురాంతకుండయ్యెను
విరహార్తజనతాపకరుఁడవీవు
అతఁడసమాంబకుఁడగుచును విలసిల్లుఁ
గుసుమాంబకుండయి యెసఁగుదీవు

[illegible]నికినినీకు, గజమశకాంతరంబు
గలదుప్రాణేశ, తేఁకువఁ గరళకంఠు
నెదురఁజూచెదు నీపట్టు, వదలుమింక
మిడుత, శిఖిశిఖలెదిరించి మేలుగనునె.

15 41

ప్రాణనాథా! ఇందుశేఖరుని నందఱివలెనే గనుఁగొందువే. అతనినొసట కంటిమంటచే జగములుగాలునన్నఁ గుసుమకోమలుఁడవగు నీవు నిలుతువే? ఈశ్వరధ్యానైకపరుల నొప్పింపనోపని నీశరము లీశ్వరుని బాధించునా? నీవిల్లుమనవిన్న యింతటిపనికోపిలి వంచునా? యది పిల్ల తిని పాఱవేయుచెఱకు. నీశరములంటివేమో, తరుణుల కురులకు శరణమగునవి. నీ మూలబలమున్ననో, అలవలంటినఁ బలాయనమంత్రంబు పఠించునవి. కాకిపిల్లలకు నోడుపికములు నీ బంటులు. ఇఁకనీవో తెలుపుదునా?

మన్మ:-- తెలుప్రుము. దాని నేలడాఁచెదవు?

రతి:-- నీ శక్తి యా, నెనించుక యలిగిన, గడగడ వడఁకెదు! ఇట్టివాఁడవా పరమేశ్వరు నెదిరించునది?

చం॥ హరు నెదిరింపఁగాఁ గనక యానక కేసరిచర్మమిచ్చె, శే
షపు నెదిరింపఁజాలకను గంజభవుండు శిరంబు నిచ్చె, నీ
శ్వరుని జయుం జెవిర్చె నె! నిజంముగు ప్రాణము నిచ్చెఁగాక, నీ
గరువము మాని భూతపతిఁ గొల్వుము యిష్టఫలాభిసిద్ధికిన్.

మన్మ:--- ప్రాణేశ్వరీ! నీవెఱుఁగక నా బలం బెఱుంగక యున్నావు. ఈశ్వరుండనన్యశమగు శక్తివంతుఁడననది నాకుఁ దెలియును. నీకుఁ దెలియును. సర్వ మెఱుంగుగుడు, నా సామర్థ్యము సర్వ మెఱుంగుటయు గాక యీశ్వరుం డైన మెఱుంగును. నాయుధ సమానశక్తికి నోడికదా యొకానొకసమయంబునఁ దననారికి నర్ధశరీర మిచ్చి యర్ధనారీశ్వరుండయ్యెను. మఱియొక నారిని శిరముపైఁ గూర్చుండఁ బెట్టుకొని సంచరించుచున్నవాఁడు. వీనినెఱుఁగక దారుకవనమునినాథులఁ గోరెను?

కం॥ తెలియవె నా జల మబలా
జల్జజాసనుఁడవరి సుతనుజాయఁగఁ గోసరెన్
బలభేది కోడియయ్యెను
జలజాక్షుఁడు జెర్చెనదను జల జాలయనన్.

రతి:-- ప్రాణేశ్వరా! అటుచేయుటకు నీశ్వరునకుఁ గారణాంతరములున్నవి. అదిరీసా మర్థ్యము కాదు.

మన్మ:--- సతీ! నా సామర్థ్యంబున, నతి, నియతివిహీనిన, యతులకఠినహృదయములు నైతము, చంద్రకిరణంబులఁ జంద్రకాంతోపలంబులు కరఁగినరీతిఁ గరఁగుచుం డును. కామతత్వమహాత్వంబు నీకిఁకను దెలియదు కాఁబోలు.

రతి:--- నాథా! నాకన్నియుఁ దెలియును. అయినను నా త్రిభువనాధీశ్వరుని, సర్వేశ్వరుని, కాలారిని, ప్రళయాగ్ని రుద్రునిఁ దెనకుట చేటని నేఁ బతిమాలికొని తెలిపెద నాథా! బలవద్విరోధం బెట్టివారికిఁ దగదు.

నక్షత్రంబుగా రాజిల్లెదేవ, శ్రేతాగ్నులైఘాసిలుఁగాదె సీచిత్రనే త్రంబులెవ్వేళ సప్తార్ణవథుల్ సప్తధారాధరంబుల్ శివా, నీజటాపఙ్క్తి కగ్గా వె, నారాయణా దుష్టశిక్షావనా, శిష్టసంరక్షణా, పంచభూతాత్మకా, తత్వనిర్ణేతకా, నీవు తేజోమయుండై, విరాజిల్లి చైతన్యరూపంబు సుఁ దాల్చి, బ్రహ్మాండజాలంబు నీరోమరంధ్రంబున న్దర్చి మందాకినీ సాక్షినీ వట్టుఁ ద్రావించి రక్షింపవా! సాంబ! నీ శుద్ధబుద్ధిస్వరూపంబు వర్ణింపనా బుద్ధికిన్సాధ్యమే, శంకరా! శాంకరీవల్లభా! దుర్లభా! దంతిదైత్యాంగ చర్మాంబరా! యీశ్వరా! పాహిమృత్యుంజయా! పాహికాలాంతకా! పాహిపినాకినా; పాహికైలాసవాసా! వినీతుండనై ప్రముక్కాపకన్; ఘోరరాత్రింబరిప్రభవం [illegible] లురెల్లఁగననుఁగదె [illegible] గబూనితిఁగాని [illegible] త్రిక్షే ప్రముక్కా [illegible]

(అనుప నమస్కరించు.)

అనుబంధము 21.

ఏమిది! శంకరుఁడు స్తోత్రప్రియుఁడని వినియుంటిని. నేనెంత స్తుతించినను జలింపకయున్నవాఁడు. ఈ సర్వేశ్వరుని తపోభంగంబు సేయుపని నేఁబూనితిని. ఇను నిని దయసేయుఁడు. కావున భీతినిలాంగఁజేసెద. ఇదిగో నాయిందువల్లున కరవింద బాణంబు సంధించి మహాదేవుని మనోదార్థ్యంబుగల్చెద.

(అనుచుఁ జెఱుకువిల్లునకు నరవిందబాణంబు దవిల్చివేయ నీశ్వరుఁడు చలింపక యుండును.)

హా. హా. నాయరవిందశరము రిత్తపోయెను. ఈతూరి యశోకంబుప్రయోగించెద (అదియు రిత్తపోయెను) ఈతూరి చూతము ప్రయోగించెద (అదియు రిత్తపోవును) ఈతూరి నవమల్లిక నుపయోగించెద. (అదియు రిత్తపోవును) హా. హా. మహాధీనుని

మన్మ:—నాతీ! ఈ మాటలనుండి ప్రయోజనమ్ము లేదు. అమరవరునకు నేను మాట యిచ్చివచ్చినాను. ఆ మాటఁ ద్రిప్పుటకు హరిహరాదుల వశముగాదు. నీనుండి సెలవుపుచ్చుకొనిపో వచ్చినాఁడను. ఆలస్యంబునకుఁ గాలంబు లేదు. నాకై నా నెచ్చెలివసంతుఁడును నా బలమెల్లను గాచియుండును. సెలవిచ్చినఁ బోయి వచ్చెద.

రతి:—నాథా! నీవియోగంబు నే నెట్లు సైపఁజాల. హా హా ఇదినాప్రాప్తి ప్రాణనాథా

ఉ॥ కొంప్పను నీవియోగమును, కుంపటినగ్నిని ద్రోయనౌనె! నే
నెప్పుడు దాపమోపఁగల! నెద్దియుపాయము ప్రాణముంపఁగాఁ?
జొప్పన నెల్లిదంబగును; పోవలదన్న ననిష్టకారియా,
సమ్మతిఁబోయిరమ్మనఁగ సార్థకమా, మదనా; మనోధనా!

మన్మ:—[illegible]! చింతింపకుము. రమ్ము [illegible] నినుఁగూడి సుఖం [illegible]

[illegible]

అనుబంధము 20.

[illegible])ముము.

చతుర్థరంగము.

హిమశైలము.

పరమేశ్వరుఁడు - మన్మథుఁడు.

(పరమేశ్వరుఁడు వటవృక్షంబుక్రింద దక్షిణామూర్తిరూపంబునఁ దపంబొనర్చుచుండును.)

మన్మథుఁడు:—(ప్రవేశించి యీశ్వరునకు నమస్కరించి కేలుమోడ్చికొనినిలిచి.)

దండకము ॥ శ్రీమన్మహేశా, నిరీశా, నిరాశా, నిహారావనీభృన్నివేశా, నిశాకాంత నీకాశ దేహప్రకాశా, నిరీహామనోగేహసంవేశ, నిర్నాశ, నీరేజగర్భాండలోకావనీశా, దిగీశా, ననుం జూడుమా యీశ, ముల్లోకముల్ నీవు పుట్టింప రక్షింప గిట్టింపఁగాదా త్రిశూలంబు నీచే

విధమనురీతి నాహితములు నీకహితములయ్యె. శిరంబుకడు చోటిక్కఁ బదంబులీడ్చుకొని పోవునటులనది సార్థకమగునటుల నీవిధి నిన్నుచటికి నీడ్చుకొనివచ్చెను. శుభమానవ నేను. కావునకుఁ బెరవారిబిడ్డయనురీతి సురలు నిర్ముక్తులై నిను హాయనినాసుకుఁబంపిరి. ఇపుడు నాగతియేమి? అందఱు నాడ్చువారైరిగాని తీర్చువారొకరైనఁగలరా? నీచేల లోటిఁగొఁదూర్చి రోఁకలిదెబ్బకు గుటిసేసి యందఱుసురలు కనుబోము లెగరవైచుచున్నారు. నే నేమిసేయఁగలను? సురలారా! దిక్పాలవరులారా! మీకడుపుమంట చల్లారెనా? హితశత్రువులై నామగనిఁజంపితిరిగదా, మోహనాంగా! నిన్ను వదలి నే నెటులుపఁగలను! సర్వేశ్వరా! నాకిట్టి దుర్గతి తెచ్చితివియే? నేఁజేసినతప్పేమి? ఇంతకును నాపతి నీకేమంతొసర్చెను? భార్యావియోగతప్తుఁ గుండువానికి భార్యాసంయోగవిధానంబు తప్పా? నాపతి నీపైఁబూల నేసి పూజించినదిమంతాయెనా? కవచమును దొడుగక కృపాణమును ధరింపక యేకాంగియైవచ్చి శరణని వేఁడి విరులేసిన బాలునిఁగాల్చి కాలునిప్రోలికిఁబంపుట శూరత్వమా! కయ్యమునకు వియ్యమునకు నెయ్యమునకు సమానత వలదా? నాపతి నీకయ్యమునకు సమానుఁడా? గరళకంఠా! నీకంటిమంటచేఁ దుంటవిల్తునిఁజంపినది యచాలక నాకడుపున మంటఁబెట్టితివిగదా! ఈశ్వరా! చలమింతలిగ నాపై సాధింపవగునా? నీవు నిరంజనుండైనమాత్రాన నన్ను నిరంజనను జేయనగునా? నీవు నిర్గుణుఁడవైనమాత్రాన నాగళమ్మునైతము నిర్గుణతనుండవలెనా? నీవు నిర్లేపతనుండుమాత్రాన నాపేను నిర్లేపతనుండవలెనా! నీవు నిస్సంగుఁడవైనమాత్రాన నేమను నిస్సంగతనుండవలెనా? నీకు నాపతి శరములువైచి యేగాయమొనర్చెను? ఏదీ! చూపుము? నాతెల్లవాఁతయిటులుండ నవరిపెంతదూతిన నేమి? ఈ దుర్గతిఁ బాపికొనెడి యుపాయమొకటియేను గిరిఁజేర్చి నాపతితోఁ జిచ్చుఁ జొచ్చెద.

అనుబంధము 23.

(నారదుని ప్రవేశము.)

నార:—సీ॥ ఈ చరాచరకోటి కెల్లనుభర్తనై
గర్తనై హర్తనై గ్రాలునెవఁడు
వేదవక్తృండయి వేదమయుండయి
[illegible]స్వరూపుండై వెలయునెవఁడు

యందు నాశరము లెల్ల వమ్మయ్యెను. ఇక నీలోత్పల మొకటి నిలిచెను. అతిరయముగ నా
ప్రయోగించి చూచెద. (అనుచు నీలోత్పలంబుఁ బ్రయోగించును.)

ఈశ్వరు:—(నొసటికన్నుఁ దెఱచి రూక్షేక్షణమున వీక్షింప మన్మథుఁడు కాలును.)

(అవనిక పడును.)

([illegible])వము.)

పంచమాంకము.

హిమశైలము.

ఈశ్వరుఁడు - రతి - మన్మథుఁడు - నారదుఁడు.

ఈశ్వరుఁడు సమాధియోగంబున నుండును.

రతి:—(ఏడ్చుచుఁ బ్రవేశించి మన్మథునిఁ జూచి)

అనుబంధము 22.

సీ॥ హా! యసదృశరూప! హా! భుజబలదర్ప!
హా! జగజ్జనదీప; హా! ప్రతాప
హా! లోకమోహన! హా! జగజ్జీవన!
హా! త్రిలోకపావన! యిపుడెంగ అచటు?
హా! దయార్ద్రితచిత్త! హా! దీనజనవిత్త!
హా! నాథ! నన్నిటులఁ దవిడిపాలు
సేసిపోయితే! నాదు చెలువంబు గానలోఁ
గాచిన వెన్నెల కరణియయ్యె!
గీ॥ నిన్ను విడనాడ జలజాక్షి! నిక్కముగను
నమ్మియుండితి నేటికి నమ్మె నాథ!
నన్ను నట్టేట ముంచితే నాదు రమణ!
నీకుఁ గానట్టియీ మేను నిలుపఁ జాల.

హా! ప్రాణనాథా! నన్నిటు, లనాథను సేయుదువని నే దలంపనైతి. ప్రాణే
శ్వరా! బలవద్వేషంబుఁ గూడదని బుద్ధిగఱపవలసెను. అంత్యకాలమున హితోపదేశము

గుణరహితుండయి గుణసహితుండయి
యానందరూపత నుండె నెవఁడు
పురుషస్వరూపమై బ్రహ్మమై, జ్యోతిస్స్వ
రూపత వెలసిన రుద్రుఁ డెవఁడు
చిదచిదానందమయుఁడయి చెలఁగె నెవఁడు
ఉపనిషద్వాక్యవేద్యుఁడై యుండు నెవఁడు
ప్రణవసింహాసనారోహణుఁ డెవండు
అట్టిదేవుని భర్గుని నాశ్రయింతు.

(అనుచు నమస్కరించి రతినిఁ జూచి.)

(స్వగ) ఏమి! ఈ పతివ్రత, రతిగనగపడెను. పలుకరించెద. (ప్రకా) పతివ్రతాశిరో
మణీ నీ వెవతెవు?

రతి:—జ్ఞానానంద స్వరూపా!

గీ॥ అవనిదుఃఖంబు లెన్నియో, యన్నివీర
లనుభవింపఁగవలెనని యజుఁడు జనుల
ఫాలతలముల వ్రాసిన వాటిలోన
నగ్రగణ్యను నేనయ్య యతివరేణ్య.

నార:—సతీ! ఏల యింతఁగ దుఃఖించుచున్నావు?

రతి:—నేను రతిని. నాపతి మన్మథుఁ డితఁడు. అమరపతిమాటవిని, పశుపతినెదిరించి
యాజగత్పతి ఫాలనయనానలమున కాహుతియయ్యెను. పతివియోగంబు
నైపఁజాలక నేఁ జితిఁ జేరనుద్యుక్తనైతిని.

నార:—అయ్యో పిచ్చిదానా? చితిఁ జేరిన నీకుఁ గలుగులాభంబేమి? ఎటులనైన నీప
తినిఁ బ్రతికించుకొనెడి యుపాయంబుఁ జూడవలెను గాని.

రతి:—యతివరేణ్యా! వృషవాహనలోమునిఁగి దరిదాపుఁ గానక నాకు దిక్కు దోఁచక
యున్నది.

నార:—పురంధ్రీమణీ! ఈ సర్వేశ్వరుఁడీ పరమాత్మ. ఈ జగత్కర్త. ఈ జగజ్జనకుఁడు

దీనజనమందారుండై కామితార్థంబు లిచ్చుచుండును. నీవా సర్వజ్ఞుని బ్రార్థించి నీపతినిఁ బడయుము. చింతింపకు.

రతి:—ఆపద్బాంధవా! నీవు యోగనిరతి నీనతజన కామితార్థదాతను చంద్రజటాజూటుని భక్తిచేఁ గొలుచుచుండెద.

నార:—సతీ! అటులాచరింపుము. నేఁబోయివచ్చెద.

(నారదుని నిష్క్రమణము.)

రతి:—(సమాధియోగంబుననున్న యీశ్వరునిఁజూచి కేలుమోడ్చికొనినిలిచి.)

అనుబంధము 24.

ఉ॥ దురితవిభంగ! శిష్టజనదుఃఖభుజంగపతంగ! యీశ్వరా!
శరధినిషంగ! నిశ్చలితసంయమిహృత్సరసీజభృంగ! శాం,
కరిముదితాంతరంగ! నవనందితురంగ; దయాంతరంగ! యా
దరితజనానుషంగ! నిరతంబును భక్తిని నీకు మ్రొక్కెదన్॥

(అనుచు నమస్కరించి)

సీ॥ శైలకన్యామనస్సారసభాస్కర
శరణు సంయమివర శరణు సాంబ
శైలరాజోత్తమ శరపీఠటంకార
శరణు సర్వేశ్వర శరణు దేవ
శైలధరాంచిత శరహతాసురపుర
శరణు శుభంకర శరణు శర్వ
శైలశాత్రవవైరి బాలకాలాకార
శరణు సర్వాధార శరణు నిత్య

గీ॥ శరణు చంద్రార్ధజూట, పశ్యల్లలాట
కంఠగతకాలకూట, శ్రీకంఠ శరణు

శరణు వ్యాళకిరీట, వ్యాఘ్రవరకరోట
శంకరా! చంద్రశేఖర! శరణు! శరణు.

(పునః ప్రణామంబులాచరించి.)

పరమేశ్వరా! దుఃఖాబ్ధిలోఁబడి దరిఁగానక మునుఁగుచున్న నాపాలిటి నావవై నీ శంకరనామమును సార్థకపఱచికొనుము. సర్వవ్యాపకా! నాపతి నిరపరాధి. అట్టివానిఁ ద్రోచి సురలింతటిపని నొనర్చిరి. ఈ సారస్యమెఱింగి మాయన్బ్రదికించి సర్వజ్ఞుండను నీ బిరుదును స్థిరపఱచికొనుము. నిను వేఁడి నీపైనుమములు జల్లిన నాథుని సంహరించిన నీకు రాజశేఖరనామం బెటు సిద్ధించునో యోచింపుము. పసిబాలుని నబలునిఁబరిమార్చినచో నీ కచలధర్ముఁడని నామంబు సిద్ధించునా? దీనిని మదినెన్నుము. ఈశ్వరా! నీశరణంబుఁ దప్ప వేఱుశరణంబు నేఁగాన. యాచించినపుడు లేదనిన, యాచకునకెంతటి దుఃఖముగునో నిత్యభిక్షకుఁడగు నీ వెఱుంగుదువు. కావున దీననై పతిభిక్షనడిగితిని. నా యాశాభంగమొనర్పక నన్ను రక్షింపుము.

ఈశ్వరు:—(నిష్ఠఁజాలించి రతినిఁజూచి) సతీ! నీవు పతివ్రతాలలామవు. నీపతి దేవతాకార్యంబు మతిఁబూని గర్వమతిని నన్నెదిరించెను. ఊఱడిల్లుము. కొంతకాలంబునకు నీపతి నినుఁజేరును. పొమ్ము. (లేచి స్వగ) నాతపంబున కంతరాయంబు లిచ్చోట ననేకములు గలిగెను. ఇచట నికనిలుచుట తగదు. నిర్జనప్రదేశంబుఁ జేరెద.

(అదృశ్యుఁడగును.)

(నిష్క్రమణము.)

శ్రీ

గిరిజాకల్యాణ నాటకము.

చతుర్థాఙ్కము - ప్రథమరంగము.

మేనక - మూడేండ్లపార్వతి - జయ - విజయ.

మేనక:—జయా! పసిపిల్ల పార్వతి యేమిసేయుచున్నది.

జయ:—అమ్మా! దూరమున నుండు, చెట్టుక్రింద గూర్చుండి తనలో దానేమేమో, గొణుగుకొనుచు, గూర్చున్నది.

మేనక:—మీరేమి యయ్యారే! పసిపిల్లనొంటరిగ వదలి రానగునా; బుద్ధిహీనులారా పిలుచుకొని రండి భయపడెనేమో.

జయ:—నేబోయి యెత్తికొని వచ్చెద.

(జయ యెత్తికొని వచ్చుచుండును.)

మేనక:—(పార్వతిని జూచి)

అనుబంధము 25.

పార్వతీ! నానోముల పంటా, యేమి చేయుచుంటివి.

పార్వతి:—అమ్మా! ఆడుచు, పాడుచుచుంటిని.

మేనక:—తల్లీ! ఆపాట నీతో నెవరాడుచుండిరి.

పార్వతి:—ఒక చిన్న పిల్లకాయ శంకరుడను వాడు వచ్చి నాతో నాడిపోయెను.

మేనక:—వానితో నీవేమి యాడితివి.

పార్వతి:—నాకు వాడు పాటలు నేర్పెను.

మేనక:—ఏమిపాట నేర్పెనమ్మా, వీనులవిందుగ వినిపించు పాడుము.

పార్వతి:—పాడెద వినుము.

అనుబంధము 26.

మేనక:—అమ్మా! యిది దేవవిధ్యానము, శంకరుడు, మంచిపాట నేర్పినాడు. ఇది యొకటేనా! ఇంకేమైనను, నేర్పెనా.

పార్వతి:—ఇంకొకటి నేర్పెను.

మేనక:—ఏదీ! పాడుము.

పార్వతి:—పాడెద వినుము.

అనుబంధము 27.

మేనక:—అమ్మా! మంచిపాటలు నేర్పినాడు. బాగాయె, ప్రొద్దైనది, లాలిలో బరుండుము (అనుచు నెత్తుకొని యుయ్యాలలో బరుండబెట్టును.)

అనుబంధము 28.

ద్వితీయరంగము.

(మేనక - పార్వతి - చెలికత్తెలు, - జయ - విజయ - భానుమతి.)

మేనక:—(దూరమున నాలోచనాధీనయైన పార్వతిని జూచి) అమ్మ పార్వతీ! నీ చెలికత్తెలందఱు నీకొఱకు వచ్చినారు. వారినిం గూడి యాడుకొనుము.

పార్వతి:—ఆడుకొనుటకు శంకరుడు వచ్చినాడా?

మేనక:—(స్వగ. మంచిశంకరుడు గంటుపడెను) (ప్రకాశముగ) అమ్మా పార్వతీ నీవు పలికిన శంకరుడెచట యున్నవాడో తెలిసికొని రాను నే మనుష్యులను బంపినాను. ఇంతలోనె శంకరుని వార్త వారు దెత్తురు రమ్ము ఆడుకొందువు.

పార్వతి:—ఆడుకొనియెదగ.

మేనక:—ఏయాట యాడెదవు?

పార్వతి:—గొబ్బిళ్లాట.

మేనక:—మంచిది ఆడుము.

అనుబంధము 29.

మేనక:—పార్వతీ! గొబ్బిళులాడి యలసితివి. నీ చెలులంగూడి కనుమూతలాట లాడుము.

పార్వతి:—మంచిది.

అనుబంధము 30.

జయ:—అమ్మా వైవస్త్రాన్వయమాయెను. ఇక మనవస్త్రములు వైచి యేరుదము.

పార్వతి:—మంచిది. ఇదిగో నా పేరుగలవస్త్రము వైచితిని. మీరును వేయుడి. పరుగిడి వచ్చి వెంటనే యెవరివస్త్రము వారు తీసుకొనవలెను.

చెలులు:—మంచిది [అనుచుండగ తమ వస్త్రములు వైతురు.]

విజయ:—అమ్మా పార్వతి! ఓడినవారికేమి శిక్ష.

జయ:—శిక్షయేమి. మగని పేరు చెప్పవలెను.

పార్వతి:—మంచిది అటులనే చేయుదము.

[అందరు గుంపుగ పరుగిడి వచ్చి కన్నులుమూసుకొని వస్త్రము లెత్తుదురు. పార్వతి తప్పి వస్త్ర మెత్తును.]

చెలులు:—గిరిజా! తప్పిపోతివి. మగని పేరు చెప్పవలెను.

పార్వతి:—నేను చెప్పను.

చెలులు:—నీవు చెప్పి తీరవలెను.

పార్వతి:—నేను చెప్పను. నా మగని పేరేమి యగ్గువపడ లేదు.

చెలులు:—అగ్గువో, ప్రియమో, మాకు దెలియదు. నీవు చెప్పితీరవలెను. మేమువదలము.

మేనక:—అమ్మా పార్వతీ! ప్రారంభమునందే, పందెములు వేసుకొన్నారు. నీవు మగని పేరు చెప్పవలెను.

పార్వతి:—[సిగ్గు నభినయించి బలవంతమున సాంబశివుడని పలుకును.]

చెలులు:—పార్వతీ! ఏమే, కోరునది కోరి ముసలిజంగమయ్యను గోరితివి. మరియే వరు సుందరపురుషులు లేరా?

పార్వతి:—[తల్లినిం జూచి] అమ్మా నేను వీరితో నాడుటకు నిష్టములేదు. నామగనిని నిరాకరించి మాటలాడెదరు వీరు. ఇప్పటికి నిటులనే చేయుచున్నారు.

చెలులు:—అమ్మా, పార్వతి క్షమింపుము. ఇంక ముందు నీ మగనిని దూషింపము. మగని మీద పద్యము చెప్పుట తప్పిదముకానవలెనని యీ లేనిపోని కోపము తెచ్చి

కొంటావో? మంచియెత్తుగడ వేసితివి. పిల్లవైనను జాణవే! మేమువదలము. మగని పాట పాడుము.

పార్వతి:—మంచిది పాడెద.

అనుబంధము 31.

తృతీయరంగము.

పర్వతరాజు - పార్వతి - మేనక - ఇంద్రుడు - నారదుడు.

పార్వతి:—నాయనా! ఆ సర్వేశ్వరుని, ఆ జగత్కర్తను దప్ప నితరులను నే మోహి ంపనెంచను జూడను. ఆమాటలిక నాడకు.

అనుబంధము 32.

మేనక:—బిడ్డా పార్వతీ! నామాటవినుము. నీతల్లినై నీ హితంబుం గోరుచుండును గాని యహితంబుం గోరుదునా? ఎందునుగానరాని యీ గరళకంఠుని నాశించి ఘోరతపంబుసేసి నీయందమెల్లం జెఱచుకొంటివేయని చింతించెద.

సీ॥ చిగురుల తొగవుల నొగిలించు
జిగిమోవియూర్పుల సెగలంబొగిలె
నక్కుచెక్కులు టక్కుముక్కలంచని, నును
పెక్కుడు చెక్కుల, నిక్కజిక్కె
అలికులంబులందూలి యలికంబునలరించు
నలకలు చెదరుచుం గలంబారె
అంబుజంబులకంబు నంబుజరిపుబింబ
బింబలనేయు మొగంబువాడె
గీ॥ బాల యీ ఘోరతపమేల? చాలు నిలుపు
గోలతనమేల? యబలల కేల తపము?
తండ్రికొండంతనుండంగ దనయకేల
పరుని వెదకెడు బాధలో తరుణి వినుమ.

అమ్మా! పార్వతీ! నీకోరినవరునకై నీ విదివరకు సల్పినతపంబు చాలదా? సురలం దపరంబునకుం జన నేల? వలయునేని సురలలో ననేకులు సుందరపురుషులున్నారు. దిక్పాలురకుమారులున్నవారు. సరకుసేయని హరుండే కావలెనను నేమమా?

పార్వతి:—అమ్మా! మేనకా! ఏమిమాటలాడెదవు? మనముగోరని పురుషునిం దరుణి వరించునా? అట్టిపురుషునకు పెద్దలగువారు తమబిడ్డలనిచ్చి పరిణయంబొనర్చుటకంటె, నొకనిత్రాతికిచ్చి పెండ్లిసేయుట మేలుకాదా!

క॥ మనమువరింపనిపురుషుని
వనితామణి యెటులదాను వలచునొ చెప్పుమా
యనురాగము సన్నిహితం
బనుమర్మము, నీకుం దెలియదా? జననాత్రీ.

తల్లీ! నాకా మహేశ్వరునిపై ననురాగము పుట్టుకలోదప పుట్టినది. కావున నా జగత్కర్త నామముదప్ప నితరులనామము నాయెదుట నుచ్చరింపవలదు. మిము వేడెద.

(ఇంద్రుడును, గానముసేయుచు నారదుండును బ్రవేశింతురు.)

(మేనక పర్వతరాజులు వారికి నమస్కరింతురు. నారదేంద్రులు పార్వతికి నమస్కరింతురు.)

పర్వతే:—(స్వగ) ఏమివిచిత్రము! ఇంతటిగొప్పవారు, ఇంతటి జ్ఞానవిశారదులు చిన్నదాని పాదములంబడి నమస్కరించుచున్నవారు.

(నారదునిం జూచి) మహానుభావా! మిముంబోలు పెద్దలు, మిముంబోలు జ్ఞానవిశారదులు నా సుతకుం బసికూనకు నేమియుం దెలియని ముగ్ధురాలకు నమస్కరించితిరే కారణంబేమి?

నార.—ధరాధరాధిపా! ఏమియుం దెలియని వాండవునీవు కావున నీ ప్రశ్న సముచితముగనున్నది. నీసుత జన్మవృత్తాంతంబు నీకుం దెలియదు. ఈ సౌందర్యలావణ్యఖని, లోకజననియగు నీశాని. పూర్వజన్మంబున దక్షునికూంతురై పుట్టి దాక్షాయణియను నామంబునం బ్రసిద్ధికెక్కి త్ర్యక్షునిదారయైయుండెను. దక్షుండు శివద్వేషియై నిరీశ్వరయాగంబు సల్పుచు శంకరుని శంకనక్క దూషించిన

కారణంబున, నా గర్వపూరితుని, దక్షుని యీశ్వరద్వేషి పుత్రినై యుండజాలక సవనాగ్నిబడి నీ పురాకృత పుణ్యఫలంబున నీకుం బుత్రియై యీధాత్రి జనించినది. కావున నాలోకమాతకు నమస్కరించితిని అచలాధీశా! ఈ సురేశుండు సకలవైభవ సంపన్నుండైనను సర్వస్వముం గోల్పోయి యాచకుండై నన్నొకటి యర్థింపవచ్చినాడు.

పర్వతే:—మహానుభావా! దిక్పాలాగ్రణియగు సురేశునంతటివాండు పాషాణాధిపతినై బడియుండు నన్ను యాచింపనదేమియున్నది? అయినను యాచనార్థంబు నాశక్తికిమీఱదేని నిస్సందేహంబుగ నిత్తును. దానికిసంకోచమేల?

నారదు:—(ఇంద్రునిం జూచి) సురవల్లభా! నీ యభీప్సితంబు ఫలింపంజేయ నీ యుదారచరిత్రుండు పర్వతాధినేత సర్వసిద్ధుండుగనున్నవాండు. యాచనకువచ్చి మర్యాదపై దృష్టియుంచుకొని మానమూనితివేని ఫలమెటు సిద్ధించు. నీ వృత్తాంతంబుం దెలిపికొని నీకోరిక వెల్లడింపుము.

ఇంద్రుండు:—మహానుభావా?

సీ॥ తారకాసురుండను దానవుండొక్కండు
కాలకాలునివరగర్వమతిని
దిక్పాలకులనెల్ల దీనతంగుందించి
నావిభవమునెల్ల నాంచికొనియె
వనవాసమునుగని మనియుందమన్ననో
క్రొంచకవాండు గాలించున దట
బాధలోపకమేము బ్రహ్మకు మొఱలిడ
శర్వతేజమువానిం జంపుననియె
గీ॥ శర్వుండో ధీరుండయి యోగసత్త్వమునను
స్థాణువుగనిచ్చెనటవినిం దపముంబూని
సర్వశక్తునిం గదలింపం జాలమయ్య
బ్రదుకుమార్గముం జూపుమా పర్వతేశ,

(అనుచు నమస్కరించును.)

పర్వత:—అమరవల్లభా! లెమ్ము నినుఁబోలు దేవేంద్రుఁడు దిక్పాలాగ్రణి నాకు నమస్కరింపఁదగునా?

నార:—ఏమిసేయవలెను. కాలమట్టిదివచ్చినది. గ్రహచారము చాలనికాలమునఁ నేను పెద్దనని బిగిసికొనినఁ బ్రయోజనంబేమి?

పర్వత:—దేవేంద్రా! మీవంటి మహనీయులు నారదులంబోలు జ్ఞానవిశారదులు హర్యజులంబోలు శక్తివంతులు సేయనోపనికార్యంబు నేనెటుసేయఁగలను?

నార:—అప్పని నీ నుడివిన హరిచేతనగునదికాదు. నీచేతనగునదిన్ని కాదు.

పర్వ:—అటులైన నన్నడుగనేల.

నార:—పర్వతేశా! ఈ లోకమాత పార్వతి యీ దేవతాకార్యంబు నిర్వహింపశక్తి కలది.

పర్వ:—దానికి నేనేమిసేయవలెను?

నార:—ఆ శంకరునిపూజకు నీసుతనునియమించినచో పూర్వజన్మ సంస్కారవాసనా బలంబున నా కృత్తివాసునిమనంబు చలింపఁజేయును. దానినుండి దేవతాకార్యంబు సఫలంబగు.

పర్వ:—(ఇంచుకయాలోచించి పార్వతినిఁజూచి) బిడ్డా పార్వతీ! ఈ మహనీయుల మాటలు వింటివికదా! అటులొనర్తువా?

పార్వతి:—నాయనా! ఆ జగదీశ్వరుని తపంబుమాన్పుట యతిదుర్లభంబు ఘోరతపంబొనర్చినంగాని పూజలచే నతఁడు చలింపఁడు. అయినను పెద్దలమాటలనే నుల్లంఘింపఁజాలను. కావుననేబోయి యా చంద్రశేఖరునిఁగని కొన్నిదినంబులు భయభక్తులఁబూజించెద. దానిక నాజగదీశ్వరుఁడు వరదుఁడుకాడేని నతనింగూర్చి ఘోరతపంబొనర్చెద: ఎటులనయిన నానిటలాక్షుని వరునిగఁగొని సురలకార్యంబు సఫలంబుజేసెద.

అనుబంధము 33.

దేవేంద్రుడు:—(పార్వతికిమ్రొక్కి)

ఉ॥ హాయిగనుండు నేనిఁక సహార్యతనూభవ! నిన్నుఁగాంచి; కౌ
త్యాయిని నా వెతల్ జనియె; ధన్యుఁడనైతినియుంబ! వైళమే

యాయభవుఁ భజించుచు శుభావహరీతిని చెండ్లియపాడుమా
నీ యడుగుల్, సదామదిని నిల్పిభజింతును; మాత! నమ్ముమా!

(పునః ప్రణామంబు లాచరించును.)

నార:—త్రిదశాధీశా! నీవువచ్చినకార్యంబు సఫలం బాయెనుగదా! ఇకజాగేల? మనము వెళ్లుదము రమ్ము. (పర్వతరాజునుజూచి) మేనకాపతీ! మేమిఁకఁబోయి వచ్చెదము సెలవిమ్ము.

పర్వ:—వందనంబొనర్తును.

(నిష్క్రమము.)

చతుర్థరంగము.

పార్వతి - ఈశ్వరుఁడు.

(ఈశ్వరుఁడు తపంబొనర్చుచుండును.)

అనుబంధము. 34.

పార్వతి:—(వచ్చి సాష్టాంగనమస్కారములొనర్చి)

అకారం ఉకారం మకారం తృతీయ్యాం
సదానాదుబిందుః కళాతీతపూతం
హరిబ్రహ్మరుద్రం పరబ్రహ్మరూపం
చిదానందరూపం శివోహంశివోహం ॥ ౧॥

అనాకాశమాకాశ మాకాశరూపం
నిరాకారసాకార ఓంకారగమ్యం
సహస్రారమధ్యస్థ బిందుస్వరూపం
చిదానందరూపం శివోహం శివోహం ॥ ౨॥

సుషుప్త్యాంతరస్థం పరబ్రహ్మనిత్యం
మునిస్వాంతవేద్యం మహాపద్మపీఠం
నిశాంతే దినాంతే త్రికాలేవసంతం
చిదానందరూపం శివోహం శివోహం ॥ 3 ॥

అహంనిర్వికల్పో నిరాకారరూపీ
విభుత్వాచ్చ సర్వత్ర సర్వేంద్రియాణాం
సదాసమ్మతం నశ్యముక్తిప్రబోధం
చిదానందరూపం శివోహం శివోహం ॥ ౪ ॥

(చిదానందాష్టకములోని శ్లోకములు.)

వారీశతూణీర, మందారమందార
శౌరిప్రియానీకశర్వ శరణు
పాపాంధకారప్రదీపాద్వయానంత
రూపా, మహాదేవరుద్ర శరణు
రాకేందుకోటి ప్రతీకాశలోకోరు
శోకార్తిహరణ సుశ్లోక శరణు
దీనావనాద్యంత హీనాగమాంతైక
ధ్యానోదితాఘహారి మహిమ శరణు

గీ॥ చిన్మయానందసద్రూప జన్మరహిత
శంకరా! చంద్రశేఖర! శరణుసాంబ
కుటిలకుంతలదయఁగను నిటిలనేత్ర
ప్రాణపతిఁగాఁగ నినుఁగొల్తుభక్తియుక్తి.

అనుబంధము 34.

సర్వగీర్వాణ సర్వాంగీణ నమస్కారభూషితపాదా! చంద్రార్ధజూటా. సదాశివా! ఈశ్వరా! నినుపతిఁగఁగోరి తపమొనర్చితి. నీపాదములు భయభక్తినిఁ బూజించితి. ఎంతతపంబొనర్చినను నిన్నెంతగఁ బూజించినను నాపై నీకుఁగరుణరాదాయెను. శంకరుఁడు భక్తవత్సలుఁడు సులభవరదుఁడను బిరుదు నమ్మిబోలు నేఁబలయందా నిరర్థకపఱచుట? మహాదేవా! నీకుఁగాను నే ననేకయుగంబులు తపంబొనర్ప నోపికకలదాననైనను దేవతాకార్యంబు నన్నుఁ ద్వరపెట్టుచున్నది. ఎన్నివత్సరంబులు నీసరసఁజేరి నినుఁబూజించినను నీకునాపై దయఁబుట్టదు. కాని, కాని.

ఉ॥ మారిమిఁబ్రోచుదైవమని కొల్చితినిన్ను సదాముదంబునన్
గారణమేమొ నీవునను గాంచవు వల్కవు జీవితేశ్వరా
నేరముదేమిసేసితినినీలగళా! వినునాప్రతిజ్ఞనున్
ఘోరతపంబొనర్చి నినుఁగూడకమానను చంద్రశేఖరా.

సదాశివా! చంద్రశేఖరా! ఘోరతపంబొనర్చి యెటులనైన నినుఁగూడెద. వదలను. [అనుచు వచ్చును]

ఈశ్వరుఁడు:—[పార్వతినిఁ గ్రేగంటఁజూచి] హా. హా. చిరకాల వియోగానుభవానంతరమున నా సతీదర్శనంబయ్యెను. [ఆలోచించి] పోవదు. అప్రుడేపోయి పల్కరించినఁ జులకనయగుదును. ఈసతి మనోదార్ఢ్యమెట్టిదియో నేఁ బరీక్షింపవలెను. ఈ గౌరి తపంబుఁబూనునటకు నేనువృద్ధుఁనై యీతపఃశీమణినిఁ జేరి నన్నునే నేదూషించుకొని మాటలాడెద. నా దూషణలని యీపతి యేమిపలుకునో చూచెద. ఇంకనాకు మనోదార్ఢ్యము కుదురదు. పోయెద. సతినిఁజేరెద. తపంబుచాలించెద. దేవతాకార్యంబు నెరవేర్చెద.

(నిష్క్రమణము.)

పంచమరంగము.

[పార్వతి - వృద్ధబ్రాహ్మణుడు - జయ విజయలు - చెలికత్తెలు.]

[పార్వతి తపంబు సేయుచుండును.]

జయ:---చెల్లెలా! ఇదియేమిఘోరతపమే? ఆహారింతటి తపంబొనర్చుట నేనెచటను గనలేదు. ఎవరినుండియు విన లేదు.

కం॥ ఊహాతీతునినీశుని
మోహించి తలంచి ముదిత మునివరునివిధం
బాహారాదులవదలెను
సాహసమిది, యేమిసేయఁజాలము చెలియా.

విజయ:---అక్కా! నాకేమో సిగ్గుగనున్నది. వరుఁడేవచ్చి వనితలనుజూచి కాంచియ ముగులఁబడి వేఁడికొనినను బిగిసికొనియుంట చిగురుబోణులయందు సామాన్య గుణముగనుండును. అందుకువిరుద్ధముగ మనయక్కయ్య మెచ్చటనో మానె మువహించి బూడిదెపూసికొనియున్న జోగిని మనమున నేవరించి యీరీతి ఘోరతపంబొనర్చుట సిగ్గులచేటుగనున్నది. నాకు నిది తలవంపులుగనున్నది.

కం॥ తలవంపులాయెమనకును
చెలియా! యిదిచూడ! యేమిసేయఁజాలమీ
చెలినడకలువింతలయో
తలిదండ్రులుగాని తెలుపఁదలఁపరుహితముౕ.

జయ:---చెల్లెలా! నిజము. నిజము. మనయక్కయ్యను జూచి, లోకములోఁ గన్యలు సైతమీ గుణమే నేర్చుకొందురేమోయని భయమగుచున్నది. అటులైనచో జిన్ననాటనుండి ముద్దుగఁ బెంచిన తలితండ్రుల యధికారము బిడ్డలపై నేమి నిలుచును?

విజయ:---ఊరక చింతించిన నేమిప్రయోజనము?

[వృద్ధబ్రాహ్మణుని ప్రవేశము.]

అ ను బం ధ ము 35.

జయవిజయలు [బ్రాహ్మణునకు నమస్కరించి] స్వామీ! తామెవరు? ఈ నగరంబునకేల వేంచేసితిరి?

వృద్ధ:---కన్యకామణులారా! నేనొకవృద్ధయోగిని. ఏకాంగిని. కాననంబులును బుణ్యక్షేత్రములును సంచరించుచుఁ గాలక్షేపము సేయుచుండువాఁడను. ఈ పుణ్యనగరంబులందున్నగల చిత్రములుజూచి తపంబొనర్చి యీ వృద్ధమానవవేషంబు తొలఁగవలె శైవసారూప్యపదవి నందఁదలంచితిని.

జయ:---నిజము. ఘనులగువారి నటనలట్టివియగదా?

వృద్ధు:---చెలులారా! ఈ యువతియెవరు?

విజయ:---అయ్యా! అచలరాజపుత్రియని. పార్వతి.

వృద్ధు:---ఏమి ఏమీ! అచలరాజపుత్రియా? అటులైన నిదియేమి దౌర్భాగ్యము? అచల రాజు సకలైశ్వర్యవంతుఁడే సకలభోగానుభవముల నిక్కువాఁడే. అట్టి శ్రీమంతుని సుతకిదియేమి దౌర్భాగ్యము గంటువడెను? ముఖసౌందర్య మిందు ద్యుతిని నపహసించుచున్నదియే! శారీర లావణ్య తారుణ్య శృంగారరసంబు వెల్లిగొనుచున్నదియే? ఇట్టి శృంగారవతి తపంబున వాడుకారణంబేమి?

అ ను బం ధ ము 36.

జయ:---బ్రాహ్మణోత్తమా! ఈ సర్వమంగళ బాల్యంబుననుండియు నా నిటలలోచనుని శివునిధ్యానించుచు, దివారాత్రంబులు శివమంత్రంబు జపించుచు, శివనామంబులు సావధానముగఁ జెవులొగ్గి వినుచు, శివసంకీర్తనంబులు సేయుచు, శివుని గుణకథలు నుడువుచు, సర్వప్రపంచంబు శివమయంబని తలంచుచు, నా శివుఁడే తనకుధవుఁడని కోరుచు నిరంతరంబును దురంతంబగు చింతచేఁగృశించుచు, నా శివునిఁగూర్చి తపంబుసలుపుచున్నది. ఏమిసేయుదుము?

వృద్ధ:---అదియనిష్టమయినదని మీకుఁదోఁపదాయెనా?

జయ:---మాకుఁదోఁచిన నేమిప్రయోజనము?

వృద్ధ:---నిజము నిజము. మీరేమిసేయఁగలరు? సుదతీమణులారా! మీ చెలి యీ సమాధినిష్ఠనుండి లేచుకాలంబెద్ది.

జయ:---అపుడే ప్రొద్దైనది నేఁడేమో యాలసించినది. అపుడే లేచును. (పార్వతిసమాధినిష్ఠచాలించి కనుఁగవ తెఱచి వృద్ధునిఁజూచి)

పార్వతి:---ఓ పురాణపురుషా! ఈ నిర్జనాటవికి నేలవచ్చితివి?

వృద్ధు:---యువతీ! ఏకాంగివై యుండనోపక నగతలమందలి చిత్రములఁ జూడవచ్చితి.

పార్వతి:---ద్విజోత్తమా! ఇచటఁ గొంతకాలముండి నాయాతిథ్యముఁగొని పొయెదరా?

వృద్ధు:---రమణీ! కన్యలిచ్చు నాతిథ్యమును తిరస్కరించు బురుషు లెందైనఁగలరా? పవిత్రముగఁగొనెద. ఆతిథ్యము మాటలటులుండనిమ్ము! సకలభోగానుభవముల నుజ్జగించి నీవిరీతి ఘోరతపంబులా యభవుఁడు భవుఁడు, గావలెనని కోరుచుఁ జేయుచున్నావని నీ చెలులు పలికిరి. నిజమేనా?

పార్వ:---బ్రాహ్మణోత్తమా! నిజము. సత్యము. సర్వమంగళంబును నన్ను మేయుందును నగు శంకరుని దానిగుటకై యీ తపంబు సలుపుచున్నదానను.

వృద్ధు:---(తలయూఁచి) ఓ నీలాహివేణీ!

ఉ॥ అచ్చెరువయ్యె నాకు హృదయంబున, పారిజాతపత్రలోచనా!
నిచ్చలమైననీసొగసు నీవధిఁ ద్రోయఁగ సాహసింతువే
పిచ్చియొ? వైరులెవ్వరయినఁ బెట్టిరొ మందులు? బుద్ధిజాడ్యమో
మెచ్చఁగవచ్చు మేదినిని మేచకకుంతల! నీగుణంబులన్.

పంకజాననా! బంగారుపుష్పంబు పరిమళంబుఁగని పొంకముగురిని నీమేని యౌవ్వనము నిష్ఫలముగనిలచి పమ్ముసేయుచున్నావు. ఇదియొకటియుఁగాక యీ ముదసలి జంగమదేవుని భవునిఁగఁగోరి మఱియొకతప్పు చేసినావు. కలికీ! ఆకప్పెరకేల్పికిరంపు జోగినిఁ బతిగాఁగట్టికొని నీవేభోగంబు లనుభవింపఁజూచెదవు? లోకులకు రెండుకన్నులుండ నతనికి మూఁడుకన్నులుగలిగి విరూపాక్షుఁడని పేరందినాఁడు. అందునఁ బగలొకకన్ను గుడ్డి రాత్రియొకకన్ను గుడ్డి మూడవకన్ను మంటలునిండి పొగఁగ్రమ్మి యెఱ్ఱనై రేఁగియుండును. అట్టివాఁడా నీకుఁబతి? భామా! గాములుచుట్టుకొని కేకలు వేయుచుండఁ బాములు బుస్సు బుస్సుమని నాలుకలుఁజాచుచుండ, కాటిబూడిదె మైపూత కంపుకొట్టుచుండ, శ్మశానములనఁగ్రుచ్చిన పీనుఁగల దుర్గంధము నలుదిశలు వ్యాపించుచుండ దిగంబరుఁడై సాయంసమయమున నాట్యమాడు నటునకా నీవు సతివిగాఁగోరెదవు? కాలకూటవిషంబు మెసవుచుఁ, నేనుఁగుకళవసనంబు వసనంబుగఁగల యాతనునంపు

జోగినిఁ గట్టికొనుట నీతలవ్రాతయా? తలకుసూనెలేక వెంట్రుకలు జడగట్టి ప్రేలాడుచుండు నిత్యభిక్షుకుఁడు నీ యభ్యంగనస్నానమునకు శిరమున మోసియుండు నీరుకున్నదించుమారా మోసెయిచ్చునా? నాతీ! కోమలమైన నీ కరమును నా గజచర్మవసనుఁడు తనభుజగకంకణ కరమునఁ బట్టినపు డాపెనుబాము నినుఁగాటినన నీవేమిచేయఁగలవు? అమ్మ మిన్నా! పెండ్లికాలమున నీ వన్నెలహారమ్ము సహసించు చీరచెఱఁగున తనయూనా, నెత్తురొలికెడు నేనుఁగుకొత్తతోలు వస్త్రముసకొను ముడివడునా? ఇదియెల్ల యాలోచింపవు? చందనగంధీ! నీకాభ్యస్నానంబుఁ బతియుర్యనేని కుంకుమగంధలిప్తా మోదమునఁ బవిత్రవిల్లు నీమేను బూడిదపూతపంపునఁ జెడదా? నీవు రాజసుతవు. దినదినమాదిక్పాలురు కానుకగఁబంపు గజముల్పై వాహ్యాళి వెడలుదువు. అట్టి శ్రీమంతురాలవు ఆపెండ్లిసవమున సూరేగింపుసమయమున నా విరూపాక్షునితో ముసలియెద్దునెక్కి పట్టణమున మెరవడిపెళ్లి నెంతయుందముగనుండునో గదా. అట్టిదానిని బరిహారు సరివారు చూచినగరా? అపహాస్యంబు సేయరా ఇదియన్నియు నటులుండనిమ్ము. వరునకు సద్గుణము గుణములొకటియయిన నా హరునకుఁగలవా! రూపమా విరూపాక్షుఁడు. ఐశ్వర్యవంతుఁడంటిమా దిగ్వసనుఁడైన నిర్భిక్షుఁడు. విద్యాధికుండందమా పశుపతి. కులగోత్రములందమా జాని తల్లిదండ్రులెవరో తెలియదు. ప్రాయమందమా పురాణపురుషుఁడు. నీయట్టి యందగత్తెను జవరాలిని నామందమతికినిచ్చుట నెటులుండుననిన యజ్ఞమునేయువైదికి మంత్రపూతమైన యూపస్తంభమునువదలి కాటిలోనికట్టెను పూజించినవిధమగును. చేలా! ఈలాగుననేటితనంబుఁ బానకు.

గీ॥ సాంద్రభోగంబులివ్వఁగ నింద్రుఁడగునె?
చక్రధారియె నిర్వక్రవిక్రమమున
వైభవాలిని వారిధినల్లుఁడుండె
ధనసమృద్ధినిధనదుఁడే దొరుకుఁ జెపుమ.

సుందరీ! నీసౌందర్యాతిశయంబుఁ గనినవాఁడు, మంచముపట్టిన ముసలివాఁడైనను లేచికూర్చుండునుగదా? ఇట్టి నీయందచందమింగాచిన వెన్నెలసేయకు. నీవుగోరేని నలకూబరుఁడున్నవాఁడు. జంభారాతి హరి విరించి జయంత వసంతులున్నవారు.

వారినెల్లరినివవలి ముని జోగిని నిత్యచరిత్రుని గోరుట ముదితా నీకుఁదగదు. [illegible]
హితమువినుము)

పార్వతి:—(శివనిందయని చెవులుమూసికొని.)

మ॥ పోగురా! పోసరమా! ద్విజోత్తముఁడ, సంపూజ్యుండ వృద్ధుండ, నె
తగ నెవ్వారిని నాడఁ జెల్లునను మత్తా! గర్వమా! మాంద్యమా!
జగతీనాథునిఁ జంద్రశేఖరుని నీశానుఁ జగత్కర్తనుఁ
దగవా తుచ్ఛముగాను బల్క? మతిలేదా నీకు? విప్రాధమా!

విప్రాధమా! కోటిసూర్యప్రభాభాసమానుండును, గుణత్రయాతీతుండును, సచ్చిదానంద స్వరూపుండును, ధ్యేయస్వరూపుండును నగు శివుని నిర్గుణుండని నోటి క్రొవ్వున మాటలాడితివిరయే. ఎంతటిసాహసమిది? వృద్ధుండవుగాన బుద్ధిహీనుండవై పలుకుచున్నావు. బ్రహ్మవిష్ణు సురేశాది దిక్పాలురెల్ల నీశ్వరుని సమానులగుదురా?

సీ॥ త్రిజగముల్బాధించు గజదైత్యుఁ జీలిచి
పాలించెనెవ్వఁడో బాపనయ్య!
అలజలంధరుఁ జంపి యమరాళి నెల్లను
బాలించెనెవ్వఁడో బాపనయ్య!
హాలాహలము మ్రింగి, యీలోకముల నెల్లఁ
బాలించెనెవ్వఁడో బాపనయ్య!
ప్రళయాంతమందునఁ బ్రాణానువుల నెల్లఁ
బాలించెనెవ్వఁడో బాపనయ్య!

గీ॥ తెలుపుమా తెలిసియుండినఁ దెలివియున్న
హరియొ, ధాతయొ, నిర్జరవరుఁడొ! యముఁడొ!
అగ్నియో, నైరృతియొ, సలలాధిపతియొ,
యనిలుఁడో, కిన్నరేశుఁడో, హరుఁడో, కనుమ!

ప్రాణ్యాధమా! నే నుడివినవెల్లను మనంబున నాలోచింపుము.

ఈశ్వ:—సుందరీ! నీ నుడివిన మహిమలన్నియు నైంద్రజాలంబులు. అవ్వాని నిర్గుణుండును వికృతస్వరూపుండును భుజంగభూషణుండును కల్యాభరణుండును చర్మవసనుండును, దిగంబరుఁడును నై తనయక్షాగ్ని మృగంబులు కరంబున ధరించి ఘోర ప్రేత పిశాచంబులు కరతాళంబులు సేయ, శ్మశానంబున గీతవరాశిపైఁ గపాలమాలికలు చెదర, జడలల్లాడ నాడుచుండెడి నటుని, నిష్టవరించు సేవి నంతకంటెను హెచ్చు హేయకృత్యములు సేయ నేనోపుదు నన్ను వరింపుము. (నవ్వును)

అనుబంధము 37.

పార్వతి:—(చెలులం జూచి) చెలులారా! వీఁడెవఁడో దధీచిశాపతప్తుఁ డుండువారి లోనొకఁడు. శివదూషకుఁడు. శివనిందకుఁడు పతితుఁడని యెంచి వాఁడుండిన స్థలమునకైన నుండఁగూడదని శాస్త్రములు పలుకుచుండును. "శివనిందాకరం దృష్ట్వా, ఘాతయేదథవా శపేత్, తత్స్థానం వా పరిత్యజ్య" యనియున్నది కాన నీచతిరుని మోముఁ జూడఁజాల. వాఁడిచట నిలిచి యీస్థలం బపవిత్రము సేసెను కావున నేనిచట నిలువఁజాల. చెలులారా రండు పోవుదము. (అనుచు వెళ్లను.)

వృద్ధు:—హా. హా. ఈ మత్తకాశిని చిత్తవృత్తి నిర్దోషమైనది. నను నమ్మినది. ఇఁక నే నిట్టి పరిహాసములు సేయుచుండిన యెడల మోసమగును. కావున నీ హిమాచల కన్యకకుఁ బ్రత్యక్షుండ నయ్యెద.

(అనుచుఁ దెరలోనికి వెళ్లి స్వస్వరూపమున సర్వేశ్వరుఁడు పార్వతి కేలుఁ బట్టి పిలిచికొని వచ్చును.)

పార్వ:—సీ॥ ముదితల యెడ నింత, మోసముల్ప్రచరించు
నెమ్మికాని నిను నమ్ము టెటుల?
ఈశ్వ.— ఇందీవరాక్షి నీ డెందముఁ గనుఁగొన
నమ్మి యిచ్చితి నమ్ముమబల!
పార్వ:— కాంతను గామించు కాము, తానెందు, ని
జమ్ము నాడునె వాని నమ్ము టెటుల?
ఈశ్వ:— కాంతామణీ నీదు స్వాంతమునుఁ గాగన
నెమ్మి వృద్ధుఁడనైతి నమ్ముమబల!

పార్వ.—గీ॥ వేడబమ్మలు సలిపెడు వేషధారి
నిటిలనేత్రుండ నీవని యెటులనమ్మ
ధాత్రినంతయు నాడించు సూత్రధారి
యగుదు నేనని యెఱుఁగవే యార్యసతిరు.

పార్వతి:—నీవు నాటకంబులో వేషధారివి. ఎన్ని వేషములనైన ధరించి, జనులను మోసగింపఁగలవు? కావున నీవా హరుఁడవని నేను నమ్మను.

ఈశ్వ:—ఆర్యా! జగమునే, రంగస్థానముగ చేసి అది యందుండు జీవకోటులకు వేషములుఁ గల్పించి, యా యా వేషములకుఁ దగిన భాషను నిర్మించి సందర్భానుసారముగ రసములుత్పత్తింపఁజేసి సూత్రమును బట్టి యాడించు సూత్రధారిని నేనని, నీకుఁ దెలియదా? అడయేమి నీకిపుడు క్రొత్తగా! నటుఁడు నేనయి నటనఁగానక యాటలాడించుచుంటిని. ఇపుడు నీవు తెలిసితివి కాన నీకిక నీ ప్రపంచక నాటకమునకే కొంతయుఁ గలుగదు.

పార్వ:—హాయి! నీవు నిజముగ నీశ్వరుండవైతివేని నేన నమ్మఁదగిన గుర్తులు కొన్ని నాకెఱుకపఱుపుము.

ఈశ్వ:—(పార్వతి ముఖము మీద కేలాడించి) పార్వతీ! పూర్వజన్మమ్మున నీవు దక్షుని పుత్రివయి దాక్షాయణీ నామంబునఁ బ్రసిద్ధికెక్కి నాదారవై విలసిల్లితివి.

పార్వతి:—పిదప.

ఈశ్వ:—నీతండ్రి దక్షుఁడు నాతో ద్వేషించి నన్ననేకవిధముల దూషించుచుండ, నీవు నాదూషణవిని సహింపలేక సవనాగ్నిఁ బడితివి. ఇప్పుడీ పర్వతరాజునకుఁ బుత్రివై జన్మించినావు.

పార్వతి:—ఔరా మాయకాదా! యివ్వార్త లోకప్రసిద్ధిగనున్నది. ఎవరినోటనుండి యైనను విని యుందువు. ఇదివలదు. అకాలంబున మనయిరువురికిని జరిగిన రహస్యవృత్తాంతంబెద్దియైన నుండిన దాని నెఱింగింపుము.

ఈశ్వరు:—పార్వతీ! తెలుపుదునా?

పార్వతి:—తెలుపవలెననికదా నిన్ను బ్రశ్నించినది?

ఈశ్వ:—ఒకానొక కాలంబున నీచేఁ బ్రశ్నింపఁబడి నీకు నేనుగళ నాదోద్భవకథ నెఱింగింపనా?

పార్వ:—(అత్యద్భుతనంది కేలుమోడ్చి.)
సీ॥ కాలకాలుఁడవగు నీకుఁ గాలికేల
మందునను గేలు మోడ్పుచు నధికభక్తిఁ
బూజసల్పుదు సురరాజపూజ్యపాద
ధన్యనైతిని యీనాఁడు నీదర్శనమున.

అహాహా! పరమాత్మా భవద్దర్శనంబున నేనధన్యనైతిని. మాన్యనైతిని. నాపూర్వకృత తపంబు ఫలించె. దేవా! నేనాడుదాననుగాన, నిర్లజ్జత నాయభీప్సితంబు వెలిపుచ్చఁజాలను. మనములోనే దానిని దాఁపఁజాలను. ఏమి సేయుదు నాకు దోఁచకయున్నది.

ఈశ్వర:—నగరాజనందనా! నాయెదుట నీకు సిగ్గేల? పలుకుము పలుకుము మానము

పార్వతి:—పన్నగరాజభూషణా! నేనేమని తెలుపుదును.

ఉ॥ రాజితరాజశేఖర! విరాజితపన్నగరాజభూషణా
భూజనులందుఁ బుట్టితిని, భూజనచర్యలతిక్రమింపఁగా
సాజము కాదుగా? వినుము శంకర! శాంకరి నన్నుఁ జేయఁగాఁ
బూజలు సల్పితిన్, దపము పూర్వగతిన్, దయఁ బూనుమా మదిన్.

ఈశ్వరు:—పార్వతీ, నీయభిప్రాయంబు నేఁ దెలిసితి. నీకోరికయే నాకోరిక. కానిమ్ము. రమ్ము. శుభస్య శీఘ్రమ్మని యున్నదికదా. మముబోలువారికి గాంధర్వమే సుఖావహమైన వివాహవిధి.

పార్వతి:—సర్వేశ్వరా! పెద్దలమీఁదనుండు నను బోలు మానినికది న్యాయమౌనా? తలిదండ్రులేమనుకొందురో యను జంకించుకయైన వలదా? సన్నిహితవారు చూచి నగుదురను లజ్జ స్త్రీలకు సహజముగనుండదా? చిన్నతనమునుండి పోరామిగ వడఁ బెంచిన నాజననీజనకులకుఁ దమతనయావివాహమహోత్సవముఁ గనులారఁ జూచి యానందింపవలెనను కుతూహలముండదా? పరమేశ్వరా! ఎటులనైనను నాతలిదండ్రుల సమ్మతిఁబడసి పెండ్లియాడుమని నే వేఁడికొనియెద.

ఈశ్వరు:—మోహనాంగీ! దృఢమానసంబునఁ దపంబు సేయుచున్న నేను నీకుఁగాను చంచలమతినై తపంబు విడిచివచ్చితిని. నీసంగమంబపేక్షించితిని. పెద్దలనుమతించువరకు నిబ్బరమున నుండఁజాలను. కాలవిళంబము సైఁపఁజాలను. తడయకరమ్ము. (అనుచుఁ గేలుఁబట్టఁబోవును. చెలులు దూరముగనుందురు)

పార్వతి:—సర్వేశ్వరా! నినుఁబోలు సర్వజ్ఞునకు సారసాక్షుల కాముకత నింపటి సాహసము సమంజసముగాదు. సర్వంసహాధిపతుల సుతలకు స్వయంవరవిధి శాస్త్రోక్తమైనను, స్వయంవరోత్సవము సలుపువారు పెద్దలు. కావున, సర్వేశ్వరా! నీవెటులయిన, నా తలిదండ్రుల సమ్మతిఁగొని నన్నేలుము. ఇప్పుడు నను వదలుము, పోయివచ్చెద.

అనుబంధము 38.

ఈశ్వ:—సీ॥ ఎందుఁబోయెదవీవు మందేభగామిని
కందర్పబాధలఁగుందనగునె!
పార్వ.—ఇందుశేఖరయిటు కందర్పవశుఁడయి
మాఁదె మేలములాడు చందమగునె!
ఈశ్వ.—అళినీలధమ్మిల్ల! యలరులవిలుతుని
యలరుటంపలధాక నిలువనగునె!
పార్వ.—అలికానలాక్షుఁడై అలరులములుకుల
యలజడిపడియిటులులుకనగునె!
ఈశ్వ.—గీ॥ ఘనుమా కౌఁగిటను నన్నుఁ బూవుఁబోణి
పార్వ.— మానుమా యిట్టితలఁపులు మాన్యచరిత
ఈశ్వ.— మేనునానుదునిన్ను నే మానలేను
పార్వ.— కనుమా, కన్య నన్నిటు కలపవలదు.

ఈశ్వ:—సుధారసపూరిత పరిపక్వబింబఫలాధరా! నీ మనోహర మృదుమధుర వాక్యసారంబుఁ గ్రోలినట్టెల్లను, హావభావవయోవిలాసరూపాతిశయములు కనులారఁజూచినట్టెల్లను, నాశరీరంబునఁ గామవికారంబు బలమయి తాలిమిఁద్రోలి, బాలితాళఁజాలక నీకేళిఁగోరితిని. బాధపడనట్టినన్ను మరుకాకల మరలఁద్రోయుట యుచితముగాదు. రమ్ము. ఈరమ్మన్నది. ఇందే వేరమ్ము లేదు.

పార్వతి:—(స్వగ) ఈ మహాపురుషునందెద్దియు మేరమీఱుచుండును. ఇంద్రియనిగ్రహుఁడై విష్ణునుండుతతిఁ జలింపఁజేయుటకష్టము. చలించినపుడు నిలుపుట కష్టము. ఏమిసేయుదు. నాచెలికత్తెలెందు జాఱిరో; జయా (అనియఱచును)

జయ:—అమ్మా! వచ్చితిని. మీతల్లి మేనక దూరమునవచ్చుచున్నది.

పార్వ:—ఆటులయిన నిచటనిలుచుట తగదు. పోవుదమురమ్ము. (పోవుచుండును.)

ఈశ్వ:—ఓరా కానిశాకరాననా! మరుధాకకు నన్నువదలి నీవీరీతిఁ బోఁజనదు. నామాట వినక పోయెదవా! మంచిది. పొమ్ము. ఏటుపోయెదవో చూచెద. ఇప్పుడే మరుని పునర్జీవితునిఁజేసి నిన్నుఁ గలంపఁబంపెద. హా. హా. నాకేయింతటిదురవస్థకలుగునని యెన్నక యలనాఁడు క్రోధమున మారుని మంటలఁగెడపి భస్మంబు నేసితి. వాఁడిపుడుండినచో నెంతటిపనినైనను జేయుచుండెనుగదా! ఇపుడే మారుని, వానిని మరలఁబ్రదికించెద.

అనుబంధము 39.

అనుబంధము.

అనుబంధము 1.

ఖరహరప్రియరాగము - ఆదితాళము.

సూత్ర:—దేవదేవ దేవాదినాధిభావా
పాలితాభవా ఓమాధవా దేవదేవ
వారిజాసనా దనుజభంజనా
వాసుదేవపద దాసులానుబ్రోవు.

అనుబంధము 2.

మధ్యమావతిరాగము - ఆదితాళము.

మాయ:—భూరీ యోగామూనతమే
భూజనులాను గానమే
గిరీశశౌరీ సురేశాదులూ నిరాశనూలూగారే
మారుశరము గేరావేరికైనారాదు గనారధీర.

అనుబంధము 3.

శంకరాభరణరాగము - ఆదితాళము.

కశ్యపుఁడు:—నూతన విమలకమలవదనా ॥ పల్ల ॥
సోమునిబింబముబోలెడు మోము కనులకువిందుమించె ॥ అనుప ॥
సరసిజాక్షి సారసశాగా వారిరాసినిముంచె మీరిన
మారుని చాణాతితిని సారసను చింపెమదినీ.

అనుబంధము 4.

మధ్యమావతిరాగము - ఆదితాళము.

మాయ:—సతీసేవ పాపముగాదా అపారతపాము యతీశా

పోరాను వెతల తాపమేలా ॥ పల్లవి ॥
వారిజాక్షికోర్కా ఫలా మేమివానీ
తపమేల చాలు చాలు ఘనా మేదియుటు
మునీనిమచ్చా వెతల తాపమేలా ॥ ౧ ॥

అనుబంధము 5.

యమన్ కల్యాణి రాగము - ఆది తాళము.

మాయ:—వెరియ వేలనను నను నారీమణి ॥ పల్లవి ॥
అతీనయతినిగను యతినినను సతి
పతినిప్పతియుగము మానవుడా
పిలిపిలినగుదు అతికోరినా
హితమునసనా సరీరాన్ని
మనసలాపే పేడవా నారీమణి.

అనుబంధము 6.

జంఝూటి రాగము - ఆది తాళము.

కశ్యప:—మానవతీ కనుమా భవురీతి ॥ ౧ ॥
మాయ:—మానఘనా కనుమా మునిచర్య ॥ ౧ ॥
కశ్యప:—చానవినూ పికరావమునూ మదిమోదము ॥ ౨ ॥
మాయ:—మానిపరా మధురామృతధారనుమీరెను ॥ ౨ ॥
కశ్యప:—సుకశారి కల కనుమాసతి ॥ ౩ ॥
మాయ:—పికరావముల వినుమాయతి ॥ ౩ ॥
కశ్యప:—భోగరాగములా భరితము వనమాహాచిలుకలపలుకులువినుము ॥ ౪ ॥
మాయ:—రోగభోగములా వదలుచు యువతినీ వెదకునుయతిరైయినను ॥ ౪ ॥
కశ్యప:—వారిజనేత్రా వనితలచర్యా పమఘనుగాంచ వశమగునే
మనసిజుభోగా మార్గము పలవుచు మనుజుభాగ్యగలాపగనుమా చాలి ॥ ౫ ॥

మాయ:—భోగికష్టాయా బలములనేర్చి తపమును కటా వనానలమా
మదనుని భోగమార్గముల కష్టియగవద్దులు వారు ప్రేమ పాకసరాయుధ ॥ ౫ ॥

అనుబంధము 7.

రాగము - తాళము.

కశ్యప:—సాంబసదా శివ సాంబ సదాశివ శంభో మహాదేవ ॥ ప ॥
శంభో శంకరా శాంభవీ ప్రియకర ॥ అను ॥
భవభంగ శ్రీప్రద భువనాభిరామ కరిసుతలలామ
అనయ విరామ పరిచరిత దురితహర శరణు శివా శంకర.

అనుబంధము 8.

కాపి నారాయణి రాగము - ఆది తాళము.

రంభోర్వశులు:---నతజనాళిపాలా - నాగరాజవరదా
నారదాదివంద్య - నారాయణా ॥నత॥
అనాథ బ్రోవుమా - ఆదిదేవుడవని
దలతు శ్రీనిధానా - దయను మమ్ము బ్రోవా ॥నత॥
మదిని నిన్ను నెంతో - మానితంబుగాను
కుదురుగా దలంచి కోర్కె దీర నాదు
పదసరోజముల - భక్తి పూజ చేతు
సదయ శ్రావె వేగా - సార్వభౌమ - గానా ॥నత॥

అనుబంధము 9.

కాపీ రాగము - ఆది తాళము.

రంభోర్వశులు:—అయ్యారె సయ్యాట లయ్యా నేరవయ్యా విహారము మేలయ్యా ॥ ప ॥
స్మరయోగమ్ము సూరిగేయమయ్యా ఆయియ్యారి మోదమయ్యా
అయ్యారు తేలనయ్యా మదనహితాకదనము యామునవతులా మేలయ్యా ॥
మదసారమయ్యా కామురాజాతిభోగాము రాజాధియోగాము
సారాముదినా వేరేమిగనా కనరా వినరా మనరా చనరా ॥అయ్యారె॥

అనుబంధము 10.

నాయకిరాగము - ఆదితాళము.

దధీచి:— ఈమాటలుబలు నీవాడ వేలాయీ రేడులోకమూ లేలాగల భవునికి ॥ ప ॥
జ్యామాత ఖ్యాతిజాతి నెంచా న్యాయమవు నేమానుమా దక్షవలదురా ॥ అనుప ॥
యీశుని భవనాశుని ఘనునీ దినదినామూ సను
దలపర మది భువనకర్త భవునిగా మది నీవు
గనుదును ముదముగోరి సదయుని హృదిగను ॥ ౧ ॥

అనుబంధము 11.

ఆభోగిరాగము - ఆదితాళము.

దాక్షాయణి:— ఘనమేమిరా కాలారినిందా మానహీను బోలేమాటడగా ॥ పల్లవి ॥
వినయీమునా వేదుధ్యాననిను మానకూనాతంత్రీ నామాటగను ॥ ౧ ॥
భువినెల్లనేలు భూతనేతను బూతూలనాడ బుద్ధిమాంద్యమా
భవనాశునీ పాదపంకజము భక్తిగొల్వనీకు భావ్యముతంత్రీ ॥ ౨ ॥

అనుబంధము 12.

కేదారగౌళరాగము - ఆదితాళము.

ఇంద్రుడు:— యెంతకష్టమో మనకూ ఏమికష్టమో
చింతాబ్ధి మున్గినమమ్ము బ్రోవగను దిక్కుగనక చిక్కినాము ॥ పల్లవి ॥
అసురనాథుడు హింసలు నేచూ దాసులరీతిని గాసిలజేయుచు
యిడుములనూ దరిగానక ఘోరకష్టవార్ధిగలసి పోగనుమము దెవరు బ్రోవ

అనుబంధము 13.

బిలహరిరాగము - ఆదితాళము.

ఇంద్రుడు:— మారా మధురశరా సురలవనపాల వినిచెదవినుమకమమ
వెరచీ అరచీ వనతలముల యిడుములబడుదు ॥ మధురా ॥
సకలవిభవమూనూ అసురులవశమయె నకటకటా కళవళవడుచు
వనిని కలితాబడెదా విమచువనిని కలతాబడెద ॥ మా ॥

అనుబంధము 14.

అసావేరిరాగము - అటతాళము.

ఇంద్ర:— శ్రీరతినితిప్రియాలోలా బలుఆనందమాయెనుచాలా
ఘనచింతకల్లెరాయె మోదామువిూరగుణసీలా
కవిసెర్ మాదముక్ కంటేబహువిధవములక్ నతమగుణా
శరకరుణా శరధరణా న్వతచరణా సుసుదు శ్రాణా.

అనుబంధము 15.

ఖాగేశ్రీరాగము - రూపకతాళము.

రతి:— మోహనాంగుడకటరాక నిలిచెనకటా ॥ అ ॥ అ ॥ అ ॥
ఏమిసేయుదోపద్మాయీ మోహనాంగుడకటరాక
మనమదేమొవనరజిక్కి కననువథము నేను
మనసిజుడేమొ మరచెనను మదినిదిగులాయె ॥ మో ॥

అనుబంధము 16

శంకరాభరణరాగము - రూపకతాళము.

మన్మ:— చెదరెనుమదినా రమణి సారసాక్షీననుగన రాకయున్న దేమొ కతమె
కానా త్రిభువనముల రయినగానాననమేనిచానా రుచిగానా
మనము వీకలత మీరగామమేరమీరు కారియాలతారు వెతల.

అనుబంధము 17.

తోడి రాగము - ఆదితాళము.

మన్మథ:— చాలుకినుక పలదిక కలికిరో చాలికా చాలికా కనుదయా ॥ ౧ ॥
రతి:— తాపా కోపా నోపా ॥ ౧ ॥
మన్మ:— కోపమును మానవేల చెలియరో మానుము
దయనుమాని గనునను మానీనుమాముసా ॥ ౨ ॥
రతి:— దయనుగనైడిదానవే కఠినచేతా వెల్లుమా ॥ ౨ ॥
మన్మ:— దాసుదాను బ్రోవుమా దయామతి రతీనసా.

అనుబంధము 18.

(గజలు)నవరోజురాగము - ఏకతాళము.

రతి:—మదనా ప్రీతినీగనా మానినీసేవమాన్యమే ॥ ప ॥

నీదారనూ క్షమియింపుమా పాదమూలబడాముదిగన

హితముగ నేర నినునమ్మానతినీ ॥ మదనా ॥

కోపాముసా కమతిపై పాపమలిగని పదముల

శరణినేను నినునమ్మానతిని ॥ మదనా ॥

అనుబంధము 19.

హిందూస్థాని జేహాగురాగము - ఆదితాళము.

మన్మ:—అతివా అతిశయచతుర మతిపిదా నిజముని మదినదానందతీ

ముదమొంద వెనుగను మదిరాక్షి నీమాటలావినా గోరితీ ॥ పల్లవి ॥

రతి:—అమదాన హెచ్చుగానా మాటలాడగనూ మదీహితమెగను

మదనమరగక నిజమ్ము దెలుపుము కనుమవదలను

మన్మ:—చంచాలమతీదివు పంచాపుకార్యాను

తలపొవునామాటా సీదటులా

రతి:—నిరుభాగ్యనూ

మన్మ:—మదికినుకా వలదుయికా తెలిపెదమా

నిజాము మోదాముసా కనుము.

అనుబంధము 20.

జేహాగురాగము - ఏకతాళము.

రతి:—చెలినీ వదలిచనగా సముంజసమె మాన్యామె

నీచానానుగాన యనుమానమేలా ॥ పల్ల ॥

పంచశరానీ వంచవమానీ రావామానీ నీకానాయసంగా

ఉన్నే చెలినీ కానాగనీవు రావా యనంగా.

అనుబంధము 21

సావేరిరాగము - ఆదితాళము.

మన్మథ:—ననుగానరా వినుతీనినేతు అనదూమునవినుతనుతింతు

కలకాలమందుకాలారినిన్ను కరుణబ్రోవగా

సరణుసాంబసివానన్నుగావరా

అనుదీనమున శ్రీనివాసనుతామునమందునా

నేనెంచెదనునాన్నుగావరార ఆనందముగ

ఘనుడంచునిన్ను నే వేడెదను.

అనుబంధము 22.

శహానరాగము - ఆదితాళము.

రతి:—హారమణా నీనారిని బాసీటు పోయితెనాథా ॥ ప ॥

ననువిడి యిడుమల గూడి కానగతి మానసముచింతా

కాలెనుయకటా మదనామానధనా ఏనుమానా ॥హారమణా॥

అడంగులబడుచుకునిన్నూ కూడెదనీవేడితినీనేను

రామమనిధునిని మనుడూ మానధనా నినుమానా ॥ హారమణా ॥

అనుబంధము 23.

కమాంచ్ రాగము - చాప్ తాళము.

రతి:—హా దైవామేగతినాకు పతిబాసెనునన్నూ

పతిబాసెనునన్నూ బాసిపోయెనే ॥ హా ॥

ఈశ్వరునినేలనెదిరించితివో నాథా అతనిచేనీహామా

పాపిబ్రతుకిలనా నే మనుదునెటులా.

అనుబంధము 24.

హిందుస్థానికాపిరాగము - ఆదితాళము.

రతి:—నిటిలానేత్రానీకుకాఠిన్యము పూనాగమతీహితమే ॥ ప ॥

దయవదలీ మానానెదాకగా మారుడేరనీకసూ ॥ నిటిలా ॥

మానసమునా మమతగనుమా ప్రాణాముధనామునేయవేడుసను ॥ నిటిలా ॥

అనుబంధము 25.

శంకరాభరణరాగము - ఆదితాళము.

మేనక:—రావేనా చిరునగవులనా బాలా సుగుణాలవాలా ॥ రావే ॥
సోముగోమును దోమువోముగల నోములపంటవు నుదువులు పాడుచు ॥ రావే ॥
శ్రీవిహాసనుతుదీనజనావను మానసమందున మఱువక పాడుచు ॥ రావే ॥

అనుబంధము 26.

రాగము - తాళము.

పార్వతి:—కింకాదినీనన్ను శంకారమఱవకు అంకామునంటిడి శ్రీవరాహర
సంకాటములనిశ్యంకాతవారిచి కింకారి శ్రీవరశంకరా హర
మదిధ్యానింతు, నీదగుమానితవచసులు మానీనినన్ను మఱవకురా ॥ హర ॥

అనుబంధము 27.

శంకరాభరణరాగము - చాపుతాళము.

పార్వతి:—శివశంభో భవరుద్రా భవునిగ నేగోరితినీ
భవవాశా జవమునిరా యువతిని నే గోరితినీ
శంకరక్షేమంకరనీ అంకమునా చేర్పావహా
కింకరినీ నినువదలా జంకేరా శంకరా.

అనుబంధము 28.

మధ్యమావతిరాగము - ఆదితాళము.

మేనక:—లాలీ శ్రీనగజాతా లాలీగుణచేతా
లాలీ భాగ్యోపేతా లాలీ శుభచరితా
లాలీ శ్రీ హైమవతీ లాలీ శ్రీసుగుణవతీ
లాలీ శ్రీ భవ్యావతీ లాలీ శ్రీపార్వతీ.

అనుబంధము 29.

మాండు రాగము - చాపుతాళము.

పార్వతి, చెలులు:—గొబ్బిళులాడుదమా చెలులా కోరికలు మీరా
దబ్బరలాడకనూ మనము దైవమునూ నమ్మి
సాంబశివాయనుచు సారెకు శర్వుని ధ్యానించి
యంబరకేశుని మామదినీ యనవరతము గోరి
ఈశానుని గూర్చి మదినీ యింతులు గుమిగూడి
వాసిగను పూజ పలిపి వాసియు నందుదుమా

అనుబంధము 30.

శంకరాభరణరాగము - ఏకతాళము.

పార్వతి చెలులు:—

1. నీతియుతముగా కనుమూతలాడుదమా
   రీతిగాను నిందుధరుని ఖ్యాతి పాడుచును
2. ఖండపరశుని అఖండ చరితాను
   నిండుమానసమున నాడు చూతగోరుదమా
3. కృత్తివాసుని మిత్తిగొంగాను
   విత్తముత్తి కోలకుగోల్వ భద్రమందుమా
4. భూతనాథుని నాథులెల్లరు
   నాతతంబుగానుతుదిని పాడుచుందమా.

అనుబంధము 31.

కేదాగురాగము - ఏకతాళము.

పార్వతి:—శివనన్ను శ్రీవుమా వేగా శివవేగా ॥ పల్ల ॥
మనమునా శివదసేవా నే మరువనందూ ॥ శివ ॥
శ్రీనివాసుని శంకరినిశావా శ్రీభూమురాదా శివవేగా ॥ శివ ॥

అనుబంధము 32.

వసంతరాగము - ఆదితాళము.

మేనక:—కోమలితరమయో కుసుమరిరో
మేనువాడగామన మేలకోరెనో ఘనతయెవదలుహా
చనదిటు తపమూ – వదలుమతనయా.
కానాలకంబాగ కర్మామెయుడుగుము ॥ కో ॥

అనుబంధము 33.

కాపీరాగము - త్రిశ్రగతితాళము.

పార్వతి:—ఈశుగిరీశుమదీశు నలుపగాచనియెడా భవభయహరుధీరూ ॥ ప ॥
ధ్యానాతపముల హరునివరుని నలుపచనైద నేను ॥ ఈ ॥
శివునిభవునిభవునిగాగజేసెద సాహసముయిదెచని
శూలిమదినిజేర్చి కామితదాతగజేసీ ॥ ఈ ॥

అనుబంధము 34.

కాపీరాగము - త్రిశ్రగతితాళము.

పార్వతి:—ఈశుగిరీశుమదీశు నలుపగాచనియెడా భవభయహరుధీరూ ॥ ప ॥
ధ్యానాతపముల హరునివరుని నలుపచనైద నేను ॥ ఈ ॥
శివునిభవునిభవునిగాగజేసెద సాహసముయిదెచని
శూలిమదినిజేర్చి కామితదాతగజేసీ ॥ ఈ ॥

అనుబంధము 34.

జంజూటిరాగము - ఏకతాళము

పార్వతి:—పాహిసాంబశివా ఈశాభయునాశాభూతాదీశా ॥ ప ॥
పాపదురితహ రారోగవిదారా

అహిపతిహారా యనుభువనశరణ్యా
భూసురగణ్యా దేవవరేణ్యా వందనమూ
అమరవర భద్రాభూజితపాదా.

అనుబంధము 35.

రాగము - తాళము.

వృద్ధబ్రాహ్మ:—సాంబసదా శివసాంబ సదాశివ శంభోమహాదేవ ॥ పల్లవి ॥
శంభో శంకరా శాంభవీప్రియకర ॥ అను ॥
భవభంగకీను భువనాభిరామ కవినుతలలామ
అగనయనాభిరామ వరచరిత దురితహర శరణు శివాశంకర.

అనుబంధము 36.

రాగము - తాళము.

వృద్ధ:—నారీశృంగారరసధారీ ॥ పల్లవి ॥
హరిమణిజితవేణి మధుర్యాధరమనోజ్ఞవాణి
అరుణరుచిరపల్లవపాణీ వరగురుతరసైకతశ్రోణీ
శోభితనిరుపమ కల్యాణీ యౌవ్వనభరితదివ్య తరుణారాణి
సరసనారి వంతకారి మన్మథకరకఠారి
నెరిమిఠారి పువ్వుశరునివయ్యారి
సొగసుగేరితోరపు విరహమారి మదమేరిమెరయు
శరమరాణయననుగాన కననెందునజగాన
మదనుచానమనశిజ విభవసీమవిజయ
భామ జవ్వనముదితకాదు సకలాభిరామ.

అనుబంధము 37

బేహాగురాగము - ఆదితాళము

వృద్ధ:—జడమతియీ మాటలేల నిటురావే సుందరినీ యిటురావేసుందరీ ॥ ప ॥

అట్లాగ సమ్మయము తాళి యలరారె సుందరీ హాయలరారె సుందరీ
చల్ల సీసా విరజాజులు కానవిరుగనా రెంత వదిగా చేయుమా సుందరీ

అ ను బం ధ ము ౩౮.

బేహాగురాగము - ఏకతాళము

పార్వ:—వినుమిదు దేవాదిదేవా అదిగోదానా సతిని సాంబశివా
ఈశ్వ:—మాటలాడుమా కాలము విలాగలోదగ్ ఫలితమెచానాచాల్
పార్వ:—నీతి కాదు రీతి కాదు వదలు వదలూనన్
ఈశ్వ:—నారిరావకే నాననూవిడి నే తనుడీవినకే
పార్వ:—నిరంతారమునగోల్వారావిదు ...

అ ను బం ధ ము ౩౯

ఇంగ్లీషు నోటురాగము - త్రిశ్రగతితాళము:

శ్రీవరా సురా నరా హరా కరుణా భరణా
నిజభక్త భరణ చారుతరుణ శోకహరణ ॥ శ్రీ ॥
నీకోమల పదసారస భక్తిదానమునుకో - నీ
కైవల్యపదసౌఖ్యము ప్రాకటమునుకో
నాకన్నా సంగముకరుణా జొచ్చితిరుణుకో - నాకే
వినుతా కరిసౌఖ్యకృతా [illegible] దీనహితా నరనుతా ॥ శ్రీ ॥

END OF
TITLE